

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

30-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 300, పేజీలు : 10+4 వెల : 6.50




ఉజ్జయిని బయలు దేరిన రాహుల్ జోడోయాత్ర

కులాల కుమ్ములాటలో ఆప్ సిఎం అభ్యర్థి గాద్వి ఎదురీత

5లో


## కరోనా వాక్సిన్‌తో మరణిస్తే మా బాధ్యత కాదు




### 'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కరోనా రక్షణ టీకా తీసుకున్న తర్వాత ఏవైనా తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే అందుకు తమ బాధ్యత ఉండబోదని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కరోనా టీకా తీసుకున్న వ్యక్తి ≫2

## రేపటి నుంచి రిటైల్ డిజిటల్ రూపాయి



### పైలట్ ప్రాజెక్టుగా 4 బ్యాంకుల్లో షురూ

**ముంబయి:** దేశంలో డిజిటల్ రూపాయిని వాడుకలోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ మరో అడుగు ముందుకు వేయనున్నది. డిసెంబర్ 1 నుంచి రిటైల్ డిజిటల్‌రూపాయిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ ≫2




## ఇవ్వాళ్టికి రాజధాని అమరావతే

### ప్రభుత్వ సలహాదారు సజ్జల


### న్యాయపరమైన అంశాలకు అనుగుణంగా మూడు రాజధానుల బిల్లు తెస్తాం

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి ఇప్పటికి అమరావతే రాజధానిగా కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.రాజధానిపై అమరావతిపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆయన వ్యాఖ్యానించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధానిపై అసెంబ్లీలో ప్రభుత్వం బిల్లులు ఉపసంహరించుకున్న నేపథ్యంలో ఏపీ హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు.మూడు రాజధానులపై గతంలో తెస్తామని చెప్పిన బిల్లులను వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు.లేని చట్టంపై గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. శాసన రాజధాని ≫2




## ఎక్స్ అఫీషియో ప్రధాన కార్యదర్శిగా సమీర్‌శర్మ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్యదర్శిగా సమీర్ శర్మ నియమితులయ్యారు. ఆయన బుధవారంతో సీఎస్‌గా నిర్వహిస్తున్న అధికార పదవి నుంచి పదవి విరమణ చేస్తున్నారు.ఆయన సేవలను వినియోగించుకునేందుకు ఏపీ ప్రభుత్వం ఆయన కోసం ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్యదర్శి పదవిని ఏర్పాటుచేసింది.సమీర్‌శర్మ సీఎం కార్యాలయంలో కొత్తపోస్టు బాధ్యతలను నిర్వహిస్తారు. ఇదే సందర్భంలో నేటితో పదవి విరమణ చేయనున్న ప్రణాళికా సంఘం ఎక్ అఫిషియో కార్యదర్శి విజయకుమార్‌కు మరో అవకాశం కల్పించింది.ఆయనను స్టేట్‌డెవలప్ మెంట్ ప్లానింగ్‌సొసైటీ సీఇవోగా నియమించింది.



## దేశ ప్రజలందరూ హిందువులే!

### ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**దర్భంగ(బీహార్), నవంబరు 29:** భారత్‌లో నివసించే ప్రజలందరూ కూడా హిందువులేనని ఆర్‌ఎస్ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ వెల్లడించారు. దేవభూమిలో నెలకొన్న విభిన్న సంస్కృతులతో దేశపరిఢ విల్లుతున్నదని అన్నారు. సంస్కృతంలో పాడే ప్రవచనాలన్నీ కూడా భరతమాతనుప్రస్తుతిస్తూనే ఉంటాయని, హిందూ సంస్కృతిని ప్రతిబింబించేవిగా ఉంటుందని అందువల్లనే దేశం మొత్తం హిందూ సంస్కృతితో ఉన్నదేనని సర్‌సంఘ్ చాలక్ మోహన్‌భగవత్ అన్నారు. ≫2

# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

### 15 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం ఆదేశం

### భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పనులకు రూ.7,300కోట్లు విడుదల చేయాలి: సీఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ పనులను సత్వరమే పూర్తి చేయడానికి కేంద్రం సానుకూలరీతిలో స్పందించిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయడానికి వీలు అడ్‌హాక్(ముందస్తు) నిధులు ఇవ్వడానికి కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించిన పనుల్లో ఎదరవుతున్న అంశాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి సీఎం జగన్ వివిధ సందర్భాల్లో కలుసుకున్నప్పుడు,ఇటీవల విశాఖ పర్యటన సందర్భంలోను నేరుగా వివరించారు. సవరించిన అంచనాలకు అనుగుణంగా ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు చేయాలని కోరారు.అడ్‌హాక్ నిధులివ్వాలని కోరుతూ సీఎం జగన్ చేసిన ప్రతిపాదనలకు కేంద్రం నుంచి స్పందన లబించింది. తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అను సరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపాదనలు పంపనున్నాయి.ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను రీఎంబర్స్‌మెంట్ చేయడం, మార్చి వరకు భూసేకరణ,నిర్వాసితులు,పునరావాసం,పనులు చేయడానికి రూ.7,300కోట్లు విడుదల చేయాలని గతంలో జలవనరుల శాఖ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది.దీనిపై కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ ఢిల్లీలో సమావేశమై కీలక నిర్ణయాలు తీసుకుంది.పోలవరాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు.తక్షణం ప్రభుత్వానికి నిధులు విడుదల చేయాలనే ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించి, తొలి,మలి దశ పూర్తికి ఏ మేరకు నిధులు అవసరమో నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యుసీ,పీపీఏలను ఆదేశించింది.ఈ అంశాన్ని అధికారులు సీఎం జగన్‌కు వివరించిన సందర్భంలో ఈ విషయంలో అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.కేంద్రమంత్రి మండలి ఆమోదముద్ర వేస్తే అడ్‌హాక్ పోలవరానికి నిధుల విడుదలకు మార్గం తెలికవుతుంది. రూ.10 వేల కోట్లును అడ్‌హాక్‌గా విడుదల చేసి, నిధుల కొరత లేకుండా చేయాలన్నారు.డిజైన్లును త్వరితగతిన ఆమోదిస్తే పోలవరాన్ని సత్వరమే పూర్తి చేయవచ్చనని ప్రధాని నరేంద్రమోడీకి సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేసారు.అడ్‌హాక్ నిధుల విడుదలతో పాటు సీఎం జగన్ లేవనెత్తిన అంశాలపై చర్చించడానికి ప్రధాని మోడ ఆదేశాల మేరకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో రెండు సార్లు రాష్ట్ర కమిటీ సమావేశమైన విషయాన్ని అధికారులు సీఎం జగన్ దృష్టిలో పెట్టారు.,ఈ సమావేశాలలో అడ్‌హాక్‌గా పోలవరానికి నిధులిచ్చేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాధనలను పంపాలని కేంద్ర జల్‌శక్తి కేంద్ర కమిటీ ఆదేశించింది.ప్రధాని నరేంద్రమోడీకి సీఎం జగన్ పోలవరం గురించి వివరించిన సందర్భంలో 2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికశాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వాత పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగేషన్ కాంపోనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మినహాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. తాగునీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన దాదాపుగా రూ.3000 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ఆర్థిక శాఖకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను.ఈ నేపథ్యంలో తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అనుసరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపా దనలు పంపనున్నాయి. దీంతో ≫2



## వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

### 'సుప్రీం' ఆదేశం



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ తెలంగాణకు బదిలీ అయింది.ఈ కేసులో మంగళవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. కేసును హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ విచారణపై హతుడైన వివేకానందరెడ్డి కుమార్తె,భార్య అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును కడప న్యాయస్థానం నుంచి హైదరాబాద్ బదిలీ చేస్తున్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా వెల్లడించారు.ఈ తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మరణించిన వ్యక్తితకుమార్తె.భార్యత సుప్రీం కోర్టు వరకు రావడమంటే ఈ కేసులో ఎన్ని కుట్ర కోణాలు దాగి ఉన్నాయో అర్ధమవుతాయని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.విచారణపై హతుడి భార్య,కుమార్తెలు అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును బదిలీ చేస్తున్నామన్నారు.హత్య కేసులో సాక్ష్యాధారాలను ధ్వంసం చేసిన ఆధారాలున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది.ఈ కేసులో దురాలోచనతో కూడిన కీలక కుట్ర ఉందని కోర్టు అభిప్రాయపడింది. అదే సమయంలో కేసును తారుమారు చేయడంతోపాటు అన్ని రకాల సాక్ష్యాలను ధ్వంసం చేసారన్నది.ఈ పరిణాయాలన్నింటిలో ఉన్న కుట్ర కోణం బయటకు రావాలంటే తదుపరి విచారణ కొనసాగాలన్నారు. కడపలో స్థానికంగా ఉన్న పరిస్థితుల్లో విచారణ జరగడం కంటే బయట రాష్ట్రంలో కొనసాగమే సముచితంగా భావిస్తున్నామని కోర్టు వ్యాఖ్యానించింది.అందుకే కేసును హైదరాబాద్‌కు బదిలీ చేస్తున్నాయని తీర్పులో ≫2



మంగళవారం హైదరాబాద్‌లో షర్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు



షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో తరలిస్తున్న దృశ్యం

## షర్మిల అరెస్టు, బెయిల్

### ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తం

### మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో హైటెన్షన్

### షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో పిఎస్‌కు తరలింపు

### పంజాగుట్ట పిఎస్‌లో షర్మిల సహా ఆరుగురిపై కేసు

### పాదయాత్రకు హైకోర్టు అనుమతి, తెలంగాణ సిఎం కెసిఆర్‌పై వ్యాఖ్యలు చేయొద్దని సూచన

### న్యాయం గెలిచింది: విజయమ్మ, దీక్ష విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** నాంపల్లి కోర్టులో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఊరట దక్కింది. మంగళవారం రాత్రి కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. షర్మిలతో పాటు మరో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు న్యూసెన్స్ క్రియేట్ చేయడంతో పాటు డ్యూటీలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసులు పెట్టారు. షర్మిలతో పాటు వైఎస్ఆర్‌టీపీకి చెందిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. షర్మిలకు బెయిల్ మంజూరు కావడంతో విజయ మ్మ దీక్షను విరమించారు. న్యాయం గెలిచిందని చెప్పారు. దీంతో లోటస్‌పాండ్‌లో వైఎస్సార్టీపీ కార్యకర్తలు సంతోషంతో కేరింతలు, నినాదాలు చేశారు. షర్మిల అరెస్ట్‌తో ≫2

## 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?





### పోటు కార్మికులు యాదాద్రివైపు చూపు?

### 300మంది తొలగింపుపై సర్వత్రా నిరసన

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతే ప్రియంగా, పవిత్రంగా స్వీకరించే లడ్డూతయారీకి కష్టాలు కలగనున్నాయా!?, ఇందుకు యేళ్ళ తరబడి పోటులో పనిచేస్తున్న 300 మంది కాంట్రాక్టు కార్మికులను నిలిపివేయడమే కారణమా!!అనే ప్రశ్నలు తిరమలకొండపై చర్చనీ యాంశంగా మారాయి. ఉన్నఫళంగా టిటిడిలో యేళ్ళ తరబడి అనుభవం ఉన్న పోటు కార్మికుల అవసరాన్ని గుర్తించి, వారిని కొనసాగించాల్సిన విషయాన్ని పక్కనపెట్టేశారనే విమర్శలు లేకపో లేదు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం తరువాత తెలంగాణలో యా దాద్రి ఆలయాన్ని ఆ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసుకుని అభివృద్ధిచేసి నిర్వహిస్తుండటంతో రానున్న రోజుల్లో పోటు విస్తరణ జరిగి దేవాదాయశాఖ పరిధిలో లడ్డూప్రసాదాలకు డిమాండ్ పెరుగుతుందనేది చర్చ జరుగుతోంది. తొలగించిన పోటు కార్మికుల్లో సుమారు 30మంది వరకు యాదాద్రి ఆలయానికి వెళ్ళే ప్రయత్నాలు మొదలుపెట్టారనే సమాచారం వినిపిస్తోంది. ధార్మికసంస్థ టిటిడిలో ఏ విభాగంలో అయినా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఏజెన్సీక్రింద తీసుకున్నా సమర్ధవంతంగా సేవలందిస్తారు కానీ లడ్డూ తయారీ పోటులో బయటి వ్యక్తులు, అనుభవం లేనివారిని తీసుకోవడం కుదరదు. ఇప్పుడు పనిచేస్తున్నా పోటు కార్మికులకు అనుభవం, ప్రాధాన్యత ఉంది. లడ్డూ తయారీలో నిపుణులుగా మారారు. ఈ సమ యంలో పోటు కార్మికులను తొలగించడం టిటిడి తప్పిదంగా భావిస్తున్నారు. లడ్డూకౌంటర్లలో లడ్డూల విక్రయాలకు అవాంతరం కలగడంతో తాజాగా సోమవారం సాయంత్రం, రాత్రి భక్తులు గంట సమయం నిరీక్షించడం, ఏకంగా కొందరు భక్తులు సహనం కోల్పోయి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులపై మాటల పర్వం మొదలుపెట్టారు. దీంతో లడ్డూకౌంటర్ల వద్ద రగడ మొదలైంది. లడ్డూకౌంటర్లలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి చేదోడువాదోడుగా శ్రీవారి సేవకులు సహాయం ఉన్నా అనుభవం ఉండటంతో భక్తుల సంఖ్య పెరిగినానిమిషాల్లోభక్తులకులడ్డూలు అందించేవారు. ఇప్పుడు డిప్యూటేషన్ ఉద్యోగులు సకాలంలో భక్తులకు లడ్డూలు అందించడంలో సమస్యలు ఎదుర్కొంటున్నారు. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే లడ్డూల డిమాండ్ కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదనేది టిటిడి వర్గాల సమాచారం. ఓ వైపు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమ ≫2



ఉపాధ్యాయుడు పరంధామయ్య

## గురువే కీచకుడు!

### బాలికలపై వేధింపులు, పైశాచికత్వం

### అడ్డుకున్న గ్రామస్థులు

### ఉపాధ్యాయుడిపై కేసు

**దొరవారిసత్రం, నవంబరు 29 ప్రభాతవార్త:** తల్లితండ్రి గురువు అంటారు పెద్దలు. అయితే గురువే కీచ కుడిగా మారి బాలికలను వేధింపులకు గురిచేస్తున్నాడు. గురువు అంటే పిల్లల ఎదుగుదలకు పునాది. క్రమశిక్షణకు మారుపేరు. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన వారు. అలాంటి గురువు మద్యానికి బానిసగా మారి బాలికల భవిష్యత్‌ను నాశనం కావడానికి కారణమవుతున్నాడు. పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు, బాలికలు అతన్ని చూస్తేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండలం ఆనేపూడి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పసల పరంధామయ్య చేష్టలతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో పాఠశాలలో చదువుతున్న బాలికల పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్నాడు. దానికితోడు మద్యం మత్తులో ఉంటూ బాలికల బుగ్గలపై కొరకడం, పిల్లలను లాగడంతో పాటు పైశాచికంగా వ్యవహరిస్తున్నాడు. ఒకరిద్దరు కాదు..సుమారు పాఠశాల మొత్తం ఒక్కసారిగా తిరగబడటంతో ఆ కీచక ఉపాధ్యాయుడి నిజస్వరూపం బయటపడింది. పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు ఉపాధ్యాయుడిపై తిరగబడ్డారు. అతన్ని బంధించి స్థానిక పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎంఇఓ దారా మస్తానయ్య పరిశీలించి అక్కడ పిల్లల పట్ల ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎంఇఓను'ప్రభాతవార్త' వివరణకోరగా ఉపాధ్యా యుడు పరంధామయ్య పిల్లల పట్ల వ్యవహరిస్తున్న తీరువాస్తవమని తెలిపారు. ≫2




న్యూఢిల్లీలో జరిగిన 59వ ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# షర్మిల అరెస్టు, బెయిల్

≫ రోజంతా హైదరాబాద్‌లో హై టెన్షన్ క్రియేట్ అయ్యింది. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట్‌లో టిఆర్‌ఎస్ దాడి ఘటన నేపథ్యంలో ఆమె ప్రగతిభవన్ ము ట్టడికి యత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. నర్సంపేట దాడిలో ధ్వంసమైన కారును సెల్ఫ్‌డ్రైవింగ్ చేస్తూ ప్రగతిభవన్ వెళ్తున్న షర్మిలను సోమాజిగూడ చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో వాహనం దిగాలని పోలీసుల కోరినా ఆమె వినలేదు. డోర్‌లాక్ చేసుకుని కారులోనే ఉండిపోయారు. అయితే షర్మిలకు పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆమె వినిపించుకోలేదు. దీంతో పోలీసులు షర్మిల డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఉండగానే టోయింగ్ వెహికల్ సాయంతో కారును మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

షర్మిలను ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో అక్కడ కూడా హైటెన్షన్ ఏర్పడింది. స్టేషన్ దగ్గరకు వైఎస్సార్టీపీ కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత కూడా కారు డోరు తీయడానికి షర్మిల నిరాకరించడంతో అద్దాలు ధ్వంసంచేసి కారు తలుపులు తీసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోపలికి తరలించారు. ఇంతలో వైఎస్సా ఆర్‌టిపి కార్యకర్తలు, షర్మిల అభిమానులు పోలీసులు తీరుకు నిరసనగా ఆందోళనకు దిగారు. ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో వైఎస్సా ఆర్‌టిపి కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బిల్డింగ్‌పై ఇద్దరు యువకులు షర్మిలను విడిచిపెట్టాలంటూ, వదలకపోతే బిల్డింగ్‌పై నుండి కిందకు దూకేస్తామంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు నానా తంటాలు పడి వారిని కిందకు దించారు. ఇలా మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 7:30 వరకు ఎస్సార్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మరోవైపు రోడ్డుపై షర్మిల ట్రాఫిక్ అంతరాయం కలిగించారంటూ 3 సెక్షన్ల (ఐపిసి 353,333, 321) కింద ఆమెపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. షర్మిలతో పాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**షర్మిలను చూసేందుకు వచ్చిన అనిల్**

షర్మిల అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆమె భర్త అనిల్ కుమార్ షర్మిలను చూడటానికి ఎస్ఆర్‌నగర్ పిఎస్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్ళి దాదాపుగా రెండు గంటలపైనే ఉండి వచ్చారు. ఆమెకు అమీర్‌పేట గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది మెడికల్ పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. బంగారు తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ అయ్యిందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మహిళపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని షర్మిల భర్త అనిల్‌కుమార్ మండిపడ్డారు.

**విజయమ్మ హౌజ్ అరెస్ట్....ఇంటి వద్దే దీక్ష,**

ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారడటంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేయగా..ఎస్సార్‌నగర్ పిఎస్‌లో ఉన్న షర్మిలను చూడటానికి బయలుదేరిన విజయమ్మను లోటస్‌పాండ్ దగ్గర పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె అటు వంరగల్‌లో దాడి, హైదరాబాద్‌లో కారును క్రేన్‌తో ఈడ్చుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసులు దురహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

≫ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం స్పందించినట్లయింది.దీని వలన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లోను కదలిక ఏర్పడుతుంది. ఇప్పటి వరకు ప్రాజెక్ట్‌కు సంబంధించి సాంకేతిక కారణాలతో ఆగిన పనులను వేగవంతం చేసేందుకు మార్గం సుగమం అయింది.మరో వైపు పోలవరం కుడి కాల్వ సామర్థ్యాన్ని 17633 క్యూసెకు ్కల నుంచి 50వేల క్యూసెక్కులకు పెంచేందుకు వీలుగా చర్యలను చేపట్టాలని, ఆ దిశలో కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మరో పర్యాయం జారీ చేసారు. కాలువ సామర్థ్యాన్ని పెంచడం ద్వారా గోదావరి వరద జలాలు వృథా సముద్రంలో కలువకుండా ఒడిసి పట్టుకోవచ్చునని జగన్ అధికారులకు తెలిపారు.ఈ విధంగా గోదావరి జలాలను దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ,పల్నాడుకు తరలించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని అధికారులకు సీఎం జగన్ స్పష్టం చేసారు.పోలవరం కుడి కాల్వను వెడల్పు చేయడం ద్వారా నీటిని 50వేల కూసెక్కుల నీటిని విజయవాడ ప్రకాశం బ్యారేజీకి తరలించి,అక్కడినుంచి రాయలసీమ,పల్నాడుకు నీటిని తరలించాల్సి వుంటుంది.ఇందుకు అనుగుణంగా కుడి కాల్వ 161మీటర్లు వెడల్పు చేయాల్సి వుంటుంది.లోతును ఆరు మీటర్లు పెంచాల్సి వుంటుంది. సాంకేతిక నిపుణలు తెలిపిన ఈ విషయాన్నే అధికారులకు సీఎం జగన్మోహనరెడ్డి వివరించారు.తదనుగుణంగా ఆదేశాలు తీసుకోవాలని జారీ చేసారు.దీనివలన కుడి కాల్వ సామర్థ్యం 50వేల కూసెక్కులకు పెరుగుతుందని సీఎం అధికారులకు వివరించారు.కాల్వను కుడి వైపున 95.6మీటర్లు విస్తరించడం ద్వారా 181మీటర్లకు వెడల్పు చేయవచ్చునని అధికారులు అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు.ఈ పనుల చేపట్టేందుకు కొత్తగా 1767 ఎకరాలను సేకరించాల్సిన అవశ్యకతను అధికారులు సీఎం జగన్‌కు వివరించగా, ఆ దిశలో కార్యచరణ వెంటనే జరగాలని సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.కాలువను వెడల్పు చేయడం,లోతు పెంచడంతో పాటు లైనింగ్ పనులకు సుమారు రూ.12,100కోట్లు అంచనా అవుతుందని ఇప్పటికే సాంకేతిక అధికారుల కార్యచరణను రూపొందించినట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.సీఎం జగన్ మార్గదర్శకాలకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కుడి కాల్వకు అనుసంధానం చేసే జంట సొరంగాల సామర్థ్యాన్ని 50వేల కూసెక్కులకు పెంచే పనులకు ప్రతిపాదనలను చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు సమాచారాన్ని అందజేసారు.

ప్రకాశం బ్యారెజీకి గ్రావిటీ ద్వారా తరలించే 50వేల క్యూసెక్కులను నీటి యాజమాన్య పద్ధతుల ద్వారా కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ కుడి కాల్వ,పల్నాడు, వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు, రాయలసీమ,నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికను సిద్దం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# రిటైల్ డిజిటల్ రూపాయి

≫ తెలిపింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐసహా నాలుగు బ్యాంకులు ఇందులో పాల్గొంటాయి. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ(సిబిడిసి)గా వ్యవహరించే డిజిటల్ రూపాయికి సంబంధించిన పైలట్ ప్రాజెక్ట్‌ను టోకు విభాగంలో నవంబర్ 1న ప్రారంభించింది. తాజాగా రిటైల్ విభాగంలో దీనిని ప్రారంభించనున్నారు. రిటైల్ డిజిటల్ రూపాయి ప్రయోగంలో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లోని వినియోగదారులు, వ్యాపారుల సమూహాల మధ్య ఈ లావాదేవీలను నిర్వహించనున్నారు. వీటిని బ్యాంకుల ద్వారా జారీ చేస్తామని, బ్యాంకులు అందించే డిజిటల్ వ్యాలెట్ సాయంతో వ్యక్తులు లావాదేవీలు నిర్వహించాలని ఆర్‌బిఐ తెలిపింది. వ్యక్తులు, వ్యక్తుల మధ్య..వ్యక్తులు, వ్యాపారుల మధ్య ఈ లావాదేవీలు నిర్వహించవచ్చునని ఆర్‌బిఐ పేర్కొంది. నగదు లావాదేవీల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం, భద్రతనూ రిటైల్ డిజిటల్ రూపాయి విషయంలోనూ తీసుకురానున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది.

తొలుత ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, భువనేశ్వర్ నగరాల్లో ఈ ప్రయోగాలు నిర్వహించనున్నారు. భవిష్యత్‌లో మరిన్ని బ్యాంకులు, మరిన్ని ప్రాంతాలకు ఈ ప్రయోగాలను విస్తరించనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిబిడిసి అనేది ప్రస్తుత కరెన్సీ నోట్లకు డిజిటల్ రూపం మాత్రమేనని, వాటికి ప్రత్యామ్నాయం కాదని, ప్రస్తుత నగదు కూడా కొనసాగుతుంవదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అదనపు చెల్లింపు సౌకర్యాల కల్పనకే సిబిడిసిని తీసుకువస్తున్నట్లు ఆర్‌బిఐ ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచంలోని పలు దేశాల కేంద్ర బ్యాంకులు సిబిడిసిలపై ఆసక్తి చూపుతున్నాయి. కొన్ని దేశాల్లో ఇప్పటికే టోకు, రిటైల్ విభాగాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.



ఆగ్రాలో మంగళవారం మనవతాసాయం ఉపద్రవనివారణ కసరత్తు 'సమన్వయ్ 22' సిబ్బందితో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటామంతి

# మా బాధ్యత కాదు

≫ మరణించినట్లయితే సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసి పరిహారం కోరడమే మార్గమని పేర్కొంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. గతేడాది కరోనా టీకా తీసుకున్న అనంతరం ఇద్దరు వేర్వేరు యువతులు మరణించారు. దీంతో వారి తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి స్పందనగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ చేసింది. కరోనా టీకాలు తీసుకున్న అనంతరం చోటు చేసుకున్న మరణాలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు కోరారు. టీకాలు తీసుకున్న తర్వాత తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే వెంటనే గుర్తించి సత్వర చికిత్స అందించే ప్రోటోకాల్ కోసం డిమాండ్ చేశారు. ఇద్దరు యువతుల మరణాలపై కేంద్రం సంతాపం వ్యక్తం చేసింది. ఈ మరణాలు కరోనా టీకాల వల్లేనని ఈ ఒక్క కేసులోనే నేషనల్ ఎఇఎఫ్ఐ కమిటీ గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన నష్టంపై సివిల్ కోర్టును ఆశ్రయించి, పరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2022 నవంబరు 19 నాటికి 219.86 కోట్ల కరోనా టీకా డోసులు ఇవ్వగా, 92,114 కేసుల్లో దుష్ప్రభావాలు కనిపించినట్లు తెలిపింది. ఇందులో 89,332 కేసులు స్వల్ప స్థాయివేనని వివరించింది. 2,782 కేసుల్లో తీవ్ర దుష్ప్రభావాలు తలెత్తాయని తెలిపింది.

# మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి పాక్ డ్రోన్

## కూల్చివేసిన భారత మహిళా బలగాలు

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు భారత్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, పాకిస్థాన్ అంతగా ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే ఉంది. భారత సరిహద్దు ప్రాంతాలకు తన డ్రోనులను పంపుతూ సరి హద్దు బలగాలపై దాడుల చేయడం, లేదా మన దేశంలోని తన అనుచరులకు ఆయుధాలు, మాదకద్రవ్యాల సరఫరాను కొనసాగిస్తూనే ఉంది పాక్. సోమవారం రాత్రి కూడా అదే తరహాలో మాదక ద్రవ్యాలను మన దేశంలోకి తరలించేందుకు ప్రయత్నించింది పాక్. అయితే సరిహద్దు భద్రతా దళానికి చెందిన మహిళా బృందం పాక్‌కు చెందిన డ్రోన్‌ను కూల్చివేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో 3.1కిలోల మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి దూసుకెళ్తున్న పాక్ డ్రోన్‌ను కాల్చివేసి డ్రగ్స్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని విఫలం చేసినట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

**వారం - వర్జ్యం**

**30-11-2022 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, కార్తె అనూరాధ

సప్తమి మ.01-18; ధనిష్ఠ ఉ.11-56

వర్జ్యం సా.06-43 ల 08-13

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# దేశ ప్రజలందరూ హిందువులే!

≫ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో భగవత్ మాట్లాడుతూ వలంటీర్ల నిస్వార్థ సేవలను దేశ పౌరులు స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు. ప్రజలు మనం హిందూస్థాన్‌లో నివసిస్తున్నామని గ్రహించాలని, వారంతా హిందువులేనని, ఇతర అన్ని గుర్తింపు చిహ్నాలు కూడా హిందూత్వంతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. శతాబ్దాల చరిత్ర ఉన్న హిందూసంస్కృతి రానురాను విభిన్న ప్రాంతాలకు వ్యాపించి విభిన్న సంస్కృతులను తీసుకువచ్చిందన్నారు. ప్రజలందరినీ ఏకంచేస్తున్నది హిందూత్వమేనన్నారు. మేఘాలయలోని షిల్లాంగ్‌లోనూ, ఛత్తీస్‌ఘడ్‌లోని సుర్గుజా జిల్లాలోనూ ఆయన ఇవే వ్యాఖ్యలుచేసారు. భారత్‌లో నివసించేవారు ఏమత విశ్వాసాలు అనుసరించినా వారు హిందువేల అవుతారని ఎందుకంటే భారత్‌లోని వారంతా ఒకే డిఎన్ఎను పంచుకుంటున్నారని వివరించారు.

# వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

≫ సుప్రీం కోర్టు తెలిపింది.వివేకా హత్య కేసు విచారణకు స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని సీబీఐ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ పేర్కొంది.దీంతో పాటు సాక్షులు బెదిరింపు సహా ఇతరంశాలను వివేకా కుమార్తె వైఎస్ సునీత,భార్య సౌభాగ్యమ్మ సైతం తన పిటిషన్‌లో ప్రస్తావించారు.ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను హైదారాబాద్ సీబీఐ కోర్టుకు సుప్రీం కోర్టు బదలీ చేసింది.

# గురువే కీచకుడు!

≫ ఈ రిపోర్టును డిఇఒకు పంపుతామని, డిఇఓ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయుడే మద్యానికి బానిసై క్రమశిక్షణ తప్పి పిల్లల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉపాధ్యా యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదం డ్రులు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రెండురోజుల క్రితం ఉపాధ్యాయుడు పరంధామయ్య తీరుపై ఎంఇఒకు ఫిర్యాదు చేసినట్లు చెప్పున్నారు.



విద్యార్థులను విచారిస్తున్న ఎంఇఓ మస్తానయ్య

# ఇవ్వాళ్టికి రాజధాని అమరావతే

≫అమరావతిలోను ఉంటుందన్నారు.అదే రాజధాని అవుతుందన్నారు.రాజధానిపై ప్రభుత్వ వైఖరికే సుప్రీం నిర్ణయంఉందని భావిస్తున్నట్లు చెప్పారు.సుప్రీం కోర్టు హైకోర్టుపై,పిటిషనుదారులపైన చేసిన కీలక వ్యాఖ్యలును చాలా కీలకంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం మూడు రాజధానులకు రాష్ట్ర ప్రభుత్వానికి కట్టుబడి ఉందన్నారు.రాజధాని అమరావతి పూర్తి కావాలంటే రూ.లక్షలు కోట్లు అవసరమని పేర్కొన్నారు. అమరావతిలో పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇవాళ్టి రాష్ట్ర రాజధాని అమరావతేనన్నారు.త్వరలోనే న్యాయ ప్రక్రియకులోబడి మూడు రాజధానులపై చట్టం తీసుకొస్తామని వెల్లడించారు.ఈ విషయంలో కోర్టులు ఎలా వ్యవహరిస్తాయో చూసి చట్టం విషయమై ముందుకెళ్తామన్నారు. వివేకానంద హత్య కేసులో బాధితులకు న్యాయం జరగాలని సీఎం జగన్ కుటుంబం కోరుకుంటుందన్నారు.రాష్ట్రంలో పారదర్శక విచారణ జరగడం లేదని వారంటున్నారని,విచారణ ఎక్కడ జరిగినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు.వివేకా హత్య కేసు నిందితులకు శిక్ష పడాలన్నదే తమ కోరిక అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ ఉన్నారని కుట్రదారులు చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వైఎస్ షర్మిల పట్ల జరిగిన ఘటనను వ్యక్తిగతంగా తనకు బాధ కలిగించిందన్నారు. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యల తీవ్రతను తగ్గించి చంద్రబాబు అనుకూల మీడియా పడుతున్న తాపత్రాయం చూస్తే వారెంతటి విషంజల్లు తున్నారో అర్థం చేసుకోవాలన్నారు.న్యాయచట్టాల పరిధిలో ఆలోచించి,సాంకేతికంగా పకడ్బందిగా శాసనసభలో మూడు రాజధానుల బిల్లు తెస్తామన్నారు.

# 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?

≫ లకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవడం, భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన బూందీ తయారీకి అధు నాతన యంత్రపరికరాలు వినియోగించాలనే ఆలోచన టిటిడి అధికారుల్లో ఉంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపా యలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు,వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. తిరుమల బూందీపోటులో అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు ఆస్ట్రే లియా, స్విట్జర్లాండ్‌కు చెందిన పరిజ్ఞానంపై అధ్య యనం చేశారు. సుదీర్ఘకాలంగా తిరుమల పోటు లో 80మంది వరకు టిటిడి శాశ్వత కార్మికులు పనిచేస్తుండగా వీరితోబాటు 616మంది వరకు ఔట్‌సోర్సింగ్ విధానంలో సేవలందిస్తున్నారు. ఇంతమంది కార్మికులు 24గంటలూ పోటులో షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేయగలుగుతున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగితే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిపై సామాన్యభక్తులు శ్రీవారి లడ్డూప్రసాదం కోసం డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాలపై ఆలయ వర్గాలుగానీ, పోటు వర్గాలు కానీ మీడియాతో సమాచారం అందించడానికి నోరుమెదపడం లేదు.

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** విలువైన వస్తువులు కొనుగోలు చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. సొంతింటి కల నెరవేరే సూచన.

**మీనం:** ఆలోచనలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.67కోట్లు

మరణాలు-66.38 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 215

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

**SINGAM KUIL GREEN TUESDAY**
DrawDate on:29/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 143638
2nd Prize Rs.7000/- 30107
3rd Prize Rs.3500/-
17071 20191 32253 35433 42939
63457 67131 69853 71763 87716
4th Prize Rs.200/-
0521 1703 3682 4984 6983 7277 8251
8411 9295 9487
5th Prize Rs.100/-
0614 3248 4473 4810 6178 6786 7364
8043 9102 9293
6th Prize Rs.50/-
0050 1459 2689 4152 5906 7600 9059
0093 1558 2882 4394 5945 7693 9082
0355 1649 2893 4410 5965 7754 9152
0510 1739 3009 4514 6032 7798 9158
0560 1821 3034 4518 6529 7987 9341
0650 1912 3159 4777 6557 8030 9360
0727 1935 3404 5011 6607 8054 9389
0838 2123 3699 5083 6767 8176 9427
0920 2208 3731 5090 7134 8183 9602
0926 2259 3790 5152 7209 8370 9901
0963 2265 3826 5261 7213 8531
0989 2545 3843 5358 7438 8555
1051 2596 3892 5464 7545 8707
1096 2661 3908 5616 7560 8825
1125 2677 4131 5800 7597 8911

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 675124
2nd Prize Rs.7000/- 52538
3rd Prize Rs.3500/-
00579 05870 16404 18379 23772
51650 52073 74026 84428 85919
4th Prize Rs.200/-
0712 1191 1415 3893 5802 6289 7843
8559 9075 9674
5th Prize Rs.100/-
1061 2902 3526 5474 5864 6293 6881
7267 7825 9768
6th Prize Rs.50/-
0055 1487 3169 4419 5992 7120 8518
0074 1651 3226 4472 6008 7140 8672
0245 1775 3334 4552 6127 7146 8722
0377 1800 3363 4556 6211 7151 8792
0391 1806 3548 4626 6248 7251 8916
0563 1951 3554 5053 6260 7401 9132
0604 2072 3649 5101 6280 7430 9378
0807 2106 3874 5408 6334 7477 9408
0828 2466 3894 5490 6424 7486 9618
0914 2576 3998 5592 6645 7531 9914
0962 2609 4147 5715 6752 7789
1128 2807 4171 5737 6776 7901
1157 2811 4310 5793 6833 8169
1188 2819 4340 5810 6888 8293
1353 3072 4418 5820 7060 8435

**ROSA DEER SUPER TUESDAY**
DrawDate on:29/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 295685
2nd Prize Rs.7000/- 38846
3rd Prize Rs.3500/-
01318 36654 60487 66092 79256
83860 84179 94230 95738 95837
4th Prize Rs.200/-
2567 2924 4417 5018 5072 5782 6252
7184 8955 9677
5th Prize Rs.100/-
0035 0603 0835 2240 3417 3550 3586
4834 5785 6400
6th Prize Rs.50/-
0065 1126 3067 4615 6295 7499 8803
0073 1257 3327 4639 6385 7505 8860
0116 1265 3419 4729 6526 7767 8964
0124 1428 3636 5114 6539 7881 9073
0148 2206 3837 5191 6544 7917 9136
0216 2301 3904 5269 6570 8091 9283
0304 2357 4106 5654 6723 8220 9351
0315 2496 4111 5667 6725 8337 9394
0385 2498 4192 5709 6740 8382 9484
0643 2649 4305 5899 6744 8538 9505
0755 2745 4341 5965 6781 8578
0800 2873 4355 6011 6837 8579
0820 2892 4489 6197 6897 8611
0895 2918 4512 6225 7357 8615
1001 3023 4553 6255 7393 8658

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 593612
2nd Prize Rs.7000/- 42910
3rd Prize Rs.3500/-
06769 21113 25639 34796 53888
56634 58447 67473 85389 92133
4th Prize Rs.200/-
0199 0743 2476 2719 3334 5730 6401
8114 8706 9743
5th Prize Rs.100/-
0395 1321 1510 2832 3490 3574 3747
6426 7149 9013
6th Prize Rs.50/-
0108 1361 2925 4744 6213 7481 8933
0146 1556 3140 4879 6259 7516 8988
0227 1600 3219 5076 6638 7550 9006
0263 1635 3270 5237 6643 7762 9187
0268 1739 3625 5303 6758 7902 9312
0382 1909 3663 5353 6801 7950 9439
0427 2051 3825 5519 6919 7986 9485
0513 2213 3980 5645 6929 8012 9624
0523 2365 4085 5731 6992 8073 9769
0791 2375 4145 5774 7138 8280 9854
1066 2377 4177 5804 7151 8315
1071 2447 4202 5812 7173 8427
1167 2603 4275 5910 7188 8491
1231 2634 4439 5927 7297 8634
1257 2845 4589 6067 7397 8808

**THANGAM VAIRAM CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 787596
2nd Prize Rs.7000/- 01632
3rd Prize Rs.3500/-
06807 11491 23000 27004 27625
27763 29783 73802 94216 97689
4th Prize Rs.200/-
0021 0172 0402 1266 1946 5247 6361
7564 9049 9886
5th Prize Rs.100/-
0673 1207 2882 3253 3746 6520 6668
7355 7873 9648
6th Prize Rs.50/-
0088 1503 3286 4199 6112 7398 9155
0174 1541 3313 4549 6144 7403 9232
0227 1952 3370 4560 6329 7438 9249
0258 2018 3375 4630 6336 7465 9450
0274 2030 3398 4831 6482 7524 9719
0309 2082 3454 5232 6488 7952 9725
0404 2149 3487 5313 6532 7974 9865
0706 2263 3496 5425 6543 7991 9876
0878 2278 3502 5668 6918 8063 9893
0960 2303 3634 5735 6953 8100 9952
1118 2338 3867 5791 7001 8261
1264 2394 3947 5839 7110 8365
1271 2733 3953 5978 7170 8822
1327 2919 3998 5981 7352 9055
1335 3043 4195 6045 7379 9128

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 482759
2nd Prize Rs.7000/- 03039
3rd Prize Rs.3500/-
16203 19518 29132 30265 34351
40672 59468 74654 82222 85676
4th Prize Rs.200/-
2251 4205 5198 5788 6000 8141 8671
8788 9224 9762
5th Prize Rs.100/-
0313 0371 0995 1290 1386 4779 5723
7160 7762 7972
6th Prize Rs.50/-
0028 1565 2704 4115 6049 7940 8924
0080 1627 2858 4260 6155 7971 9010
0175 1697 3014 4425 6197 8008 9014
0310 1717 3115 4521 6500 8011 9165
0333 1741 3116 4634 6615 8207 9373
0354 1820 3164 4758 7067 8217 9442
0422 1886 3176 4803 7084 8218 9593
0546 1892 3223 5011 7161 8282 9751
0975 2160 3298 5039 7221 8293 9765
1076 2237 3335 5080 7602 8442 9821
1111 2291 3468 5214 7647 8502
1250 2334 3494 5388 7724 8784
1281 2389 3499 5556 7804 8818
1428 2601 3940 5569 7814 8820
1489 2649 4066 5657 7910 8874

**NALLANERAM MANI CHANCE TUESDAY**
DrawDate on:29/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 428185
2nd Prize Rs.7000/- 64102
3rd Prize Rs.3500/-
19074 22294 42118 47636 53896
64600 69815 70871 94336 94751
4th Prize Rs.200/-
1158 1557 1714 3582 3619 5068 5098
7700 8832 9596
5th Prize Rs.100/-
0093 0252 0980 4562 5405 5590 8281
8828 8969 9424
6th Prize Rs.50/-
0136 1863 2763 4068 6127 7783 9174
0201 2010 2862 4216 6181 7900 9218
0282 2034 3056 4315 6222 7904 9241
0446 2139 3141 4377 6229 7983 9279
0885 2207 3205 4386 6439 8055 9583
1011 2219 3250 4394 6464 8126 9671
1016 2231 3481 4511 6551 8134 9696
1031 2302 3496 4514 6773 8158 9774
1061 2374 3573 4639 6776 8225 9848
1116 2383 3632 4880 6910 8270 9909
1128 2473 3642 4991 7211 8409
1281 2525 3712 5196 7237 8410
1343 2597 3797 5338 7258 8451
1366 2678 3834 5901 7487 8632
1468 2679 4008 6070 7743 8752

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 533674
2nd Prize Rs.7000/- 26414
3rd Prize Rs.3500/-
00159 00659 14150 51710 61373
63094 64657 64958 66645 76456
4th Prize Rs.200/-
2561 2754 3678 5284 5298 6962 7647
7879 8161 8521
5th Prize Rs.100/-
0885 1053 1056 1211 1642 1723 2412
6011 7381 9362
6th Prize Rs.50/-
0089 1001 2788 4357 5013 6917 8671
0167 1002 3059 4363 5023 6926 8672
0225 1093 3068 4414 5024 7061 8700
0307 1121 3079 4473 5175 7417 8779
0422 1444 3081 4531 5513 7463 9208
0464 1624 3168 4581 5660 7493 9454
0580 1771 3200 4587 5855 7613 9748
0600 1817 3415 4702 5886 7798 9782
0623 1821 3490 4832 6043 7863 9973
0649 1937 3527 4847 6044 8143 9977
0771 2136 3616 4877 6344 8244
0814 2410 3644 4907 6506 8259
0831 2508 3899 4917 6561 8427
0929 2611 4031 4922 6686 8616
0930 2740 4285 4962 6845 8638

**KUMARAN VISHNU MOON TUESDAY**
DrawDate on:29/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 835938
2nd Prize Rs.7000/- 23795
3rd Prize Rs.3500/-
07269 11662 15376 25681 26378
43175 62913 75906 76403 99971
4th Prize Rs.200/-
2209 2742 4436 5258 5514 5783 7946
8715 9034 9740
5th Prize Rs.100/-
0724 0796 1074 2653 3967 4856 8588
8839 9302 9450
6th Prize Rs.50/-
0205 1240 2788 4669 6232 7382 8961
0239 1351 2888 4726 6381 7505 9061
0290 1389 2895 4819 6388 7604 9401
0348 1424 2903 4924 6397 7609 9521
0408 1478 2915 5125 6462 7667 9594
0446 1836 2983 5338 6728 7901 9654
0457 1892 3297 5472 6760 7908 9729
0494 1926 3333 5539 6766 8028 9861
0531 2072 3335 5628 6772 8057 9910
0601 2294 3432 5678 7005 8072 9960
0823 2304 3655 5721 7084 8150
0914 2329 3802 5790 7137 8250
0949 2375 4101 6081 7211 8280
1082 2381 4196 6106 7222 8699
1209 2760 4619 6156 7373 8805

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 838162
2nd Prize Rs.7000/- 56747
3rd Prize Rs.3500/-
04734 06399 36013 43363 48248
60589 67595 71025 83689 95979
4th Prize Rs.200/-
0112 1394 1588 2340 3368 5045 6736
6816 7201 8847
5th Prize Rs.100/-
0152 0818 2044 2099 3112 3537 6033
7049 8627 9349
6th Prize Rs.50/-
0123 0922 2640 4319 5732 7163 8548
0191 0923 2696 4335 5739 7183 8629
0275 1017 2763 4507 5754 7391 8862
0288 1126 2937 4793 5881 7448 8882
0364 1225 3332 4853 6140 7482 8916
0523 1702 3433 4854 6171 7574 9141
0549 1721 3555 4903 6203 7714 9170
0663 1750 3609 4918 6221 7770 9423
0695 1839 3920 5073 6234 7777 9441
0699 1941 3999 5265 6374 7822 9450
0777 2125 4181 5292 6476 7871
0823 2140 4186 5487 6874 7884
0834 2171 4193 5575 6927 8438
0843 2522 4254 5692 6948 8443
0882 2588 4315 5703 7005 8466

**SWARNALAXMI LION CORAL TUESDAY**
DrawDate on:29/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 468808
2nd Prize Rs.7000/- 92528
3rd Prize Rs.3500/-
13439 13812 24115 35247 46116
57681 68321 79413 81217 81535
4th Prize Rs.200/-
0960 1054 2058 6911 7793 8013 8887
9069 9153 9154
5th Prize Rs.100/-
0169 1133 1487 3906 5193 6244 7515
7964 8080 8879
6th Prize Rs.50/-
0033 2113 3530 5291 6486 7624 9077
0124 2274 3563 5518 6575 7647 9139
0144 2343 3582 5587 6807 7732 9214
0264 2463 3629 5600 6862 7823 9274
0301 2473 3651 5643 6901 7897 9381
0331 2494 3711 5771 6910 7905 9416
0504 2696 3953 5885 7120 8056 9471
0513 2819 4095 5914 7138 8176 9509
0684 2939 4237 5968 7185 8278 9725
0724 2975 4287 6016 7256 8351 9950
0757 3005 4366 6142 7327 8434
0928 3096 4704 6146 7333 8477
1471 3309 5074 6237 7350 8521
1776 3420 5154 6271 7451 8688
1946 3499 5202 6295 7564 8807

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 745673
2nd Prize Rs.7000/- 91351
3rd Prize Rs.3500/-
12248 12667 23444 34445 34991
45979 56769 67170 78852 89680
4th Prize Rs.200/-
0003 1246 1678 2728 2887 3592 3968
8706 9002 9761
5th Prize Rs.100/-
0226 2061 3585 3707 5772 6150 6885
7050 8090 8739
6th Prize Rs.50/-
0089 1458 3296 4806 5646 7507 9001
0200 1523 3409 4878 5757 7558 9105
0217 1607 3453 4886 5867 7629 9124
0237 1688 3506 4993 5892 7725 9161
0324 1690 3529 4998 5915 7954 9436
0526 1748 3532 5136 5966 7995 9442
0610 1886 3557 5149 6084 8099 9465
0643 2045 3988 5160 6301 8257 9614
0690 2243 4017 5236 6414 8376 9670
0813 2317 4094 5297 6519 8382 9910
1074 2600 4147 5327 6770 8411
1238 2701 4428 5407 7045 8472
1345 2924 4484 5433 7177 8628
1356 2960 4561 5473 7265 8854
1391 3246 4790 5585 7319 8855

# నరసాపురం, భీమవరంలో కేంద్రమంత్రి పర్యటన



రైల్వేస్టేషన్‌లో డబ్లింగ్ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి వి.మురళీధరన్

**నరసాపురం - ప్రభాతవార్త :** కేంద్ర విదేశీపార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి ప్రవాస యోజన ఎ.పి.పరిశీలకులు వి. మురళీధరన్ మంగళవారం నరసాపురం భీమవరం ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత ఆయన భీమవరం వచ్చి అక్కడ పాస్‌పోర్టు సేవాకేంద్రాన్ని సందర్శించారు. ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి దాసిరాజు విశాఖపట్నం అసిస్టెంట్ పాస్‌పోర్టు అధికారి భాస్కరరావు, గ్రాంటింగ్ అధికారి ఫణికుమార్ కేంద్ర మంత్రిని స్వాగతించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మంత్రిని కలిసి పాస్‌పోర్టు కార్యాలయంలో మౌలిక వసతుల కల్పనకై విజ్ఞప్తిచేసారు. మంత్రి రైల్వే డబ్లింగ్ అండర్ పాస్ పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ప్రైవేటు హోటల్స్‌లో మంత్రి బిజెపి ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఉండిరోడ్డు రైల్వేగేట్ వద్ద ఆర్‌వోబి మంజూరయ్యాయని శృంగవృక్షం వద్ద కూడా ఆర్వోబి నిర్మాణాలను పరిశీలించారు. ఆక్వారంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. టిడ్కో ఇళ్ల వద్ద కేంద్రమంత్రి మురళీధరన్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కలిసి మాట్లాడారు. ఆయనకు పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతించారు. టిడ్కో గృహాల వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. టిడ్కో గృహాల వద్ద గడ్డి పిచ్చిమొక్కలు పెరగడం వల్ల పాముల సమస్యలు ఎక్కువయ్యాయని గృహ సముదాయ మార్గంలో తాగుబోతుల వీరంగం ఎక్కువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు. మంచినీటి సదుపాయం మెరుగుపరుస్తామన్నారు. జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్, టిడ్కో ఇఇ స్వామినాయుడు, కమీషనర్ శివరామకృష్ణ, తహశీల్దారు రవికుమార్, పాగా సత్యనారాయణ, మాలతీరాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉన్నమట్ల కబర్ధి, నారిన తాతాజి, శుభాష్‌రాజ్, కె.వెంకటరెడ్డి, కె.రవికుమార్, ఎస్.ఉమామహేశ్వరి, పి.వి.రాఘవులు, ఐ.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నరసాపురం వచ్చారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆయన డబ్లింగ్ పనులపై రైల్వే అధికారులతో మాట్లాడారు.

నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు మంత్రిని కలిసి నరసాపురం 31వ వార్డు స్టేషన్‌పేట రోడ్డును పునరుద్దరించాలని రోడ్డు పూర్తిగా మూసివేయడం వల్ల రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌ తున్నారని తెలిపారు. జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, శ్రీమతి మోచర్ల సత్యకృష్ణ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

**శ్రీకాళహస్తి, నవంబరు 29 ప్రభాతవార్త:** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. డిసెంబర్ నెల 10 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్దం చేస్తున్నారు. డిసెంబర్ 13,14 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్దం చేస్తున్నారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు. రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువు దీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.



ఏడుగంగమ్మల ఆలయంలో అలంకరణ (ఫైల్)

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్ధతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# అట్టహాసంగా ప్రగతి భవన్ ప్రారంభోత్సవం

**పలాస (శ్రీకాకుళంజిల్లా), నవంబరు 29 ప్రభాతవార్త:** సమర్ధవంతమైన నాయకత్వానికి చిరునామా రాష్ట్ర యువ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అని ఇటువంటి నాయకత్వాన్ని ఏ నాయకుడు వదులుకోరని, జగన్మోహన్‌రెడ్డి క్యాబినేట్‌లో మంత్రి స్థానం ఆయనది పదిలమని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పలాస నియోజకవర్గంలో ప్రజల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకి విస్తృతమైన సేవలు అందించేందుకు రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నూతనంగా నిర్మించిన ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ సీదిరి అప్పలరాజు జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కోసమే నిరంతరం పరితపించడం నిజమైన నాయకత్వం పటిమకు నిలువటద్దమని కొనియాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్తున్న సందర్భంలో ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. జిల్లాలో వైసిపి నాయకత్వం ఐక్యతగా పని చేయాలని కోరారు. రేపు ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనుందని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ఓట్లు కోసం పాలన జరగడం లేదని, భావి తరాల భవిష్యత్తు కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజలు ఇటువంటి నాయకత్వం శాశ్వతంగా కోరుకోవాలని అన్నారు. వైద్యునిగా అడుగుపెట్టిన నాటినుంచి రాజకీయాల్లో రాష్ట్ర మంత్రిగా నిలబెట్టిన వరకు నా కోసం ఆహర్నిశలు శ్రమించే నా కార్యకర్తలు, అభిమానులే నా బలం.. బలహీనత అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రగతి భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకి మరింత ఉన్నతమైన సేవలు అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకు ఈ ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభించామని చెప్పారు. కార్యకర్తల కోసం బలంగా నిలబడతానని, ఎల్ల వేళలా నా తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు సూర్యరాజు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పివిసతీష్, అగ్రికల్చర్ డైరెక్టర్ మల్లా రవికుమార్, మందస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిపిలు డొక్కర దానయ్య ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, అందాల శేషగిరి, పిఎసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు కేశ్వరరావు, సొర్ర ఢిల్లీరావు, అగ్గున సూర్యారావు, పైల చిట్టిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి మీసాల సురేష్, యువజన నాయకులు మామిడి నరసింహమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పలాస నియోజకవర్గ నలుమూలల నుంచి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రగతి భవన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

# పలువురు ఐఏఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య నియమితులయ్యారు.ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న జవహర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయిన సంగతి తెలిసిందే! వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మధుసూధన్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాష్, ఆర్‌అండ్‌బి కార్య దర్శిగా ప్రద్యుమ్న,వ్యవసాయశాఖ కమిష నర్‌గా రాహుల్ పాండే, హౌసింగ్ స్పెష ల్ కార్యదర్శి మహ్మద్ దివాన్‌ను నియమించారు. బుడితి రాజశేఖర్ సెలవు నుంచి తిరి గొచ్చాక జీఏడీ రిపోర్టుచేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# 1,060 దేవాలయాల నిర్మాణానికి ఏర్పాట్లు: మంత్రి కొట్టు

**సచివాలయం, నవంబరు29, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 1400 దేవాలయాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం రూ.10 లక్షలతో నిర్మించుకోడానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజల సహకారంతో దేవాలయాన్ని విస్తరించుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తామని రూ.8 లక్షలతో గుడిని రూ.2 లక్షలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 340 దేవాలయాలకు సంబంధించి స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. విగ్రహాలకు సంబంధించి తితిదే ద్వారా 25 శాతం రాయితీ ఉందని తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి ప్రత్యేక ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సహకారంతో త్వరిగతిన పూర్తి చేస్తామన్నారు.



**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అర్ధరహితం**

జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసే విమర్శలు అర్ధరహితమని, యువకులను సినీ అభిమానులకు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. యువకులను ఉగ్రవాదులుగా ప్రేరేపించే మాటలు చెబుతూ వారిని పెడదోవ పట్టే చర్యలు చేపట్టడం ఆయనకు మంచిది కాదని వారి జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులపై విమర్శలు చేసే ముందు ఆయన పార్టీలో ఉన్న నేతలు పార్టీని ఎటు తీసుకెళతారో గమనించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ సీపీకి పరిపాలన చేసే అవకాశం కల్పించారని ఆ తరువాత నిర్వహించిన పంచాయతీ మండల పరిషత్ మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లతో సైతం బ్రహ్మరథం పట్టారని తెలిపారు. మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు ప్రతిపక్షానికి చెంపపెట్టులాంటిదన్నారు. అధికార వికేంద్రీకరణకు ఈ విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం ఎప్పటటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజాస్వామ్యబద్ధంగా కొన్ని నిర్ణయాలు తీసుకుందని వాటిని ప్రతిపక్షాలు కూడా స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు.

# నరేగా బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ప్రభుత్వ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (నరేగా) బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లు హైకోరు పిటిషన్లు హైకోర్టు కొట్టివేసింది. నరేగా పథకం కింద తమకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు.గతంలో కాంట్రాక్టర్లులో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.పిటిషన్లపూ విచారణ చేపట్టిన హైకోర్టు పెండింగ్ బిల్లుల చెల్లించాలని గతంలో తీర్పునిచ్చింది.ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం 102 రివ్యూ పిటిషన్లు దాఖలు చేసింది.కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో బిల్లుపెట్టారని దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. పిటిషన్లు రివ్యూ చేయాలని కోరారు.గతంలో పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాతే ఎమ్ బుక్ ఎంట్రీ చేస్తారు కదా అని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 102 రివ్యూ పిటిషన్లు కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.

**మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు పిటిషన్ తీర్పు రిజర్వు:** ఏపీ హైకోర్టు మాజీ మంత్రి నారాయణ బెయిల్‌రద్దుపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపింది.ఈ కేసులో తదుపరి విచారణ వచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.

# బిసి వసతిగృహాలకు చేరిన దుప్పట్లు, జింఖానాలు

## అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి



జిల్లా ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల ఆరు బిసి వసతిగృహాల్లో ఉంటూ చదువుకొంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు, జింఖానాలు వచ్చాయని అనకాపల్లి డిడి, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు. జిల్లాల విభజనతో బిసి వసతిగృహాల విద్యార్థులు అవస్థలు అంటూ వార్తలో ప్రత్యేక కథనం వెలువడింది. జిల్లాల విభజన జరిగిన తరువాత అల్లూరి జిల్లాలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని ఇప్పటివరకూ నియామకం జరుగలేదు. దీనివల్ల వసతిగృహాల డైట్ బిల్లులు, వెల్ఫేర్ ఆఫీసర్లు, వర్కర్లు జీతాలను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసరు చేయాలని డిబిసి రాజ్యలక్ష్మి అన్నారు. ఎబిసి పేరు ట్యాగ్ కావాల్సి ఉంది. అల్లూరిజిల్లాలో చింతూరు, రంపచోడవరం, రాజవొమ్మంగి, కొయ్యూరు, చింతపల్లిల్లో బాలికల వసతిగృహాలు, రాజవొమ్మంగిలో అదనంగా బాలురు వసతిగృహంతో బాటు కళాశాల విద్యార్థులకు వసతిగృహం కొనసాగుతుంది. చలికాలంలో విద్యార్థినీ, విద్యారుర్థులు దుప్పట్లు, జింఖానాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు, డైట్ బిల్లులు ఇబ్బందులు, కొరవడిన తనిఖీలు అంటూ పేర్కొనడం జరిగింది. 6 వసతిగృహాల్లో ఉంటూ చదువుకొంటున్న 262 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ దుప్పటి, జింఖానా వంతున సంబంధిత వసతిగృహాలకు చేరాయని ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి తెలిపారు. విద్యార్థులు సమస్యలపై కనీసం తనిఖీలు చేసే నాథుడే లేరు.

# సుప్రీం తీర్పు టిడిపి నేతలకు చెంప పెట్టు

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటు అంశంపై సుప్రీం కోర్టు తీర్పు తెలుగుదేశంపార్టీకి చెంపపెట్టు అని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బెలుగుప్ప మండల కాలువ పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రెస్ మీట్‌నిర్వహించారు. వికేంద్రీకరణపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాజధాని ఎక్కడ ఉండాలో నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అనే విషయం సుప్రీం తీర్పుతో బలపడిందన్నారు. కోర్టు తీర్పుతోనైనా చంద్రబాబుకు కనువిప్పు కలగాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడి చంద్రబాబు తన పార్టీ నేతలతో భూములు కొనిపించి భావితరాలకు అన్యాయం చేసేలా వ్యవహరించారన్నారు. అంతేకాక రియల్టర్లు, పెయిడ్ ఆర్టిస్టులతో చంద్రబాబు అమరావతి యాత్ర చేయించారన్నారు. బాబు ఇకనైనా ప్రజలను రెచ్చగొట్టి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. వికేంద్రీకరణే తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని ప్రాంతీయ అసమానతలు లేకుండా రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేసి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మూడు రాజధానులు ఏర్పాటైతే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడంపై నేడు కీలక నిర్ణయం

## ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానంపై ప్రకటన

## పోటు కార్మికుల కొనసాగింపుపై చర్చ జరిగే అవకాశం

## నేడు టిటిడి పాలకమండలి సమావేశం

**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, అత్యంత సంపన్నవంతమైన దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం బంగారు తాపడం చేసే అంశంపై కీలకంగా చర్చ జరగనుంది. ఇప్పటికే ఈ విషయంపై అధికారులు సూచనప్రాయంగా నిర్ణయించినా ఇందుకు వైఖానస ఆగమోక్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆనందనిలయం స్వర్ణమయం విషయంలో అనుసరించాల్సిన ఆగమ నిబంధనలు అనుగుణంగా ఈ బంగారుతాపడం పనులు చేపట్టాల్సి ఉంది. కొన్ని దశాబ్ధాల తరువాత ఇప్పుడు ఆనందనిలయం పేలవంగా కనిపిస్తుండటంతో బంగారుతాపడం చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు దాదాపు వందకిలోల బంగారు అవసరమవు తుందని, అయితే భక్తుల సంఖ్య ప్రస్తుతం లక్షమంది వరకు వస్తుండటంతో దర్శనాలు నిలుపుదల చేయలేని పరిస్థితి ఉంది. బంగారుతాపడం పనులకు ఖచ్చితంగా బాలాలయం చేపట్టి ఆ తరువాత స్వామి వారు కొలువైన ఆనందనిలయం తాపడం పనులు మొదలుపెట్టాల్సి ఉంది. ఈ విషయంపై బుధవారం తిరుమలలో జరగనున్న పాలకమండలి సమావేశంలో కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. 2023 నూతన సంవత్సరంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆనందనిలయం, మహాద్వారం,గోపురం బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు మొదలు పెట్టేందుకు సన్నాహాలు చేయనున్నారు. అలాగే టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి 2022 బ్రహ్మోత్సవ బహుమానం విడుదల చేయడంపై చర్చించి ప్రకటన చేసే అవకాశం ఉంది. శాశ్వత ఉద్యోగులకు 16వేలు రూపాయలు ,ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుక 8వేల రూపాయలు బహుమానంగా అందించనున్నారు. ఈ ప్రతిపాదనలు బోర్డు తీర్మానం చేసి ఆ పై ప్రభుత్వ ఆమోదానికి పంపనున్నారు. కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న లడ్డూప్రసాదం తయారీలో అవసరమైన సుమారు 300మందిపైగా కాంట్రాక్టు కార్మికులను తొలగించడంతో లడ్డూతయారీకి ఇబ్బంది కలుగుతోంది. ఈ కార్మికులను టిటిడి ఔట్‌సోర్సింగ్ సొసైటీ క్రింద తీసుకునే విషయంగా చర్చించినా అందుకు కాంట్రాక్టు విధానంలో కార్మికులు ఎవరూ కూడా సుముఖంగా లేరనేది తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే లడ్డూప్రసాదాల విషయంపై భక్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ఈ ఏడాది ఆఖరు పాలకమండలి సమావేశం కావడంతో తీసుకోనున్న నిర్ణయాలు, ఆమోదం ఇంకా మరికొన్ని ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్ర సాదాల తయారీలో కీలకమైన బూందీతయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుని అడుగులేస్తోంది. వీటన్నిటిపై టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ఎలా ముందుకు వెళతారనేది చర్చ మొదలైంది.



# దక్షిణ కైలాసానికి పెరుగుతున్న కన్నడ భక్తులు



శివయ్యను దర్శించుకుని వస్తున్న కన్నడ ప్రముఖులతో ఎంఎల్‌ఏ మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబరు 29 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి కన్నడ భక్తుల ఆగమనం పెరుగుతుంది. ఓ వైపు రాజకీయ నాయకులు, మరో వైపు సినీ ప్రముఖులు, ఇంకొక వైపు పారిశ్రామికవేత్తలు,శాస్త్రవేత్తలు విచ్చేసి స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొంటున్నారు.ఈ నేపధ్యంలో మంగళవారం కర్నాటకకు చెందిన ప్రముఖ సినీనటుడు, రాజకీయ నాయకుడు స్వామి అమ్మవార్ల సేవకు వచ్చారు. వారికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వతహాగా దర్శన ఏర్పాట్లు చేసారు. ఇటీవల కాలంలో కర్నాటక నుంచి వచ్చే అతిధులకు శాసనసభ్యులే ఆతిధ్యమిస్తున్నారు.ఆలయ ప్రాధాన్యతను వివరిస్తూ ఆలయాభివృద్ధికి సంబంధించిన పనులకు విరాళాలను సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు చెందిన ప్రముఖుల రాక పెరుగుతుంది. గతంలో ప్రధాన మంత్రి హోదాలో దేవేగౌడ్ ఆలయానికి వచ్చి పూజలు జరిపించుకున్నారు. మరో ఏడాది ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడే జరిపించుకున్నారు.ఓ సామాన్య భక్తునిలా ఇక్కడి నిత్యాన్నదపథకంలో భోజనం చేసారు. భక్తుల మధ్య తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. కాగా కర్నాటకు చెందిన గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబం ఆల యానికి ఎన్నో పథకాల ద్వారా విరాళాలు అందించారు.నేడు అమ్మవారికి అలంకరిస్తున్న బంగారు చీర ఆభరనాలు వారి కుటుంబం అందించినవే.

**శివయ్యసేవలో కన్నడ సూపర్‌స్టార్ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కర్ణాటకలో సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న హిరో దర్శన్, బొమ్మనహళ్ళి శాసనసభ్యుడు సతీష్‌రెడ్డిలు వారి సహచరులతో విచ్చేసారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ పరిపాలనా భవనాల వద్ద స్వాగతం చెప్పారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు.ఆలయ ప్రాధాన్యత గురించి వివరించారు. అంతేకాక ఒక్కొక్క విగ్రహానికి సంబందించిన చరిత్రను వారికి వివరించారు. ఆలయంలో తాను చేపట్టిన అబివృద్ధి గురించి వివరించారు. గురు దక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.అలాగే అతిధులకు శ్రీకాళహస్తి కలంకారి కళాఖండాన్ని అందించి కలంకారి కళ ప్రాధాన్యతను వారికి వివరించారు.ఏర్పాట్లును ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసరాజులు, సూపరిటెంటెండెంట్ విజయసారధిలు పర్యవేక్షించారు.

# రూ.కోటి విరాళాల దాతలకు ఒకరోజు ఉదయాస్తమానసేవ దర్శనం!

## ప్రయోజనాలు హర్షణీయమంటున్న దాతలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అల వైకుంఠంలోని శ్రీమహావిష్ణువే ఇల కలియుగవైకుంఠంలో శ్రీవేంకటేశ్వరునిగా అవతరించి, భక్తుల కోర్కెలను నెరవేర్చుతున్నాడు. రోజురోజుకూ ఏడకొండలస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతుంటంతో క్షణకాలం దివ్యమంగళరూపాన్ని దర్శనం చేసుకుంటేనే భక్తులు తన్మయత్వంతో పులకించిపోతారు. అలాంటిది ఏకంగా తెల్లవారు జాము నుంచి రాత్రి వరకు జరిగే ఆర్జితసేవలన్నిటిలో పాల్గొనే భాగ్యం కలిగితే ఆ భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఇప్పుడు అలాంటి సేవ దాతలైన భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం కల్పిస్తోంది. ఇందుకు దాతలు కోటి రూపాయలు విరాళాలిస్తే శనివారం నుంచి గురువారం వరకు రోజంతా ఆలయంలోపల మూల విరాట్టు వద్ద జరిగే సుప్రభాతసేవ, తోమాల ,అర్చన, ప్రోటోకాల్ విఐపి బ్రేక్, సంపంగి ప్రాకారంలో కల్యాణోత్సవం, ఆలయం వెలుపల నిర్వహించే ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, డోలోత్సవం, సహస్రదీపాలంకార"ఈ సేవల్లో పాల్గొనే భాగ్యం అవకాశం కల్పించింది. 20 ఏళ్ళ పాటు దాతలకుఈ సౌకర్యం లభిస్తుంది. ఏడాదిలో ఒకరోజు దాతతోబాటు ఆరుమంది భక్తులకు ఆలయంలో రోజంతా జరిగే సేవల్లో పాల్గొనే ఈ మహద్భాగ్యం లభిస్తుంది. భక్తులకు పట్టు కండువా, పట్టురవికె, ఒక పెద్ద లడ్డు, 25 చిన్నలడ్డూలు, 5వడలు బహుమానంగా అందిస్తారు. ఇలా వచ్చిన నిధులతో తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా నిర్మించేందుకు. పేదచిన్నారుల గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి వంటి అత్యాధునికమైన వైద్యం ఉచితంగా అందించేందుకు వినియోగిస్తుంది. టిటిడి వద్ద 300వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వున్నాయి. నిజంగా దాతలు పేద చిన్నారుల ప్రాణదాతలుగా నిలిచిపోతారు.

వార్త

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు.

-జాన్ లాసెటర్

-జలగం వెంగళరావు

# కాలుష్యమేఘాలు!

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. నగరాల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజు రోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఇక మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్తకొత్తవి పుట్టుకు వస్తూనే ఉన్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రం దేశంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా చేపడుతున్నాసాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీతోపాటు ఇరవై రెండు నగరాలు మురికి వాడల జాబితాలో చేరడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన ముప్పైకాలుష్య పీడిత నగరాలలో ఇరవైరెండు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్యపీడిత రాజధాని నగరంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్టు-2020 పేరిట ఒక సంస్థ రూపొందించిన ఆ నివేదిక గతంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై విస్తుపోయే విషయాలు వెల్లడించింది.ఢిల్లీ వాయుకాలుష్యం రానురాను పెరిగిపోతున్నదనే విషయాన్ని స్పష్టం చేసింది. ఢిల్లీ వాయువు నాణ్యత 2019 కంటే ఆ మరుసటి యేడాది 15 శాతం పెరిగింది. దేశంలో ఆరుమెట్రో నగరాలు ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పొట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం పరిమితికి మించి తీవ్రస్థాయిలో ఉన్నట్లుగా బయటపడింది. ఇంకొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాహనకాలుష్య పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్ నగర శివారులోని పరిశ్రమలు,గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపు లేకుండాపోతున్నది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా కొనసాగుతున్న మూసీ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్య కాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరమే కాదు దేశంలోని అనేక నగరాల్లో వాహన కాలుష్యం అదుపుతప్పుతున్నది. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. ఎప్పటికప్పుడు చట్టాలు మారుస్తున్నా,జరిమానాలు విధిస్తున్నా వాహన కాలుష్యం మాత్రం అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నది. వాస్తవంగా 1993లో మొదటిసారిగా వాహన కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా, నిబంధనలను రూపొందిస్తున్నా, మార్పులు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్,దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీపర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోలు లాంటిఇంధనాలలో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచిపోషిస్తున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న వాయుకాలుష్యంతో పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు.భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం తీవ్రసమస్యగా తయారవుతున్నది. వాయుకాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు తొంభైలక్షల వరకు అర్థాంతర మరణాలు సంభవిస్తున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు ఈ కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంది. అంతకుముందు ఒక విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ 132 దేశాలకంటే అట్టడుగుననున్నట్లు బయటపడింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికంటే ఐదురెట్లు అధికంగా ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేకవ్యాధులకు కారణమవుతున్నది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడయింది. అయిదేళ్లలోపు బాలబాలి కల్లో పద్నాలుగుశాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు.వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలం అవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరగాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవన్‌సన్

పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకులు మంచివారైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.



చాణక్యుడు

# పటిష్టమైన ఎన్నికల సంస్కరణలే శరణ్యం

**భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజి యం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడా నికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో.**



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి ఒక అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికలను నియంత్రించడానికి రాజ్యాంగబద్ధమైన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ని ఏర్పాటు చేసినవారు 324 ఆర్టికల్ ద్వారా 1950లో ఏర్పాటైన భారత ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు 17 పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు అనేక ఇతర ఎన్నికలను నిర్వహించింది. 1952 నుండి ఇప్పటివరకు భారత ఎన్నికల కమిషన్‌కి 25మంది ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించారు.1989 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్నికల కమిషన్ తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తున్నారు. 72 సంవత్సరాల భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్‌పైన ఎన్నికల ప్రధాన కమిషనర్లపైన అనేక రకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతుందని అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల తేదీలను నిర్ణయిస్తుందనే ప్రధానమైన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఎదుర్కొంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు తమకి అనుకూలంగా వ్యవహరించే అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్‌కి కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌పైన కెఎం జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులుగల సుప్రీంధర్మాసనంలో వాదనలు జరుగుతున్న సందర్భంలోనే ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌నీ నియమించడం ఆ నియామకంపై సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడంతో మరోసారి ఎన్నికల కమిషనర్ల నియామకంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పారదర్శకంగా ప్రభుత్వాల ఒత్తిడికి లోనుకాకుండా నిష్పక్షపాతంగా స్వయం ప్రతిపత్తితో పనిచేసినప్పుడే ఆయా సంస్థల గౌరవం పెరుగుతుంది.రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆర్థికసంఘం ఎన్నికల కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంతరాష్ట్ర మండలి మహిళా కమిషన్‌సుప్రీంకోర్టు లాంటి సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కనుసన్నలలో వారి ప్రయోజనాలు కాపాడటానికి పనిచేస్తున్నాయనే ఆరోపణలు గతంలో అనేక సందర్భాలలో వస్తూనే ఉన్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థలు నిష్పక్షపాతంగా రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేసినప్పుడు సమాఖ్యస్ఫూర్తికి ప్రమాదం ఏర్పడదు. అలాగే ఆయా సంస్థలు ఔన్నత్యం ఇనుమడిస్తుంది. ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కాబట్టి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలు ఏవిధమైన ఆరోపణలకి తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడమే కాదు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీల ప్రభావాలకు దూరంగా పనిచేసినప్పుడే బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న మనలాంటి దేశంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయి. భారత ఎన్నికల కమిషన్‌కి 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన టిఎన్ శేషన్ ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంలోనూ ఎన్నికలకమిషన్‌కి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావడంలోనూ తనదైన ముద్రవేశారు అనే చెప్పాలి. మూడు దశాబ్దాలక్రితం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తాను తీసుకొచ్చిన



అనేక ఎన్నికల సంస్కరణలు రాజకీయ పార్టీలలో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి అనటంలో అతిశయోక్తి లేదు. ఓటర్ ఐడికార్డు అనుమతి లేకుండా గోడలపై రాయడం, మైకులు వాడటంపై నిషేధం. ఎన్నికలలో ఖర్చుకి పరిమితి విధించడం మతపరమైన ప్రదేశాలలో, విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారంపై నిషేధం సంస్థాగత ఎన్నికలు నిర్వహించని పార్టీల గుర్తింపు రద్దు లాంటి సంస్కరణలు భారతదేశ ఎన్నికల విధానంలో కొంత మేరకు ప్రక్షాళన జరిగిందనే చెప్పాలి. భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో టిఎన్ శేషన్ తీసుకువచ్చినా సంస్కరణలు తన తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించిన ఎంఎస్‌గిల్ జేఎం లింగ్డో టిఎస్ కృష్ణమూర్తిలు కూడా అమలు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల కమిషన్‌కి శేషన్ లాంటి ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ కావాలని వ్యాఖ్యానించిందంటే ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా టిఎన్ శేషన్ ఎంత సమర్థవంతంగా నిజాయితీగా పనిచేశారో అర్థంచేసుకోవచ్చు. దరిదాపు80 కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశం లాంటిఅతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ అంత తేలికైనవిషయం కాదు. ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ మరిన్ని కఠినమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉందనే భావనవ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఓటర్ల నమోదులో జరుగుతున్న అవకతవకలు ఎన్నికల సమయంలో పార్టీలు అభ్యర్థులు నిబంధనలను అతిక్రమించి పెడుతున్న ఖర్చుని ఓటర్లకి పంచుతున్న మద్యం, డబ్బులను నియంత్రించడంలో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రూపాలలో పెడుతున్న ప్రలోభాలను అసాధ్యమైన హామీలను ఇవ్వడం లాంటి విషయాలలో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక పార్టీ ఐదువేల రూపాయలు, మరొకపార్టీ నాలుగువేల రూపాయలు ఓటర్లకు పంచిందని పార్టీలు ఇచ్చిన డబ్బులు తీసుకున్నామని ప్రచార మాధ్యమాల సాక్షిగా ప్రజలు చెపుతున్నా ఆ పార్టీలపై చర్యలు చేపట్టలేని అచేతన స్థితిలో ఎన్నికల కమిషన్ ఉండిపోయిందనే భావన సామాన్య ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పౌర సమాజం ఆశిస్తున్న విధంగా ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు ఇస్తున్న హామీలను ప్రలోభాలను నియంత్రించడానికి కొత్త సంస్కరణలు తీసుకురావడానికి ఎన్నికల కమిషన్ కమిషనర్లు స్వతంత్రంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వలన ఎన్నికల నిర్వహణప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సంస్కరణలను తీసుకొచ్చే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలన్నా, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నా సుప్రీంకోర్టు భావిస్తున్నట్లుగా కమిషనర్ల ఎంపిక విధానంలో మార్పులు చేయాల్సిన అవసరంఉంది. రాయ్‌బరేలి లోక్‌సభ స్థానంలో ఇందిరాగాంధీపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ ఓటర్లను ప్రలోభపెట్టి గెలిచింది కాబట్టి తన ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకి వెళ్లిన సందర్భంలో అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ రాజ్ నారాయణ గెలిచినట్టుగా తీర్పునివ్వడంతోపాటు ఇందిరాగాంధీ ఆరు సంవత్సరాల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని తీర్పుని ఇవ్వడం జరిగింది.ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అదే ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రధానమంత్రితో ఎన్నికల కమిషన్ తలపడే సందర్భం వస్తే ప్రధానిపై ఆరోపణలు వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోగలరా?భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీంకోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో. ●

# అమెరికాతో పోటీపడుతున్న ఉత్తర కొరియా

**కనుమ ఎల్లారెడ్డి**

ఉత్తర కొరియా ఇది గతంలో రష్యా ఆధీనంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్ట్ రాజ్యాంగా గుర్తింపు పొందింది. విశ్వంలోనే అన్నీ రాజ్యాల కన్నా ఇటీవల ఉత్తరకొరియా అణుపరీక్షలు అన్ని దేశాలను కలవరపెడుతున్నాయి. అయితే అమెరికా ఎటువంటి కలవరపాటుకు గురికాలేదు. కాదు కూడా. ఎన్నో మార్లు ఉత్తర కొరియాను అణువిషయంలో ప్రశ్నించిన సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి. అంటే ఒక దేశం అదుపు ఆజ్ఞలలో ఉండడం అనే ధోరణి కానవస్తోంది. ఇక్కడ అమెరికా తలచుకుంటే ఉత్తర కొరియాను ఉఫ్ మని ఊదిపారేస్తుంది. కానీ యుద్ధం, బెదిరింపులు మా లక్ష్యం కాదు అనే మిషతో అమెరికా ఉంది. ఉత్తర కొరియా కంటే భయంకరమైన సామర్థ్యం ఉన్న క్షిపణులు, అణుబాంబులు అగ్రరాజ్యం సొంతం. ఉట్టి బాహాట ప్రకటనలు ఆదేశం చేయదు. ఉత్తరకొరియా శక్తివంతమైన హ్వాసాంగ్-17 పరీక్ష విజయవంతం అయిందని చంకలు గుద్దుకుంటోంది. దానిని మించిన క్షిపణులు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే అమెరికా వేచి చూస్తోంది. ఇలాగే రెచ్చిపోతే మాత్రం ఉత్తరకొరియా తీవ్రంగా దెబ్బతినవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకూడదని అమెరికా నిర్ణయం ఉత్తర కొరియాను ఒక చూపు చూడాలంటే అమెరికాకు ఎంతో సమయం, కాలం పట్టదు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవల్ల పరిస్థితులు దారుణంగా తయారైనాయి. రేపు ఉత్తరకొరియా దండెత్తితే ప్రపంచమే అతలాకుతలం అవుతుంది. అందుకే అమెరికా, ఉత్తరకొరియా పట్ల సంయమనంతో వ్యవహరిస్తోంది. అది తెలియక ఉత్తరకొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు పరీక్షలు జరిపి అవి విజయవంతం అయితే మాకు ఎదురులేదు అని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి ఈ ప్రకటనలు చేశారు. ఉత్తర కొరియా వెనుక చైనా హస్తం కూడా ఉన్నట్లు దౌత్యకమవుతోంది. ఇది కాదనలేని సత్యం.



చైనా, ఉత్తరకొరియాను బాగా ప్రోత్సహించడం చేస్తోంది. అందుకు ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఉండాలంటే 'యావ' ఉత్తరకొరియాకు ఎక్కువగా ఉన్నట్లు ఉంది. ఉత్తరకొరియా ఏ దేశానికి భయపడని రీతిలో ఆ దేశ శాస్త్రవేత్తలు ఐ.సి.బి.యం క్షిపణి ప్రయోగం అనగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. భూమి ఆధారిత అణు సాయుధ క్షిపణి దాదాపు 5,600కి.మీ పరిధికలిగి ఉంది. ఇది చూసుకునే ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది.ప్రస్తుతం విశ్వంలో ఈ క్షిపణులు ఉండేది రష్యా,చైనాలకు మాత్రమేఉన్నాయి. కాకపోతే ఈ క్షిపణి అమెరికాపై ప్రయోగించే సాహసం ఉత్తరకొరియా చేయకపోవచ్చు. ఒకవేళ చేసినా తదనంతర పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.ఇది చరిత్ర చెప్పేసత్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌ను నాశనం చేసిన జపాన్ తదుపరి ఏమైందో అందరికి తెలిసిందే. హిరోషిమా, నాగసాకి భస్మీపటలం అయిపోయాయి.అందుకు ఉత్తరకొరియా జంకవచ్చు. మంచి సామర్థ్యం ఉన్న బాలిస్టిక్ క్షిపణిని తయారు చేసిన తమ దేశ శాస్త్రవేత్తలకు పదోన్నతులు ఇవ్వడం, వారి వేతనాలు పెంచడం అనేది ఆ దేశ స్థాయిని బట్టి ఉంటుంది. మంచిదే దేశ రక్షణకు, దేశ సార్వభౌమత్వం, దేశ గౌరవం కాపాడుకోవాలనే ఉత్తర కొరియా ఉండవచ్చు. ఈ దిశలో ఒక బలమైన దృఢమైన సైన్యం తయారు చేస్తున్నాం అని కిమ్ చెప్పడం గమనార్హం. ఇక అగ్రరాజ్యం మాపై కన్నెత్తి కూడా చూడదు అని ఉత్తర కొరియా తెలిపింది. ఉత్తరకొరియా,చైనా ఏరకమైన, ఎన్ని అణు పరీక్షలు జరిపినా అగ్రదేశం తొణకదు. మీరు చెప్పి చేస్తుంటే అది వేచి చూసి దెబ్బతీస్తుంది. ముందు హెచ్చరిక చేస్తుంది. వినకపోతే ఆదేశాలు కష్టాలలో పడవలసిందే. ఆర్థికంగా కూడా ఆయా దేశాలు నష్టపోవచ్చు. ఆ దేశాలు అస్థిరతకు కూడా గురికావచ్చు. అమెరికా చేసే పని ఇదే. ఇలా అన్ని దేశాలపై దాడి దాని లక్ష్యంకాదు.విధానం కాదు. ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. శాంతికోసం, విశ్వకళ్యాణం కోసం చేసే అణు పరీక్షలు మేము కాదనలేం.అయితే రెచ్చగొట్టే ధోరణి విజృంభిస్తే ఆ దేశం ప్రపంచ పటంలో నుంచి అదృశ్యం కావలసిందే. ఈ విషయాలు దేశాలు గ్రహించాలి. ●

# రోగనిర్ధారణ పరీక్షల దోపిడీని నియంత్రించేదెవరు?

**లకావత్ చిరంజీవి నాయక్**

ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్న చందంగా రోజురోజుకు అందిన కాడికి దండుకుంటున్నారు. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తేచాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు, టెస్టులు చేసేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్‌లో అమాయక ప్రజలను నిట్టనిలువునా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా, బహిరంగంగా వసూలు చేస్తున్నారు.ఆ దోపిడీని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. అనుమతులులేకుండా స్కానింగ్‌సెంటర్ల ఏర్పాటు, అధిక ఫీజులు వసూళ్లు! యధేచ్ఛగా కొనసాగుతున్న దందా! సిటీలో వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్కానింగ్ సెంటర్లకు అడ్డూఅదుపు లేకుండాపోతుంది. స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్‌హోమ్స్ నిబంధనలను లెక్క చేయడం లేదు. అధికారులకు వీలున్నప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆయా సెంటర్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకొని వీటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు రెన్యువల్ ఉండదు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరలను పెంచారనే మాట అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు ప్రజలకు సేవలందించాల్సిన ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు అందినంత దోచుకుంటున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే వారి దోపిడీ మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ దోపిడీ దందా భారీగానే సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నగరాలలో, పట్టణాలలో, మండల కేంద్రంలోని, వీరి అవినీతికి అడ్డుఅదుపు లేకుండాపోతుంది. జ్వరాల సీజన్ ఉన్నప్పుడు ప్రజలను ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వివిధరకాల అనారోగ్యాలకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్, ఎం.డి డాక్టర్‌ను ఆశ్రయించడంతో



ప్రతి వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలు చేయించాలని వైద్యులకు అనుకూలంగా ఉన్నటువంటి ప్రైవేట్ ల్యాబ్‌కు పంపి పెదోళ్లనడ్డి విరుస్తున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అటు ప్రైవేట్ వైద్యులకు తమ ల్యాబ్‌ల నుండి కమిషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మందులు రాస్తూ మెడికల్ షాపులో వచ్చే ఆదాయాన్ని పెంచి, మెడికల్ షాప్ నుండి కూడా కమిషన్ పొందుతున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్తకణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయి. ఆయా ల్యాబ్‌లలో చూసి నిర్ధారించే వైద్యులు, టెక్నీషియన్లు, ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ ఉన్నారని రోగుల దగ్గరనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను తుంగలోతొక్కి వైద్యులు రోగుల్లో భయాన్ని కలిగిస్తూ అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ఉన్నారు. అవసరం లేకుండా వైద్యులు స్కానింగ్, ఎక్సరే తప్పనిసరి అని రోగులనుకోరుతూ బలవంతంగా స్కానింగ్,ఎక్సరే చేయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రోజురోజుకు చిన్నపిల్లలకు విపరీతంగా జ్వరాలు, దగ్గు,జలుబు వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అయితే వారు తప్పని పరిస్థితుల్లో పిల్లల డాక్టర్ దగ్గరికి పోయినప్పుడు స్కానింగ్,ఎక్సరే రాస్తూ అక్రమంగా అధికంగా, బలవంతంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తూ బిల్డింగ్‌ల మీద బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్ ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకున్నా వాటిని ఆసరా చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్య ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. అయితే ఇది దోపిడీ పర్వంపై ప్రజలు ఇబ్బందులపై గతంలో అధికారులు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో, ల్యాబ్‌లలో నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లులను తీసుకుంటూ ఆర్థికంగా, దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీబిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం,ఇటు ప్రజలు, అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లపై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం తుతూ మంత్రంగానే జరుగుతుంది.తెలుగురాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో, పట్టణకేంద్రాలలో స్కానింగ్ సెంటర్‌లో, ప్రైవేట్‌ల్యాబ్‌లో జరుగుతున్న ఈ మోసాన్ని సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. ●

# ప్రజావాక్కు



## చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనాని ఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్లు పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. మిగతా దేశాలు కరోనాతో సహజీవనం అన్న లైన్‌లో దాన్నిఎదుర్కోగా చైనా మాత్రం దాన్ని ఢీకొట్టడం అన్నలైన్ తీసుకుంది. జీరో కొవిడ్ విధానం అమలు చేస్తూ అందులో భాగంగా పెద్దఎత్తున టెస్టింగ్ చేయడం, లాక్‌డౌన్‌లు అమలు చేయడంలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తోంది. బహుశా ఆ విధానం సరైనది కాదు. తాత్కాలికంగా బాగా పనిచేసిన విధానాన్ని దీర్ఘకాలికంగా అమలు చేయడంవల్ల నష్టమే ఎక్కువ. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్లు దాటలేని స్థితిలోనే ఉండడం,ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది.మిగతా దేశాలు భిన్నమైన విధానం పాటించడం వల్ల ప్రజల్లో వైరస్‌చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## ఉద్యోగులంటే చులకన భావం తగదు!

అవసరమైతే కాళ్లు పట్టుకునే నైపుణ్యం ఉండాలని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు సూచించడం వారి అధికార దురహంకారానికి అద్దంపడుతున్నది. ఉద్యోగుల్లో మంత్రిగారికంటే ఉన్నత విద్యావంతులుంటారు.వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం మంత్రులకు తగదు. మంత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వారిసొంత డబ్బులు ఇవ్వడంలేదు.ప్రజలు చెల్లించినపన్నుల నుంచి ఇస్తున్నారు. ఆ ఇచ్చే వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలి యదు. డి.ఎ బకాయిలు పేరుకుపోతున్నాయి. బాధ్యతారాహిత్యపాలనతో ఉద్యోగులకు నీతులుచెప్పే నైతికహక్కు కోల్పోయారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## స్పష్టత లేని జనసేన!

రానున్న ఎన్నికల్లో తన వ్యూహంపై జనసేన పార్టీకి స్పష్టత లేనట్లు అర్థమవుతుంది. ప్రభుత్వవ్యతిరేక ఓటు చీలనీయమన్నారు.నాకే అధికారం ఇవ్వమని తాజాగా కోరుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తికాలం పనిచేస్తున్న ప్రతిపక్షం గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకిదిగి నలభైశాతం ఓట్లు సాధించిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియనిది కాదు.ప్రధాని రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామని చెప్పి, ఇప్పుడు బిజెపి సహకారం అవసరం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. నిలకడలేని ఆలోచనలతో ప్రజావిశ్వాసం పొందలేరు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్నవైట్‌పేపర్ రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వంతీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. కొవిడ్‌ను కట్టడి చేసేందుకు ఇళ్లకు తాళాలు వేసి నిర్బంధం చేసిన కారణంగా అక్కడి ఒక బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రపంచానికి తెలియ చేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం. నిరసనకారుల హక్కులను కాలరాస్తూ వారిపై ఉక్కుపాదం మోపడాన్ని ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

## వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యినోటుని మాత్రంప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపారలావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

## భర్తీ చేయకుండా బదలీలా?

రాష్ట్ర హైకోర్టులోఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయవలసి ఉండగా ఇద్దరు న్యాయమూర్తులను ఆకస్మాత్తుగా బదలీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యాలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ఆపైన కోర్టుతీర్పుల ఉల్లంఘన కేసులు నాలుగువేల పైమాటే! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ విధంగా ఆకస్మిక బదలీలు చేయడం సరైన నిర్ణయంకాదు. పారదర్శకత లేని నిర్ణయాలతో వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కాంగ్రెస్ సభలోకి దూసుకొచ్చిన ఎద్దు
# బిజెపి కుట్రేనని విమర్శలు

**అహ్మదాబాద్, నవంబరు 29:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోంది. డిసెంబర్ 1వ తేదీన తొలి విడత, 5వతేదీన మలి విడత పోలింగ్ జరగనుంది. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇప్పటికే పోలింగ్‌ను ముగించుకున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిసి



ఓట్లను లెక్కిస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. ఈ దఫా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది 8వ తేదీన తేలిపోతుంది. తొలి విడత పోలింగ్‌కు ఈ సయాంత్రంతో గడువు ముగియబోతోంది. దీంతో అన్ని పార్టీలు తమ ప్రచార ఉధృతిని పెంచాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం కావడం వలకల అందరి దృష్టీ ఈ ఎన్నికలపైనే నిలిచింది. ఫలితాలు ఎలా ఉంటాయనేది ఉత్కంఠభరితంగా మారింది. బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సర్వశక్తులు అడ్డుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపిని ఓడించగలిగితే దాని సానుకూల ప్రభావం 2024 నాటి సార్వత్రిక ఎన్నికలపై పడుతుందని భావిస్తోన్నాయి. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటన్నింటికీ రెండు దశల్లో పోలింగ్ నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఇదివరకే నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. డిసెంబర్ 1వ తేదీన 89 సీట్లు, 5వ తేదీన మిగిలిన 93 స్థానాలకు పోలింగ్‌ను షెడ్యూల్ చేసింది. మొత్తం 4,90,89,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ప్రచారం జోరుగా సాగుతోన్న నేపథ్యంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మోహసానాలో కాంగ్రెస్ ప్రచార సభ కొనసాగుతున్న సమయంలో ఓ ఎద్దు ఉన్నట్టుండి సభలో దూసుకొచ్చింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వేదిక మీద ప్రసంగిస్తోన్న సమయంలో అనూహ్యంగా ఎద్దు కలకలం రేపింది. పరుగెత్తుకుంటూ వచ్చిన ఎద్దును చూసి, సభకు హాజరైన వారు గందరగోళానికి గురయ్యారు. తమ వైపు ఎక్కవ వస్తుందోనని భయపడ్డారు. దీనికి సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్నాయి. వేదిక ఎదురుగా కాసేపు నిల్చున్న తర్వాత ప్రజల మధ్యకు దూసుకెళ్లింది. దీనితో వారు కుర్చీలను ఎత్తిపట్టుకుని దారి ఇచ్చారు. దీన్ని బిజెపి కుట్రగా అభివర్ణించారు అశోక్ గెహ్లాట్. కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాలు ఎక్కడ జరిగినా దాన్ని భగ్నం చేయడానికి బిజెపి నాయకులు అవులు, ఎద్దులను ఉద్దేశపూర్వకంగానే ఎదులుతుంటారని విమర్శించారు.

# మోడీజీ మీకేమైనా రావణుడిలా వందతలలున్నాయా?
## ప్రధానిపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే





**గాంధీనగర్, నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో రాజకీయ పార్టీలు ప్రచార జోరు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రిని రావణుడితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఎన్నికల ప్రచారం భాగంగా అహ్మదాబాద్‌లోని బెహ్రామ్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. దీంతో ఆయనపై బిజెపి వర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. మేము మీ ముఖాన్ని కార్పొరేషన్ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపి ఎన్నికలు సహా ప్రతిచోటా చూస్తున్నాం. మీకేమైనా రావణుడిలా వంద తలల ఉన్నాయా? మున్సిపాలిటీ, కార్పొరేషన్, ఎమ్మెల్యే సహా ఏ ఎన్నికల్లోనైనా మోడీజీ పేరుతో ఓట్లు అడుగుతుండటం గమనించాను. మోడీ మున్సిపాలిటీల్లోకి వెళ్లి పని చేస్తారా? మీకు అవసరమైనప్పుడు మోడీ వచ్చి సాయం చేస్తారా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవియా. ఆయన వ్యాఖ్యలు ప్రధాని మోడీని అవమానించటమేనన్నారు. గుజరాత్ ఎన్నికల వేడిని తట్టుకోలేక కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాటలు అదుపుతప్పుతున్నాయి. దాంతోనే ప్రధాని మోడీని రావణుడితో పోల్చారు.

గుజరాత్‌ను, ఆ రాష్ట్ర బిడ్డను కాంగ్రెస్ అవమానిస్తూనే ఉంది అని ఆయన విమర్శించారు. మరోవైపు బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సైతం ఖర్గేపై మండిపడ్డారు. పిఎం మోడీని రావణుడితో పోల్చడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనైందన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ తీరును సూచిస్తున్నాయని విమర్శించారు.

# భారత్‌తో కొత్త వాణిజ్య ఒప్పందం: రిషి సునాక్

**లండన్, నవంబరు 29:** భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి తమ దేశం కట్టుబడి ఉందని యుకే ప్రధాని రిషి సునాక్ తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాల్సి న అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయం ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఆయన లండన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తన విదేశాంగ విధానాన్ని వివరించారు. స్వేచ్ఛా, పారదర్శకతల్లో బ్రిటన్ విధానాలకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రాక ముందు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెట్టానని సునాక్ వివరించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం తప్పనిసరన్నారు. 2050 చివరి నాటికి ఈ ప్రాంతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో సగం విలువ కలిగి ఉంటుందని, అదే ఐరోపా-ఉత్తర అమెరికా కలిపి కేవలం నాలుగో వంతు మాత్రమేనని సునాక్ చెప్పారు. అందుకే యుకే ట్రాన్స్ పసిఫిక్ ఒప్పందం, సిపిటిపిపిల్లో చేరిందని, భారత్, ఇండోనేషియాతో స్వేచ్ఛా



వాణిజ్య ఒప్పందాలను చేసుకొనే అంశాన్ని పరిశీలిస్తోందన్నారు. మా తాతలు భారత్ నుంచి తూర్పు ఆఫ్రికా మీదుగా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఇటీవల కాలంలో హాంకాంగ్, అఫ్గానిస్థాన్, ఉక్రెయిన్‌ల నుంచి పలువురికి దేశంలో స్థానం కల్పించాం. ప్రజాస్వామ్య విలువలకు రక్షణగా మన దేశంలో నిలబడుతుంది అని పేర్కొన్నారు. చైనాతో యుకే సంబంధాలపై రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో సంబంధాల విషయంలో స్వర్ణయుగం ముగిసిందని అభివర్ణించారు. అలాగని ప్రచ్ఛన్న యుద్ధ శైలిలో ఉండకూడదని, ఆధునిక ప్రపంచంలో చైనా పాత్రను తక్కువ చేయలేమని పేర్కొన్నారు. చైనా ఆందోళనకు వ్యతిరేకంగా అణచివేత వైఖరిని ఎంచుకొందన్నారు.

# లిఫ్ట్ ఇస్తే కళ్లలో కారం కొట్టి కారుతో పరార్!
## ఢిల్లీలోని నోయిడాలో విచిత్రం

**న్యూఢిల్లీ, నవంబరు29:** ఢిల్లీలో నలుగురు దుండగులు బరి తెగించారు. లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి కారునే కొట్టేశారు. అతడి కళ్లలో కారం కొట్టి, బలవంతంగా కారు ఎత్తుకుపోయారు. ఈ ఘటన నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నోయిడాలోని సెక్టార్93లో ఉండే ఓ వ్యక్తి ఢిల్లీలో పని చేస్తున్నాడు. కారులో వెళుతుండగా మధ్యలో నలుగురు వ్యక్తులు ఆపి లిఫ్ట్ అడిగారు. తాము కూడా ఢిల్లీకే వెళుతున్నామని చెప్పారు. ఛార్జీలు ఇవ్వాలన్న ఒప్పందం మేరకు వారిని ఆ వ్యక్తి కారులోకి ఎక్కించుకున్నాడు. అయితే కొద్ది దూరం వెళ్లేసరికి ఆ నలుగురు కారు యజమాని కళ్లలో కారం కొట్టేసి కారును గురుగ్రామ్, హర్యానా వైపు మళ్లించారు. మధ్యలో కారు యజమానిని బలవంతంగా కిందకు తోసి కారును ఎత్తుకు పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నోయిడా సెక్టార్ 20 పోలీస్‌స్టేషన్‌లలో సెప్టెంబరు 23న జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. ఫేజ్ 2 పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులు ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసు కున్నట్లు నోయిడా పోలీస్ ఖాన్ తెలిపారు.





# భారత్ ఎదుగుదల టెక్నాలజీతో ముడి పడి ఉంది: జై శంకర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత ఎదుగుదల దేశీయంగా టెక్నాలజీ అభివృద్ధితో ముడిపడి ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ అన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ, కార్నెగి ఇండియా సంయుక్తంగా ఢిల్లీఓ నిర్వహిస్తోన్న' ది గ్లోబల్ టెక్నాలజీ' సదస్సులో ఆయన మాట్లాడుతూ, మన శక్తిని బట్టే సామర్థ్యాలను నిర్ణయించే విభిన్నమైన ప్రపంచంలో మనం ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో డేటా ప్రాముఖ్యాన్ని వెల్లడిస్తూ బ్రిటన్ గణిత శాస్త్రవేత్త క్లైవ్ హంబీ వ్యాఖ్యలను జైశంకర్ ఉటంకించారు. 18వ శతాబ్దంలో చమురు పోషించిన పాత్రను 21వ శతాబ్దంలో డేటా పోషిస్తోందని పేర్కొన్నారు. డేటా అత్యంత విలువైన వనరుగా జైశంకర్ అభివర్ణించారు. దానిని సరైన విధంగా వెలికితీయాలన్నారు. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ ఆర్థిక విషయాలన్నది వాస్తవం. కానీ అవి రాజనీతిశాస్త్ర అంశాలు కూడా గత రెండేళ్లుగా మన డేటా ఎక్కడ ఉంటోందన్న అంశంపై భారత్ దృష్టిపెట్టింది అని వెల్లడించారు. టెక్నాలజీకి సంబంధించిన భౌగోళిక రాజకీయాంశాల్లో భారత్‌కు టెక్నాలజీ ఎవరు ఇస్తున్నారు, ఎవరు భాగస్వాములవు తున్నారు, మన మార్కెట్ ఎక్కడ ఉంది అనే అంశాలు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 215, ఒక్కరు మృతి
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,72,068

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 215 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,068కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,471 మంది కోలుకోగా 4982మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,615కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,707కి చేరగా,79,86,861 మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,118కి చేరింది.అందులో 67,52,899 మంది కోలుకున్నారు.71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,162కి చేరింది.అందులో 40,29,259మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు.

# చైనాలో మళ్లీ క్వారంటైన్ సెంటర్లు

**చైనా, నవంబరు 29:** కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడం, రోజు వారీ కేసులు 40వేలకుపైగా అటూ ఇటూగా నమోదవుతుండడంతో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు నగరాలలో క్వారెంటైన్ గదులు, ప్రత్యేక ఆసుపత్రుల నిర్మాణం చేపట్టింది. మేక్ షిఫ్ట్ పద్ధతిలో నిర్మిస్తున్న ఈ కట్టడాలను కరోనా బాధితులను క్వారెంటైన్‌లో ఉంచేందుకు ఉపయోగించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సుమారు 1.30 లక్షలకుపైగా జనాభా ఉన్న గ్వాంగ్జూ సిటీ శివార్లలో ప్రత్యేక ఆసుపత్రులను ప్రభుత్వం నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్వాంగ్జూ సిటీలో నిర్మిస్తున్న తాత్కాలిక ఆసుపత్రులు, క్వారెంటైన్ సెంటర్లలో 2.5 లక్షల మంది వైరస్ బాధితులకు ఆశ్రయం కల్పించవచ్చని ప్రభుత్వ అధికారులు



వివరించారు. ఇటీవల సిటీలో కరోనా బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోందని, కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ కేసులు ఈ సిటీలోనే 7వేల దాకా నమోదవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా రాజధాని బీజింగ్‌తో పాటు ఇతర మెగా సిటీల్లోనూ వైరస్ వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతోందని సమాచారం. వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి అమలుచేస్తున్న జీరో కొవిడ్ పాలసీతోనూ ఉపయోగం లేకపోయిందని తెలుస్తోంది. పైగా జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జనం రోడ్లపైకి వస్తున్నారు. దీని వల్ల కేసులు మరింత పెరుగుతున్నాయని, బాధితులలో లక్షణాలు కనిపించట్లేదని అధికారులు చెబుతున్నారు.

# కులాల కుమ్ములాటలో గాద్వి ఎదురీత
# ఖంబాలియా స్థానంలో ముక్కోణపుపోటీ

**ఖంబాలియా(గుజరాత్), నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ఇపుడు అందరి ఫోకస్ ఆప్ సిఎం అభ్యర్థిపైనే పడింది. ఇసుగాన్ గాద్విపోటీచేస్తున్న ఖంబాలియా స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రస్తుత సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే విక్రమ్ మాదమ్, బిజెపి ములుభాయ్ బేరాతో ఆయన గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ప్రముఖ గుజరాతీ యాంకర్‌గాపేరుపొందిన గాద్వి ఆప్‌లోచేరకముందు నిరుద్యోగులు, ఉపాధికల్పన, గ్రామీణ సమస్యలపైనే ఎక్కువ కృషిచేసారు. సామాజిక సమీకరణాలపరంగా కూడా ఆయనకు గట్టిపోటీ ఎదురవుతోంది. మాదమ్ రాజకీయాలోట్ల సీనియర్ మాజీ లోక్‌సభ ఎంపి కూడా. అలాగే బేరా కూడా రాష్ట్ర మాజీ మంత్రిగాపనిచేసారు. వీరు ఆహిర్ కులానికి చెందినవారు. నియోజకవర్గంలోముస్లిం ఓట్లు కూడా గణనీయంగా ఉన్న ప్రాంతంలో ఆహిర్ ఓటర్లు కూడా ఎక్కువసంఖ్యలోనే ఉన్నారు. ఇక్క అభ్యర్థి విజయంపై కులప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఆప్ అభ్యర్థి గాద్వి కులస్తులు ఇక్కడ తక్కువగానే ఉన్నారు. అందువల్లనే ఆయనకు కొంత సవాల్ అనే చెప్పాలి. ముస్లిం ఓటర్లు సహజంగానే కాంగ్రెస్‌వైపు ఎక్కువమందిపనిచేస్తారు. అయితే గాద్వి తానొకర రైతు బిడ్డనని, ప్రతి ఒక్కరి సంక్షేమంకోసం పనిచేస్తానని, కేవలం కులస్తులకోసం పనిచేయనని అందరి సంక్షేమం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. ఆప్ నేత ఢిల్లీ సిఎం



అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ రికార్డుస్థాయిలో గాద్విగెలుస్తారని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బిజెపిలు మాత్రం పోటీ మా రెండుపార్టీలమధ్యనే ఉంటుందని, ఆప్ మూడోస్థానంలో ఉంటుందని జోస్యం చెపుతున్నారు. అయితే ఆప్ సభ్యులుమాత్రం మాపార్టీ ప్రవేశంతో రెండుపార్టీలు వణికిపోతున్నాయని చెపుతున్నారు. బిజెపి ఈ స2ఈటును 2007, 2012ల్లోకూడా గెలిచింది. 2014లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత 2017లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. కంభాలియా దేవభూమి ద్వారక జిల్లాపరిధిలో ఉంటుంది. సౌరాష్ట్రప్రాంతంలోనికే వస్తుంది. రెండోదశ ఎన్నికల్లో ఈ సీటు పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుంది.

# యూరప్‌లో 33 టన్నుల కొకైన్ పట్టివేత
## 6 దేశాల్లో 49 మంది అరెస్ట్

**దిహేగ్, నవంబర్ 29:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఐరోపా పోలీసులు ఉక్కుపాదం మోపారు. యూరప్ దేశాల్లో మూడింట ఒకవంతు కొకైన్ వ్యాపారం నిర్వహించే ఓ భారీ మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను ఛేదించారు. దీనికి సంబంధించి దుబాయ్‌తోపాటు వివిధ దేశాల్లో 49మందిని అరెస్ట్ చేశామని యూరోపోల్ వెల్లడించింది. ఆపరేషన్ డిజర్ట్ లైట్ పేరుతో నవంబర్ 8 నుంచి 19వరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో దాదాపు 33 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. ప్రపంచ మార్కెట్‌లో దీని విలువ వేలకోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.. యూరప్‌లో కొన్ని డ్రగ్స్ ముఠాలు కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడ్డాయి. ఈ ముఠాల కనుసన్నల్లో యూరప్‌లోకి పెద్దమొత్తంలో కొకైన్ దిగుమతి అవుతోంది. ఈ ఆపరేషన్‌లో దుబాయ్‌లో నెదర్లాండ్స్, స్పెయిన్,ఫ్రాన్స్‌కు చెందిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు.





మరోవైపు స్పెయిన్‌లో 13మంది, ఫ్రాన్స్‌లో ఆరుగురు, బెల్జియంలో 10మంది, నెదర్లాండ్స్‌లో 14మందిని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి సుమారు 33 టన్నుల డ్రగ్స్ జప్తు చేసినట్లు యూరోపోల్ పేర్కొంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఓ అనుమానితుడిది ఈ నెట్‌వర్క్‌లో కీలకపాత్రగా భావిస్తున్నామని యూరోపోల్ తెలిపింది. ఆ నిందితుడు 2020,2021ల్లో వేల కిలోల కొకైన్‌ను తమ దేశంలోకి అక్రమంగా రవాణా చేశాడని నెదర్లాండ్స్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా కోసం ఈ ముఠాలు తీవ్ర నేరాలకు పాల్పడ్డాయని వారు తెలిపారు. దక్షిణ అమెరికా నుంచి బెల్జియంలోని యాంట్‌వెర్ప్, నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్ ఓడరేవుల ద్వారా వ్యాపారం సాగుతోందని పేర్కొన్నారు.

# శివసేన పార్టీ చీలిక వర్గాల వివాదంపై వచ్చే నెల 12న వాదనలు వింటాం: ఇసిఐ

**ముంబై, నవంబరు 29:** మహారాష్ట్రలోని రెండు శివసేన పార్టీకి చెందిన చీలిక వర్గాల వివాదంపై వాదనలు వినడానికి వచ్చే నెల 12వ తేదీని నిర్ణయించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం పేర్కొన్నది. శివసేన పార్టీలోని రెండు చీలక వర్గాల వారు పార్టీ పేరు, ఎన్నికల చిహ్నామైన విల్లు, బాణం గుర్తు తమదంటే తమదని వాదులాడుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. అయితే శివసేన పార్టీకి చెందిన రెండు వర్గాల వారిని నవంబరు 23వ తేదీకల్లా వారి వారి వాదనలకు బలపరిచే వివరాలు, డాక్యులమెంట్లను సమర్పించాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 8న, ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ రెండు చీలిక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి అవకాశం ఇస్తూ వచ్చే నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఇంకేమైన డాక్యుమెంట్లు ఉంటే సమర్పించడానికి అనుమతి ఇచ్చింది.



# ఉజ్జయినికి బయలుదేరిన రాహుల్ జోడోయాత్ర

**సాన్వేర్(ఎంపి), నవంబరు 29:** రెండురోజుల విరామంతర్వాత భారత్‌జోడో యాత్రను ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఇండోర్‌జిల్లాలోని సాన్వేర్ పట్టణం నుంచి ఉజ్జయినికి ప్రారం భించారు. రాహుల్‌తోపాటు ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేంచంద్ గుడ్డు, మాజీ రాష్ట్ర మంత్రి కమలేశ్వర్‌పటేల్‌లు కూడా రాహుల్ వెంట జోడోయాత్రలో పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటలకే సాన్వేర్ పట్టణంనుంచి పాద యాత్రను ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రతినిదులు నూరిఖాన్, అర్జనా జైస్వా ల్‌లు కూడా గాంధీతో జతకలిసారు. పాద యాత్రలో ఆయనతో పార్టీపరమైన చర్చలు జరి పారు. ఉదయం పది గంటలకు అల్పాహారం కోసం నినోరా గ్రామంలో కొద్దిసేపు ఆగింది. నినోరా సమీపంలోని జైన్ ఆధ్మాతిక ప్రాంగ ణాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం ఉజ్జయినిలో బహిరంగసభలో పాల్గొంటారు. మాల్వానిమార్ ప్రాంతంలో మొత్తం 380 కిలోమీటర్లు జోడోయాత్ర కొనసాగుతుంది. మధ్యప్రదేశ్‌లోనే మొత్తం 12 రోజులు కొనసాగుతుంది. అనంతరం వచ్చేనెల 4న రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది.

మహారాష్ట్ర నుంచి ఈనెల 23వ తేదీ గాంధీ కొనసాగిస్తున్న జోడోయాత్ర బుర్హాంపూర్ జిల్లాలోకి ప్రవేశించింది.

# చైనాలో ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రసారాల పైనా ఆంక్షలు!

**బీజింగ్, నవంబర్ 29 :** చైనాలో కరోనా కేసుల నియంత్రణ కోసం ఆ దేశ ప్రభుత్వం ఆంక్షల్ని మరింత కఠినం చేస్తోంది. ఖతార్ వేదికగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రసారాలపైనా ఆంక్షలు విధించింది. అందులో భాగంగా మాస్క్ ధరించని ప్రేక్షకుల ముఖాలను ప్రసారాల్లో దగ్గరగా చూపించొద్దని చైనాలోని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను ఆదేశించింది. ఆదివారం జరిగిన జపాన్..కోస్టారికా మ్యాచ్‌కు సంబంధించి మాస్క్ లేకుండా గ్యాలరీలో కేరింతలు కొడుతున్న ప్రేక్షకుల వీడియోలను చూపించకుండా..ఆటగాళ్లు, స్టేడియంలోని అధికారుల దృశ్యాలను మాత్రమే సిసిటివి స్పోర్ట్స్ ప్రసారం చేసింది. చైనా సోషల్ మీడియా



యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారమైన మ్యాచ్‌కీ..టివి ఛానళ్లలో ప్రసారమైన మ్యాచ్‌కీ మధ్య వ్యత్యాసం ఉండటాన్ని పలువురు యూజర్లు సోషల్ మీడియాలో పోల్చి చూపారు. ఇటీవల చైనాలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ఆ దేశ ప్రభుత్వం తమ జీరో కొవిడ్ విధానంలో భాగంగా కఠిన ఆంక్షల్ని అమలు చేస్తోంది. లాక్‌డౌన్, క్వారంటైన్ నిబంధనల్ని తిరిగి అమలులోకి తెచ్చింది.

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్ తాలిబన్ టిటిపి

**ఇస్లామాబాద్,నవంబర్ 29 :** పాకిస్థాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమిస్తున్నట్లు నిషేధిత తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్(టిటిపి) ప్రకటించింది. దేశ వ్యాప్తంగా (పాకిస్థాన్‌లో) దాడులకు పాల్పడా లంటూ తమ ఫైటర్లను ఆ సంస్థ ఆదేశించింది. పాకిస్థాన్ సైన్యం తమ దేశంలోని ముజాహిదీన్లకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినందున టిటిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. సాయుధ పోరాటం ద్వారా పాక్‌లో అధికారంలోకి రావాలని టిటిపి ప్రయత్నిస్తోంది. వరుస దాడులతో పాక్ ప్రభుత్వానికి కునుకులేకుండా చేస్తోంది. ఈ ఏడాది జూన్‌లో పాక్ ప్రభుత్వంతో టిటిపి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. అయితే, ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ ఇరుపక్షాలు పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టిటిపి ప్రకటన రావడం గమనార్హం. టిటిపి అనేది పలు ఇస్లామిక్ సాయుధ మిలిటెంట్ సంస్థల కూటమి. దీనిని పాకిస్థాన్ తాలిబన్ సంస్థగా అభివర్ణిస్తారు. పాక్ సైన్యానికి వ్యతిరేకంగా 2007లో బైతుల్లా మెహసూద్ దీనిని స్థాపించాడు. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్లది, టిటిపిది ఒకటే భావజాలం. టిటిపికి అల్‌ఖైదాతోనూ సంబంధాలున్నాయి. టిటిపి ఉగ్రవాదులు అఫ్ఘాన్ సరిహద్దుల్లో ఆశ్రయం పొందుతూ పాక్‌లో కార్యకలాపాలు నిర్వహి స్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ పాక్‌లో పదుల సంఖ్యలో హింసాత్మక ఘటనలకు పాల్పడి వందలమందిని బలితీసుకుంది. ముఖ్యంగా పాక్ సైనిక శిబిరాలు, చెక్‌పోస్టులపై టిటిపి మెరుపు దాడులు చేసి పెద్దసంఖ్యలో సైనికులను హతమార్చింది.

# ప్రపంచంలో 64.67 కోట్ల వైరస్ కేసులు
## 66.38 లక్షలమంది మృతులు

**జెనీవా, నవంబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విస్తరిస్తూనే ఉంది. అగ్రరాజ్యాలకంటే చిన్న దేశాల్లోనే ఈ వైరస్ వ్యాప్తి కలవరం కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 64.67 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.38 లక్షలమందిచనిపోయారు. మరో 36,370 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.49 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7607 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికి కరోనాసోకి 15.64 లక్షలమందిచనిపోయారు. మరో 8065 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.89 కోట్లమందికివైరస్ సోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు. మరో 9545 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.50 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులురన్నారు.

# స్టేట్ బ్యాంక్ సిబ్బంది చేతివాటం

## కస్టమర్ ఖాతా నుండి రూ.42 లక్షలు విత్‌డ్రా

**తాడేపల్లిగూడెం,నవంబర్29,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిలా తాడేపల్లిగూడెం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) బ్రాంచిలో ఇద్దరు ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి ఒక ఖాతాదారుడు ఖాతా నుంచి రూ.42 లక్షలు అక్రమంగా కాజేశారు. దీనికి సంబంధించి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. తాడేపల్లిగూడెం



అ రెస్టయిన బ్యాంకు ఉద్యోగులు

టౌన్ పోలీస్ సర్కిల్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో భీమవరం డిఎస్పీ బండారు శ్రీనాథ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణం సుబ్బారావుపేటకు చెందిన యెలిశెట్టి నరసింహారావుకు అతని చెల్లితో కలిపి ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచిలో బ్యాంకు ఖాతా ఉంది. ఈ ఖాతాలో సుమారు రూ.43 లక్షలు వరకు నగదు ఉండేది. అయితే ఖాతాదారుడు ధ్యానం చేసుకునేందుకు గాను పుట్టపర్తి సాయిబాబా సన్నిధికి వెళ్లారు. ఈ ఏడాది (2022) ఫిబ్రవరిలో తిరిగి వచ్చి బ్యాంకుకు వెళ్లి ఖాతాలో చూసుకోగా రూ.43 లక్షలకు గాను రూ.42 లక్షలు లేకపోవడాన్ని గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆ ఖాతాకు ఎటువంటి ఫోన్ నెంబరు లింకు గాని, ఎ.టి.ఎం. గాని లేదని గుర్తించారు. ఇది గమనించిన బ్యాంకు ఉద్యోగులు రాయచోటి జిల్లా గాలివీడు ఎస్.బి.ఐ. బ్రాంచిలో పరిచయం ఉన్న అప్పలరాజు, పవన్‌కుమార్ అనే అసిస్టెంట్ మేనేజర్ పూసపాటి వెంకట నవీన్‌కుమార్ అనే క్లర్క్ సహాయంతో ఆ ఖాతాకు దుండగులు చెప్పిన ఫోన్ నంబర్ ను అనధికారికంగా, బ్యాంకు నియమావళిని ఉల్లంఘించి ఖాతాకు లింక్ చేశారు. అనంతరం ఆ ఫోన్ నెంబర్ సహాయంతో 27-యుపిఐ ట్రాన్సాక్షన్ ద్వారా నగదును వివిధ రాష్ట్రాలలో దుండగులు పరిచయస్తులైన వారి ఖాతాలకు బదిలీ చేసి నగదును కాజేసినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. బ్యాంకు ఉద్యోగులు ప్రమేయంతోనే ఈ నగదు కాజేసినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని బ్యాంకు యాజమాన్యానికి తెలియజేసి ఆర్‌బిఐ నియమ,నిబంధనల మేరకు ఫిర్యాదుదారుడికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని బ్యాంకు యాజమాన్యంతో పోలీసులు సంప్రదింపులు జరిపారు.

దీంతో కాజేసిన రూ.42 లక్షలు మొత్తాన్ని తిరిగి చెల్లించారు. ఈ కేసులు నిందితులు కోసం పోలీసులు హర్యానా, ఢిల్లీ, అస్సాం రాష్ట్రాలలో విచారించి వారి వివరాలను సేకరించారు. ఈ కేసులు ప్రధాన నిందితులైన బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, క్లర్క్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని నిందితులను అరెస్టు చేసిన తాడేపల్లిగూడెం పట్టణ సి.ఐ. నాగరాజును, ఎస్ఐలు గరగ జ్యోతి ప్రసాద్, బోనగిరి రాజు లను, సిబ్బందిని డిఎస్పీ బండారు శ్రీనాథ్ అభినందించారు.



సీమ జిల్లాలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జిఎం ఎకె జైన్

# సీమ జిల్లాలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు

## పలు చోట్ల ప్రశంసలు - మరికొన్ని చోట్ల అక్షింతలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తన వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుంతకల్లు రైల్వే సుడిగాలి పర్యటన చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో పలు చోట్ల ప్రశంసలు, మరికొన్ని చోట్ల అక్షింతలతో మొత్తం మీద జీఎం పర్యటన మిశ్రమంగా కొనసాగింది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆయా విభాగాల జోనల్ ప్రిన్సిపల్ ఉన్నతాధికారులైన శ్రీనివాసరెడ్డి, పిడి మిశ్రా, అమిత్‌గోయెల్, ధనుంజయులు, జి.జాన్‌ప్రసాద్, నీరజ్ అగర్వాల్, ఎ.వెంకట్‌రెడ్డి, ద్వివేది, రవీంద్రనాథ్‌రెడ్డి, డా.డి.రామారావు, రాజీవ్ కిషోర్, సిన్హా, రాజారాం, అమరేంద్ర, గుంతకల్లు డిఆర్ఎం కె.వెంకటరమణారెడ్డిలతో కలిసి గుత్తిలో కొత్తగా నిర్మించిన బైపాస్ రైల్వే లైన్ రైళ్ల రాకపోకల వివరాలను, రైలు మార్గం సామర్థ్యాన్ని, ఎల్‌సి గేట్ సెంటర్ 179ను, ట్రాక్షన్ సబ్ స్టేషన్‌లను తనిఖీలు నిర్వహించారు. జూటూరు-కోమలీల మధ్య పెన్నార్ వంతెనను, తాడిపత్రి రైల్వే కాలనిని, కొండాపురం వాటరింగ్ పాయింట్లను, కొండాపురం-ముద్దనూరు-ఎర్రగుంట్లల మధ్య 39.46 కిలోమీటర్లను వేగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎర్రగుంట్ల యార్డులో గూడ్స్ రైళ్ల నిర్వహనను, కొత్తగా నిర్మించిన రన్నింగ్ రూమ్, ఆర్‌పిఎఫ్ బ్యారెక్స్, పార్కును ప్రారంభించారు. కడపలో రైల్వే స్టేషన్, ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు చేశారు. కడప-పుల్లంపేట-అనంతరాజు పేట మధ్య 24 కిలోమీటర్ల మేర వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కోడూరు రైల్వే స్టేషన్, యార్డు, రేణిగుంటలో సి అండ్ డబ్ల్యూ డిపో, క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూంలలో తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, తులసీరాం, జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, సుదర్శనరెడ్డి, గంగరాజు, పుష్పరాజ్, మురళీ కృష్ణ, శివప్రసాద్ ప్రొటోకాల్ అధికారి మురళీధర, ఆయా విభాగాల సంబంధిత అధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిన్న రాకెట్.. నేడు లాంచ్‌ప్యాడ్



## అంతరిక్ష రంగంలో మరో మైలురాయి

**శ్రీహారికోట (తడ), నవంబర్ 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు రంగానికి పెద్దపీట వేస్తోందనడానికి మరో ఘనకార్యం మొదలైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ స్టార్టప్ వారు మన శ్రీహారికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో తొలి ప్రైవేటు రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం చెన్నైకి చెందిన స్టార్టప్ అగ్నికుల్ వారు ఏకంగా షార్‌లో తమ సొంత లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ చిన్న లాంచ్‌ప్యాడ్ నుంచి డిసెంబర్‌లో అగ్నికుల్‌కు చెందిన రాకెట్ నింగికి ఎగరనుంది. ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా రంగ అంకుర సంస్థలలో అగ్నికుల్ కాస్మోస్ కూడా ముఖ్యమైనది. షార్ నుంచి అగ్నిబాణ్ పేరుతో సొంతంగా ప్రయోగ వేదికను వీరు నిర్మించుకున్నారు. దీనితో పాటు మినీ మిషన్ కంట్రోల్ సెంటర్ కూడా ఈ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైంది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వీటిని ప్రారంభించి అగ్నికుల్ ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి రాకెట్‌ను తెలంగాణకు చెందిన స్కైరూట్ తయారు చేయగా, మొట్టమొదటి లాంచ్‌ప్యాడ్‌ను తమిళనాడుకు చెందిన అగ్నికుల్ నిర్మించుకుంది. భారతదేశం మొట్టమొదటిసారి ఒక ప్రైవేటు వారి లాంచ్‌ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి రాకెట్లను పంపడం డిసెంబర్‌లో మొదలుకానుంది. మొన్నటి స్కైరూట్ వారి రాకెట్ శ్రీహారికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇప్పుడు అగ్నికుల్ వారి రాకెట్ వారి సొంత లాంచ్ ప్యాడ్ నుంచి ఎగరనుంది. అయితే ఈ రెండు రాకెట్ల ప్రయోగాల సమయంలో ఇస్రోకు చెందిన రాడార్లు, టెలిమెట్రి, టెలికమాండ్ వంటి సాంకేతిక సహాయం అందిస్తున్నాయి. అగ్నికుల్ వ్యవస్థాపకుడు శ్రీనాథ్ రవిచంద్రన్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అగ్నికుల్ రాకెట్ అగ్నిబాణ్ 100 కిలోల బరువు ఉన్న ఉపకరణాలను 700 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తోంది. 2017లో శ్రీనాథ్ రవిచంద్రన్, ఎస్‌విఎం మొయిన్, ప్రొఫెసర్ ఎస్ఆర్ చక్రవర్తి, అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ అంకుర సంస్థను స్థాపించారు. ఇన్‌స్పేస్‌తో డిసెంబర్ 2020లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇస్రో ఆధ్వర్యాన సొంత రాకెట్లు, సొంత లాంచ్‌ప్యాడ్‌ను అగ్నికుల్ నిర్మించుకుంది.

# విశాఖ నుంచి శబరిమలకి ప్రత్యేక రైళ్లు

## 4 విశాఖ, 5 కొల్లం నుంచి ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త** కరళ రాష్ట్రం శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకరార్యర్థం రైల్వే శాఖ, విశాఖపట్నం నుంచి రాష్ట్రం మీదుగా కొల్లం విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 08567 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12 :55 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08568 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కొల్లం నుంచి డిసెంబర్ 05, 12, 19, 26 జనవరి 02, 09, 16 తేదీల్లో ప్రతి సోమవారం రాత్రి 8:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, విశాఖపట్నంకు మంగళవారం రాత్రి 11:50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గం మధ్యలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి జోలారుపేట, సేలం ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి తిరువళ్ళ, చెంగనూరు, మవెలికెర, కన్యాకుల, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

# ప్రధానమంత్రి యశస్వి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు



చైతన్యరామ్, భీమాల సిరిల్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ద్వారా కేంద్ర సామా జిక న్యాయం, సాధికారత మం త్రిత్వశాఖ వారు దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డ్ స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(పీఎం య శస్వి) ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీచైతన్య స్కూల్ సఖినేటిపల్లి బ్రాంచ్ నుంచి భీమాల సిరిల్(ఈడబ్ల్యూఎస్ కేటగిరి) మరియు శ్రీచైతన్య స్కూల్ రాజ మండ్రి ఐపీఎల్ బ్రాంచ్ నుంచి ఎ చైతన్యరామ్(ఓబీసీ కేటగిరి) స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరి ద్దరికి ఒక్కొక్కరికి సంవత్స రానికి రూ. 1,25,000 స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యా ర్థులకు శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, పటిష్టమైన అకడ మిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్, అంకిత భావంకారణమన్నారు.



# వైఎస్సార్సీ రాయలసీమకు ద్రోహం చేస్తోంది: సీమ టిడిపి నేతలు


**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం రాయలసీమకు ద్రోహం చేస్తుందని రాయలసీమ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటళ్ళలో మంగళవారం సీమ జిల్లాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో నేతలు వైకాపా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేశారు. ప్రభుత్వం రాయలసీమకు ఏం చేసిందంటూ ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం 10,740 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 2,700 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కృష్ణా, రివర్ బోర్డు ప్రధాన కార్యాలయంను రాయలసీమ వాసుల గొంతు నొక్కి కర్నూల్‌కు బదులు విశాఖపట్నంలో పెట్టడం వైకాపా ప్రభుత్వానికి రాయలసీమపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర, సీమ, జిల్లాల ప్రధాన నేతలు కాల్వ శ్రీనివాసులు, కోట సూర్య ప్రకాష్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వరులు, బీసీ జనార్ధన్‌రెడ్డి, పనబాక లక్ష్మి, బొజ్జల సుధీర్‌రెడ్డి, సుగుణమ్మ, నరసింహయాదవ్, దోమలపాటి రమేష్, రెడ్డివారి గురువారెడ్డి, సూరా సుధాకర్‌రెడ్డి, హేమలత, ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి, సప్తగిరి ప్రసాద్, శ్రీధర్‌వర్మ, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, మహబూబ్ బాషా, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, కొరియర్ రవి, అడ్వకేట్ ఉదయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :**ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని హైవే ఫుడ్‌ప్లాజా వద్ద మంగళవారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరించారు. వత్సవాయి మండలంలోని మక్కపేట, గోపినేని పాలెం, మంగొల్లు గ్రామాల్లో నిర్వహిస్తున్న సెమీక్రిస్మస్ వేడుకలను విజయవంతం చెయ్యాలని ఈసందర్భంగా విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఫాస్టర్ జోసెఫ్, వత్సవాయి మండల



గౌరవాధ్యక్షులు ఫాస్టర్ యేసుదయ, మేకల ఆనంద్‌కుమార్, క్రైస్తవ మైనార్టీ నాయకులు ఎం సురేష్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ యంగ్రాతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# డిసెంబర్ 2నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..

## జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రివర్స్ పాలన,ప్రజలు ఎదుర్కొం టున్న బాధలు,సమస్యలు,విధ్వంసాలపై తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? పేరిట కార్యక్రమం తలపెట్టింది.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో ప్రారంభిస్తారు.వివిధ వర్గాల ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు తెలుసు కోవడం,ప్రజలతో చర్చించడం,ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలతో కార్యక్రమం సాగనుంది.ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మూడు రోజుల పాటు మూడు జిల్లాల్లో రోడ్‌షోలు, సభల్లో పాల్గొననునున్నారు.మొదటి రోజు దెందులూరు, చింతలపూడి, రెండోరోజు పోల వరం, కొవ్వూరు, మూడో రోజు నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించనున్నారు. డిసెంబర్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,అసెంబ్లీ,పార్లమెంట్ ఇన్‌చార్జీలు,నాయకులు ఈ కార్యక్రమాన్ని తమ తమ నియోజకవర్గాల్లో మొదలు పెడతారని నారా చంద్రబాబు పిలుపునిచ్చారు.

# సుప్రీం కోర్టు తీర్పు శ్రీభాగ్ ఒడంబడికకి స్ఫూర్తి - అనంతలో భారీ ప్రదర్శన

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో** మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు శ్రీభాగ్ ఒప్పంద స్ఫూర్తిని కలగజేసిందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, సుప్రీం కోర్టు వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రాంతాలను ఏక కాలంలో అభివృద్ధి చేయాలని కోరుతూ, శ్రీభాగ్ ఒప్పంద భాగస్వాములైన అనంతపురం వాసులు కీర్తిశేషులు కల్లూరు సుబ్బారావు విగ్రహం నుంచి, పప్పూరు రామాచార్యుల విగ్రహం వరకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై ఇది వరకే మాజీ హైకోర్టు న్యాయమూర్తులైన చంద్ర, శాసన వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రమైన జోక్యంచేసుకుందని, ఇది న్యాయవ్యవస్థకు మంచిది కాదని, న్యాయవ్యవస్థ తన పరిధులు దాటినట్లేననిచెప్పడం, ఆనాడే కలకలం రేపిందాన్నరు. అయినా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. సుప్రీం కోర్టు న్నిటి రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తమ పరిధిని దాటి, రాజధానిని నిర్మిండానికి కాల పరిమితులు విధించే అధికారం ఎవరిచ్చారని, మీరేమన్నా ప్లానర్సా..? ఇంజినీర్లా..? అని ప్రశ్నించడాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తీర ఉప చెప్పిన ఆ నాటి జడ్జిలు ఆత్మవలోకము చేసుకోవాలని, ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు ఏకకాలంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, కార్యదర్శి హనుమన్న, సభ్యులు వెంకటసుబ్బయ్య, కెపి.కుమార్, అశ్వర్థనారాయణ, శ్రీదేవి, రాజేశ్వరి, అనిల్‌కుమార్ గౌడ్, భాస్కర్, గంగప్ప, రెడ్డప్ప, రమేష్, నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కల్లూరు సుబ్బారావు విగ్రహానికి మానవ హక్కుల భాషా పూలమాలలు వేసి ప్రదర్శనను ప్రారంభించారు. పప్పూరు రామాచార్యులు విగ్రహానికి వెంకట సుబ్బయ్య, పూలమాలలు వేసి ప్రదర్శన కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.




# సర్పంచులపై బుసకొడుతున్న వైఎస్సార్సీ పతనం తప్పదు: లోకేష్


**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** పంచాయితీల విధులు,నిధులు మింగేసిన సర్కారు తీరుపై శాంతియుతంగా సర్పంచులు నిరసన తెలిపే కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో భగ్నం చేయడం జగన్‌రెడ్డి సర్కారు నియంతృత్వ తీరుకి అద్దం పడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తంచేశారు.తిరుపతిలో ప్రారంభించిన "గ్రామాల అభివృద్ధికై సర్పంచుల సమర శంఖారావం" కార్యక్రమానికి హాజరు కాకుండా చాలామంది సర్పంచులను ఎక్కడకక్కడే నిర్బంధించారని మరికొందర్ని అరెస్టు చేశారని,తిరుపతిలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్,ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ఇతర నేతలను అరెస్టు చేయడాన్ని లోకేష్ ఖండించారు.ఏపి



సర్కారు ఖజానాకి మళ్లించిన రూ.8660కోట్ల ఆర్థిక సంఘం నిధులు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమచేయాలని,గ్రామ సచివాలయాలను సర్పంచుల ఆధ్వర్యంలోనికి తీసుకురావాలని,సర్పంచులు ఏంపిటీసీలకు రూ.15వేలు,ఎంపిపీలు-జెడ్పిటీసీలకు రూ.30000లు గౌరవవేతనం ఇవ్వాలని,నరేగా నిధులు కూడా గతంలో మాదిరి సర్పంచులకు ఇవ్వాలని,పాత పద్దతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లు సాధనకి తలపెట్టిన సర్పంచుల శంఖారావాన్ని ఉక్కుపాదంతో అణిచివేసిన సర్కారు పతనం తప్పదని హెచ్చరించారు.నిధులు,హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర్పంచ్‌ల సంఘం,పంచాయతీ చాంబర్ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.

# శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రమ్మాణ్య స్వామి కళ్యాణం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మార్గశిర మాసం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మంగళవారం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణ్యం వేదపండితుల మంత్రోచారణలు, మంగళవాయిద్యముల నడుమ నిర్వహించడమైనది. అలాగే నిత్య పూజాధికాలైన రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



# గ్రామంలో కెమికల్ కాలుష్యం - ఆందోళనలో ప్రజానీకం

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** కెమికల్ కర్మాగారాల కారణంగా, నిబంధనలు పాటించకుండా వాయు, జల కాలుష్యాలకు కారణమవుతున్న కర్మాగారాలపై యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకుంటారా ? లేక గ్రామాన్ని ఖాళీచేసి వెళ్ళమంటారా అంటూ గ్రామీణ ప్రజానీకం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మంగళవారం పదుల సంఖ్యలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట నివాశితులు సిఎం, పిఎస్, జిల్లా కలెక్టర్ డిల్లీరావు, తదితర సంబంధిత ఉన్నతాధికారులతోపాటుకు విజ్ఞప్తిచేశారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ పంచాయితీ పరిధిలో రామచంద్రునిపేట గ్రామానికి పోవు మార్గంలో గ్రామానికి 1.5 కి.మీటర్ల దూరంలో, గ్రామ హైస్కూలుకు అర కిలోమీటర్ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఎన్విరోసొల్యూషన్స్ కంపెనీ వలన కాలుష్యాన్ని భరించలేక పోతున్నామని ప్రజలు వినతిపత్రంలో పేర్కొన్నారు. పనికి రాని వ్యర్ధ పదార్థాలను తీసుకువచ్చి వాటిని బాగామండించి రసాయాలు తయారుచేస్తున్నారని, ఈప్రక్రియలో విషవాయువులు వెలువడుతున్నాయని వివరించారు. వ్యర్థాలను భూమిలోకి వదులు తుండటం వలన



భూగర్భ జలాలు రంగు, వాసన మారిపోయి కనీసం మొక్కలకు పోసేందుకు కూడా ఉపయోగపడని విధంగా బోరుపంపుల నుండి కెమికల్‌తో కూడిన నీరు వస్తుందని వివరించారు. ఇటీవల విషవాయువుల కారణంగా హైస్కూలు బాలలు కళ్ళు తిరిగి పడిపోవటం, వాంతలు చేసుకోవటంతో తీవ్ర అస్వస్థతతకు లోనై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాల్సివచ్చిందని గుర్తుచేశారు. తాము ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా మా ఆరోగ్యం గురించి పట్టించుకునేవారు లేకపోయారని, సరైన అనుమతులు కూడా లేకుండా కర్మాగారం నడుపుతున్నారని ఆరోపించారు.

# సొంత స్థలంలో ఇళ్లు నిర్మించుకునే వారికి 3 లక్షలు

- పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య సర్కార్ లక్ష్యం
- రాజన్న సిరిసిల్ల జిల్లాను ముందువరుసలో నిలుపుతా
- మంత్రి కల్వకుంట్ల తారకరామరావు


మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** త్వరలో సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునే వారికి 3 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు వెల్లడించారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వచ్చే సంక్రాంతిలోగా ప్రజాప్రతినిధుల బాగస్వామ్యంతో ఇండ్లు లేని నిరుపేదల లెక్కను తేల్చి అందిస్తే సొంత జాగాలో ఇండ్లను నిర్మించుకునేందుకు మూడు లక్షల రూపాయలను మంజూరు చేస్తామని తెలిపారు. ప్రభుత్వం చెప్పిన విదంగా ఎక్కడ జాగా ఉంటే అక్కడ ఇండ్లు నిర్మించుకునే పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగాన్ని బలోపేతం చేసే దిశగా అనేక కార్యక్రమాలను తీసుకుంటుందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించాలనే లక్ష్యంగా మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు 200 గురుకులాలు మాత్రమే ఉండగా ప్రస్తుతం 1000 గురుకులాలు ఏర్పాటయ్యాయని వీటిని ఏర్పాటు చేసిన ఘణత రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సిఎం ఆశీస్సులతో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎడ్యుకేషన్ హబ్‌గా మారిందన్నారు. జిల్లాలో మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ కళాశాల, నర్సింగ్ కళాశాల, నర్సింగ్ కళాశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి కెటిఆర్ వివరించారు. మన ఊరు మన బడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, జిల్లాలో మొత్తం 516 ప్రభుత్వ పాఠశాలలుండగా మొదటి విడగ 20 కోట్ల 38 లక్షలతో 172 పాఠశాలల్లో ఎలక్ట్రికల్, టాయిలెట్స్, అదనపు తరగతి గదులు తదితర పనులను చేపట్టమన్నారు. తెలంగాణ రాష్ట్రం సాదించుకున్న తరువాత జిల్లాలో ఎక్కడ లేని విదంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. తెలంగాణలోని మిగతా జిల్లాల కంటే దీటుగా రాజన్న సిరిసిల్ల జిల్లాను అభివృద్ధి చేస్తానని మంత్రి తెలిపారు. జిల్లాలలోని ప్రగతిని ప్రజలకు వివరించేందుకు ప్రత్యేకంగా నివేదికలను జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలో సిద్దం చేసి రాబోయే మాసాంతంలోగా విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమ రంగాలలో సాదించిన ప్రగతిని తెలియజేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# మల్కాపురం రోడ్డుపై యువకుని అనుమానాస్పద మృతి

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట మండలంలోని మల్కాపురం రోడ్డుపై ఒక యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. జగ్గయ్యపేటలోని ఒక మాల్‌లో పనిచేస్తున్న యువకుడు రాత్రి విధులు ముగించుకుని స్కూటీపై స్వగ్రామం మల్కాపురం వెళ్తుండగా రోడ్డుపై ప్రమాదం జరిగి తలకు బలమైన గాయం కావటంతో రోడ్డుపై పడిపోయి అధికరక్తస్రావంతో మృతిచెందినట్లు తెల్లారి ఆరోడ్డుపై ప్రయాణిస్తున్న వారు గుర్తించి పోలీసులకు సమాచారం చేరవేశారు. చిల్లకల్లు పోలీసులు సిఆర్‌పిసి సెక్షన్ 174 ప్రకారం కేసు నమోదుచేసి దర్యాప్తు జరుపుతున్నారు. పేకాడేవారిని కాదు పేకాట శిబిరాలు నిర్వహించేవారిపై చర్యలు తీసుకోవాలి : బొల్లా రామకృష్ణ ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో పేకాడేవారినే కాదు పేకాట శిబిరాలు నిర్వహించేవారిపై కూడా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి బొల్లా రామకృష్ణ డిమాండ్‌చేశారు. జగ్గయ్యపేట ప్రాంతంలో నకిలీ మద్యం, డ్రగ్స్, గంజాయిలకు యువత ఆకర్షితులవుతున్నట్లు, పేకాట వంటి చెడు వ్యసనాలకు బానిసలుగా మారుతున్నట్లు మీడియా కోడైకూస్తోందని ఆయన మంగళవారం విలేకరులకు తెలిపారు. పేకాట శిబిరాలను నిర్వహిస్తున్న కింగ్‌లపై కూడా నిర్మొహమాటంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటేనే ఈఝాఢ్యం రూపుమాసిపోతుందని అభిప్రాయపడ్డారు.

# చలి గుప్పిట తెలంగాణ

### కొమురంభీంలో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతున్నది. కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సాధారణం కంటే తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో చలి తీవ్రత క్రమంగా పెరుగుతున్నది. పలు ప్రాంతాల్లో సాయంత్రం నుంచి మంచు దుప్పటి కమ్మేస్తుంది. రాష్ట్రంలో అత్యల్పంగా కొమురంభీం జిల్లాలో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సిర్పూర్(యు)లో 8.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రత నమోదైందని టిఎస్ డీపీఎస్ తెలిపింది. తిర్యాని 9.3,వాంకిడిలో 9.6 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

### రైతు, భూమి సమస్యల పరిష్కారం కోసం

# నేడు నియోజకవర్గ కేంద్రాల్లో కాంగ్రెస్ ధర్నాలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణలో రైతు, భూమి సమస్యల పరిష్కారం కోరుతూ బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలు నిర్వహించనున్నారు. రైతు, భూమి సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న టిపిసిసి ఆధ్వర్యంలో అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కల నేతృత్వంలో టిపిసిసి రాష్ట్ర బృందం సిఎస్‌ను కలిసి వినతి పత్రం అందించింది. అప్పటి నుంచి కాంగ్రెస్ ఆధ్వర్యంలో వరుస ఉద్యమాలకు పిలుపు నిచ్చింది. 24న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో మండల కేంద్రాల వద్ద ధర్నాలు చేసింది. బుధవారం అన్ని నియోజకవర్గ కేంద్రాలలో ధర్నాలుకు పిలుపు నిచ్చింది. ధర్నాలను విజయవంతం చేసేందుకు అన్నిచర్యలు తీసుకోవాలంటూ సమన్వయకర్తలను కోరింది.

# ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు నేడు తుది గడువు

### డిసెంబర్ 10 వరకు పెంచే అవకాశం!

### అపరాధ రుసుంతో 22 వరకు అవకాశం

### ఇప్పటివరకు సుమారు 4.20 లక్షల మంది ఫీజు చెల్లింపు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మార్చి-2023లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు ఫీజు చెల్లించడానికి నేటితో గడువు ముగియనుంది. అపరాధ రుసుంతో విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించడానికి డిసెంబర్ 22 వరకు అవకాశం కల్పించినట్టు వైద్యులు తెలిపారు. ఇంటర్ పరీక్ష ఫీజును ఈ నెల 14 నుంచి స్వీకరిస్తున్నారు. అపరాధ రుసుం రూ. 100తో డిసెంబర్ 2 నుంచి 6 వరకు, రూ. 500తో డిసెంబర్ 8 నుంచి 12 వరకు, రూ. 1000తో డిసెంబర్ 14 నుంచి 17 వరకు, అపరాధ రుసుం రూ. 2000తో డిసెంబర్ 19 నుంచి 22 వరకు స్వీకరించనున్నారు. ఇంటర్ విద్యార్థులకు వార్షిక ఫీజును మంగళవారం సాయంత్రం కేవలం 50 శాతం మంది మాత్రమే చెల్లించినట్టు ఇంటర్ బోర్డు అధికారులు తెలిపారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకు సంబంధించి ఈ నెల 27 వరకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో వారి నుంచి ఫీజు చెల్లించడానికి సమయం అవసరం అయ్యే అవకాశం ఉంటుందని ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. ఇప్పటి వరకు 50 శాతం మంది మాత్రమే ఫీజు చెల్లించిన నేపథ్యంలో అపరాధ రుసుం లేకుండా ఇంటర్ పరీక్ష ఫీజు గడువును మరో 10 రోజుల పాటు పొడిగించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

అపరాధ రుసుం లేకుండా పరీక్ష ఫీజు చెల్లించడానికి డిసెంబర్ 10 వరకు అవకాశం ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో 2765 కాలేజీలకు ఇంటర్ బోర్డు ఇప్పటి వరకు 2022-23 విద్యా సంవత్సరంలో గుర్తింపును ఇచ్చింది. వాటిలో ఇప్పటి వరకు ఇంటర్ మొదటి సంవత్సరంలో 4,36,715 మంది అడ్మిషన్లు పొందారు. అఫ్లియేషన్ల కోసం దరఖాస్తు చేసుకోని గుర్తింపు రాని కాలేజీలు సుమారు 518 వరకు ఉన్నాయి. వాటిలో సుమారు 50 వేల నుంచి 70 వేల మంది వరకు ఉంటారు.

ఇంటర్ మొదటి సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించారు. ఇక ద్వితీయ సంవత్సరం రెగ్యులర్ విద్యార్థుల ఫీజు రూ. 500 కాగా.. సైన్స్ విద్యార్థులకు ప్రాక్టికల్స్‌కి రూ. 210 కలిపి మొత్తం రూ. 710గా నిర్ణయించారు. ఒకేషనల్ విద్యార్థుల ఫీజు రూ. 710గా నిర్ణయించినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిత్తల్ ప్రకటనలో పేర్కొన్నారు.

# ముగిసిన నందకుమార్ విచారణ

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఫాంహౌస్ కుట్ర కేసులో అరెస్టయి చంచల్‌గూడ జైల్లో వున్న నందకుమార్ చీటింగ్ కేసుల్లో కూడా నిందితుడుగా వుండడం తో అతన్ని బంజారాహిల్స్ పోలీసులు వరుసగా రెండవ రోజు కూడా విచారించారు. ఎసిబి కోర్టు అనుమతితో సోమవానం నాడు నంద కుమార్‌ను బంజారాహిల్స్ పోలీసులు రెండురోజులపాటు కస్టడీలోకి తీసుకోవడం తెలిసిందే.

చంచల్‌గూడ జైలులో వున్న నందకుమార్‌కు నిబంధ నల ప్రకారం ఉస్మానియా ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించి ఆ తరు వాత పోలీసులు కస్టడీలోకి తీసుకోవడం విదితమే. సోమవారం నాడు ఇదే విధంగా చేయగా మంగళవారం కూడా ఇదే పద్దతిని అనుసరించారు. మ ంగళవారం నాడు నందకుమార్‌ను నాలుగు గంటలకు పైగా బంజా రాహిల్స్ పోలీసులు విచారించి అతనిపై నమోదైన మూడు చీటింగ్ కేసులకు సంబంధించి వివరాలు సేకరించారు.

మూడు కేసుల్లో ముగ్గురు వ్యక్తులను నందకుమార్ కోటి రూపాయలకు పైగా మోసం చేయడంతో ఆ డబ్బుల గురించి పోలీసులు ఆరా తీశారు. ఇదే సమయంలో టాలీవుడ్ నిర్మాత దగ్గుబాటి సురేష్ బాబుకు చెందిన స్థలాన్ని లీజుకు తీసుకుని, దక్కన్ కిచెన్ పేరిట హోటల్ నిర్మించి, అందులో మిగిలిన స్థలాన్ని సబ్ లీ జుకు వేరే వ్యక్తులకు ఇవ్వడంపైనా కేసు నమోదయ్యింది. దీనిపైనా పోలీసులు నందకుమార్ ను విచారించి కొంత సమాచారం సేకరించారు. రెండు రోజుల కస్టడీ పూర్త యిన తరువాద నందకుమార్‌ను పోలీసులు ఉస్మానియాలో వైద్య పరీక్షలు నిర్వహించి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# వచ్చే 2023-24 బడ్జెట్‌పై సూచనలు ఇవ్వండి

### కేంద్ర సుపరిపాలనలో భాగస్వాములు కండి

### దేశ ప్రజలకు కేంద్రం విజ్ఞప్తి

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** వచ్చే ఏడాది ఫిబ్రవరిలో విడుదల కానున్న కేంద్ర వార్షిక బడ్జెట్ 2023-24 కోసం తమ అభిప్రాయాలను తెలియ చేయాల్సిందిగా దేశ ప్రజలను కేంద్ర ప్రభుత్వం అభ్యర్థించింది. ఇందుకు డిసెంబరు నెల 10 చివరి తేదీగా పేర్కొంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తాజాగా ఒక ప్రకటన విడుదల చేసింది. 'కేంద్ర బడ్జెట్ 2023-24 కోసం మీ ఆలోచనలు మరియు సూచనల కోసం ఆర్థిక మంత్రిత్వ శాఖ ఎదురు చూస్తోంది. సమ్మిళిత వృద్ధితో భారతదేశాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చడంలో సహాయపడే మీ ఆలోచనలు మరియు సూచనలను దయచేసి పంచుకోండి. అంతేకాకుండా దేశం మరింత ఉన్నతంగా ఎదగడానికి సహాయం చేయండి' అని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ విధంగానే గత వార్షిక బడ్జెట్‌లో ప్రజలు తమతో పంచుకున్న అనేక సూచనలను చేర్చినట్లు తెలిపింది. ఈ సమయంలో ప్రధానంగా మధ్యతరగతి పన్ను రేట్లను తగ్గించాలనే అభ్యర్థనలు, విద్యా రంగానికి సంబంధించిన ఆలోచనలు, పట్టణ నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ప్రణాళికలతో సహా వేలాది సూచనలు స్వీకరించడం జరిగిందని తెలియచేసింది. అదేవిధంగా ఇప్పుడు కూడా వచ్చే వార్షిక బడ్జెట్‌లో కూడా తమ సూచనలను పంచుకోవాలని కోరింది. కసరత్తులో ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతూ అంచనా బడ్జెట్ తయారీ ప్రక్రియను భాగస్వామ్య, సమ్మిళితం చేయాలని కోరింది. కొత్త అంచనా బడ్జెట్‌పై సలహాలు, సూచనలను అందించాలని విజ్ఞప్తి చేసింది. బడ్జెట్ ఎలా ఉండాలనే దానిపై నిర్మాణాత్మకమైన సూచనలు తెలియచేస్తూ కేంద్ర బడ్జెట్‌లో భాగస్వాములు కావాలని పేర్కొంది.

# సిఎం కెసిఆర్ మళ్లీ దొరలకే భూములు ఇస్తున్నారు!

- చిత్తశుద్ధి ఉంటే భూమి అమ్ముకున్న ప్రతి రైతుకు కోటి రూపాయలు ఇవ్వాలి
- కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు



**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్లీ దొరలకే భూములు ఇస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు మండిపడ్డారు. మంగళవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కెసిఆర్‌కి చిత్తశుద్ధి ఉంటే భూమి అమ్ముకున్న ప్రతి రైతుకు కోటిరూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కోకాపేట భూముల విక్రయం వల్ల ఎకరానికి నలభై కోట్ల రూపాయలు వచ్చాయన్నారు. ఔటరన రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న భూములు కొందరిని భయపెట్టి కొనుగోలు చేశారన్నారు.

కీసర దయరలో 1981లో పది మందికి 94 ఎకరాలుఎస్సీలకు నాటి ప్రభుత్వం ఇచ్చింది. 1997లో అందులో ఇద్దరు చనిపోతే ఇద్దరు చనిపోతే దొంగ సంతకాలు పెట్టు కుని రాగి కృష్ణారెడ్డి రాయిం చుకున్నారు. మహిళలకు భూమిలో సమాన హక్కు ఎన్‌టిఆర్ కల్పించారు. కానీ అది అమలు కావడం లేదు. కాంగ్రెస్ పార్టీలో చర్చించి ఒక ఉద్యమంగా ముందుకు తీసుకరావాలన్నారు. మునుగోడు ఫలితాల వల్ల కాంగ్రెస్ పార్టీ నుంచి బలహీన వర్గాలు దూరమౌతున్నారు. కాంగ్రెస్‌బలహీన వర్గాల కోసం పోరాటంచేస్తుంది. ధరణి వల్ల దొరలకే లాభం జరుగుతుందన్నారు.

# ఘనంగా హైదరాబాద్ మెట్రోరైల్ 5వ వార్షికోత్సవం

**హైదరాబాద్ (సంజీవరెడ్డినగర్), నవంబరు 29, ప్రభాతవార్త:** అమీర్‌పేట మెట్రో స్టేషన్ ఎల్ అండ్ టి మెట్రోరైల్ హైదరాబాద్ లిమిటెడ్, హైదరాబాద్ మెట్రోరైల్ లిమిటెడ్‌లు హైదరాబాద్ మెట్రో రైల్ కార్యకలాపాలు నిర్వహణను ప్రారంభించి 5సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం సంప్రదాయ తెలంగాణ జానపద నృత్యాలు, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలతో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హెచ్ఎంఆర ఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వీ.ఎస్ రెడ్డి హాజరుకాగా, అతిథిగా ఎల్ టి ఎంఆర్‌హెచ ఎల్, ఎండీ సిఈఓ కెవీమీ రెడ్డి హాజరయ్యారు.

అనంతరం మెట్రో ప్రయాణికులు ఎల్-టీ ఎంఆర్‌హెచ్ఎల , హెచ్ఎంఆర్ఎల్ కియోలిస్, ఫోన్‌పే ఇతర సంస్థల ప్రతినిధుల సమక్షంలో వేడుకలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ వేడుకలను పురస్కరించుకుని హెచ్ఎంఆర్ఎల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్‌వీఎస్‌రెడ్డి అత్యధికంగా మెట్రో ప్రయాణాలు చేసిన మొదటి 15మంది ప్రయాణికులను గిఫ్ట్ ఓచర్లతో సత్కరించారు.

ఫోన్‌పే మరో 10మంది ప్రయాణీకులను తమ కస్టమర్ లాయల్టీ ప్రోగ్రామ్ ద్వారా గుర్తించి గిఫ్ట్ ఓచర్లను అందజేసింది. తత్వ ఆర్ట్స్‌తో భాగస్వామ్యం చేసుకుని హెచ్ఎంఆర్, మెట్రో ప్రయాణికుల కోసం అత్యంత ఉత్సాహపూరితమైన తెలంగాణ జానపద ఒగ్గు కథ, శాస్త్రీయ సంగీత ప్రదర్శనలు ఏర్పాటుచేసింది.

సితార్, సరోద్ తబలతో కెకెసిస్టర్స్ తమ ప్రదర్శన చేశారు. కళలు, సంస్కృతిని ప్రోత్సహించే రీతిలో హైదరాబాద్ మెట్రో రైల్ తీర్చిదిద్దిన ప్రతిష్టాత్మక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ 5సంవత్సరాలు ప్రయాణంలో ప్రయాణికులు మాకందించిన సహకారం వెలకట్టలేనిదన్నారు.

ఈ ప్రయాణంలో మా భాగస్వామ్యం ఎల్‌టి ఎంఆర్‌హెచ్ఎల్‌కు ధన్యవాదములు తెలుపుతున్నామన్నారు. హైదరాబాద్‌కు అత్యున్నత శ్రేణి సేవా అనుభవాలను అందిస్తుమన్నారు. మా ప్రయాణికులు రోజు రోజుకి పెరుగుతుండటం ఆనందంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో అత్యద్భుతమైన, అనుసంధానితమైన అనుబవాలను మెట్రో రైల్ సేవలను వినియోగించి వారికి అందించడానికి కట్టుబడి ఉన్నామన్నారు. ప్రయానికులకు సురక్షితమైన అతి సులభమైన టిక్కెటింగ్ అనుభవాలను అందించే అవకాశం కలిగిందన్నారు.

హైదరాబాద్ మెట్రో స్మార్ట్ కార్డును ఫోన్‌పే స్విచ్‌పై రీచార్జ్ చేయడం, నగరంలో మెట్రో స్టేషన్‌ల వద్ద పేపర్ క్యూఆర్ టిక్కెట్‌ల కోసం స్కాన్ అండ్ పే అవకాశాలను తీసుకువచ్చామన్నారు. ఈ మైలురాయి వేడుక చేసే వేళ మెట్రో అధికారులు, ఫోన్‌పే యొక్క సమ్మిళిత ప్రయత్నాలు అందిస్తున్న ప్రయోజనాలను చూడటం ఆనందంగా ఉందన్నారు.

# అమ్మో.. యాసంగి

### భారీగా పెరిగిన పెట్టుబడులు

### రెట్టింపైన యంత్రాల ధర, కూలీల ఖర్చు

### ఆర్థిక సమస్యల్లో అన్నదాతలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సాగు రైతన్నలను ఆర్థిక సమస్యల్లోకి నెట్టివేస్తోంది. గత ఏడాదితో పోలిస్తే వ్యవసాయ పెట్టుబడులు రెట్టింపు అయ్యాయి. ఒక పక్క పెట్టుబడులు భారీగా పెరగడం, మరోపక్క పంటలకు తెగుళ్లు, చీడ పీడలు సోకడం, ఇంకోపక్క అసలు పంటలను కొనుగోలు చేస్తారో లేదో తెలియక అన్నదాతల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. భారీగా పెరిగిన పెట్టుబడులతో రైతులు ప్రధానంగా సన్న, చిన్నకారు, మధ్యతరగతి రైతుల పరిస్థితి దయనీయంమైంది. ప్రస్తుతం యాసంగి జోరందుకున్న నేపథ్యంలో వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో రైతులు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వరి నాట్ల నుండి దాదాపు అన్ని పంటల సాగుకు పెద్ద ఎత్తున ఖర్చు చేయాల్సి వస్తోందని వాపోతు న్నారు. ప్రధానంగా నారుమడి, పొలం దున్నడానికి చదును చేయడం, నాట్లు వేయడం, విత్తనాలు, కలుపు మందు, కలుపు తీయడం, డీఏపీ, జింక్, గుళికలు, యూరియా, మందుల పిచికారీ, కోతలకు పెద్ద ఎత్తున ఖర్చవుతుందని లెక్కలు కడుతున్నారు. దీనికి తగినట్లుగా ఇనుము ధరలు పెరగడం, కూలీల కొరత, డీజిల్ ధరల పెంపుతో రవాణా ఛార్జీలు అధికమై వ్యవసాయ సామాగ్రి ధరలు పెరిగాయి. ఇనుము ధర గత ఏడాదితో పోల్చితే టన్నుకు 22 వేల రూపాయలకు పైగా పెరిగింది. ప్రసుతం వ్యవసాయం ఎక్కువ మంది రైతులు ట్రాక్టర్ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. వీటికి విడి సామాగ్రి, బోల్టులు, పాయింట్లు, పిన్నులు, కర్రలు, నాగళ్ల ధరలతోపాటు, టిల్లర్, పవర్ టిల్లర్, విత్తన గొర్రు, గుంటక, రోటోవేటర్, చదును చేసే పరికరాలు, కలుపు తీసే యంత్రాల ధరలు సైతం భారీగా పెరిగాయి. కాగా నాగలి సెట్‌కి వేసే పాయింట్లు గత ఏడాది 500 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 1,000 రూపాయలు, బొచ్చల సెట్ ఒక్కో ప్లేటు రూ.1,100 ఉండగా అది రూ.2 వేలు, రూ.23,00 ఉండే గొర్రు సెట్ రూ.36,000, రూ.500 ఉండే నాగలి కర్రలు రూ.1,000, రూ.3,200 ఉండే పాయింట్ బోర్డులు (50 కిలోల బస్తా) రూ.4,200, రూ.42,000 ఉండే సీడ్ డ్రిల్ రూ.48,000 రూపాయలు, రూ.85,000 ఉండే పవర్ వీడర్ రూ.98,000, రూ.1,06,000 ఉండే రోటోవేటర్ రూ. 1,20,000, 9 చెక్కల గొర్రు గత ఏడాది 30,000 రూపాయలు ఉండగా, ప్రస్తుతం 40,000 రూపాయలకు భారీగా పెరిగాయి. మరోపక్క ప్రస్తుత యాసంగి పంటల సాగులో కూలీల కొరత పెద్ద సమస్యగా తయారవుతోంది. సాగు విస్తీర్ణం పెరిగే కొద్దీ కూలీల లభ్యత బాగా తగ్గుతోంది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేయడానికి కూలీలు దొరకడం లేదు. మరికొన్ని ప్రాంతాల్లో ఒక్కో కూలి రోజుకు 500 రూపాయల నుండి 700 రూపాయల వరకూ అడుగుతు న్నారు. ఇక యంత్రాలను ఉపయో గిస్తే వాటికి డీజిల్ ధరలు, డ్రైవర్ల జీతాలు పెరగడంతో అద్దె పెంచడం తప్పడం లేదని సంబంధిత యజమానులు చెబుతున్నారు. దీంతో ఈ యాసంగి సీజనులో పంటల సాగుకు సంబంధించి యంత్రాలకు పెద్ద ఎత్తున అవసరం ఏర్పడుతోంది. యం త్రాలు ఉంటేనే సాగు ముందుకు వెళ్లే పరిస్థితి నెలకొంటోందని చెబుతు న్నారు. ఈ పరిస్థితుల్లో రైతులకు ప్రధానంగా చిన్న, సన్న, మధ్య తరగతి వర్గాల వారికి యాసంగి సాగుచేయడం తలకుమించిన భారంగా తయారైంది.

### డిసెంబర్ 03 నుంచి జనవరి 22 వరకు

# అరకు పర్యాటకులకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త:** అరకులోయ అందాలను ఆస్వాదించే ప్రకృతి ప్రేమికులచే ఆంధ్ర ఊటీగా కీర్తించబడుతూ, ప్రస్తుత అరకు అందాల సీమ శీతాకాలంలో మరింత సొగసు తెచ్చిపెట్టింది. అరకులోయ అందాలను ఆశ్వాదించాలనుకునే ప్రకృతి ప్రేమికులకై రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసింది. విశాఖ-అరకు-విశాఖల మధ్య తిరిగే ప్రత్యేక రైలు సర్వీసుల వివరాలు ఇలా ఉన్నాయి.. విశాఖ నుంచి అరకు వెళ్లే నెంబర్ 08501 ప్రత్యేక రైలు డిసెంబర్03 నుంచి జనవరి 22 వరకు ప్రతి శని, ఆదివారాల్లో మాత్రమే విశాఖ నుంచి ఉదయం 8:30 గంటలకు బయల్దేరి అరకు కు 11:30 గంటలకు చేరుకుంటుంది.



# నేడు మళ్లీ ఐటి ముందుకు మల్లారెడ్డి కొడుకు, అల్లుడు

### రెండోరోజు ఐటి అధికారుల ఎదుట 9 మంది హాజరు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 29:** మంత్రి మల్లారెడ్డిపై సోదాల కేసులో ఐటీ శాఖ విచారణ ముమ్మరంగా కొనసాగుతోంది. రెండు రోజు ఆదాయపన్ను శాఖ అధికారులు చేపట్టిన విచారణ ముగిసింది. మల్లారెడ్డి కొడుకు భద్రారెడ్డి,అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బుధవారం మరోసారి విచారణకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఐటీ అధికారులు ఇద్దరికీ నమూనా పత్రాలు ఇచ్చారు. నిర్దేశించిన సమాచారాన్ని సమర్పించాలని ఆదాయపు పన్ను శాఖ అధికారులు సూచించారు. మంగళవారం ఐటీ అధికారుల ఎదుట 9 మంది హాజరయ్యారు. మల్లారెడ్డి ఆడిటర్ సీతారామయ్య సహా కాలేజీకి చెందిన సిబ్బందిని అధికారులు విచారించారు. మల్లారెడ్డి విద్యాసంస్థల అకౌంటెంట్లను ఐటి అధికారులు ప్రశ్నించారు.


సిఐడి కార్యాలయంలో చీఫ్ గోవింద్‌సింగ్‌ను సన్మానిస్తున్న అధికారులు

# సిఐడి చీఫ్ గోవింద్‌సింగ్‌కు ఘన సన్మానం

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** సిఐడి చీఫ్ గోవింద్ సింగ్‌ను ఆ విభాగం అధికారులు, సిబ్బంది మంగళవారం ఘనంగా సన్మానించారు. బుధవారం నాడు గోవింద్ సింగ్ పదవీ విరమణ చేయనుండడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే సిఐడి విభాగం అధికారులు, సిబ్బంది గోవింద్ సింగ్‌ను ఆయన ఛాంబ ర్‌లో గజమాలతో సత్కరించి, శాలువ కప్పి మెమెంటో అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిఐడి డిఐజి శ్రీనివాస్‌తో పాటు ఎస్‌పిలు పరిమళ, పద్మజ, సుబ్బా రాయుడు సహా ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1 నుండి మినీమేడారం జాతర

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** మేడారం మినీ జాతర తేదీలను మేడారం సమక్క, సారలమ్మ జాతర పూజారుల సంఘం ప్రకటించింది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1వ తేదీ నుండి 4వ తేదీ వరకూ సమక్క, సారలమ్మ మినీ జాతర నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 1వ తేదీన మండమెలిగే పండుగను నిర్వహిస్తామని పూజారులు ప్రకటించారు. 2వ తేదీన సారలమ్మ అమ్మవారి గద్దె, 3వ తేదీన సమ్మక్క గద్దె శుద్ధి చేసి సమ్మక్క, సారలమ్మలకు భక్తులు మొక్కులు సమర్పించుకునేందుకు అనుమతించనున్నట్లు వివరించారు. కాగా ప్రతీ రెండేళ్లకు ఒకసారి మేడారం మహా జాతర జరుగుతుండగా, ఏటా దీనికి సంబంధించి మినీ మేడారం జాతరను నిర్వహిస్తారు. ఈ మినీ మేడారం జాతరలో అమ్మవార్లను గద్దెల పైకి తీసుకురారు. గద్దెల వద్ద పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయనున్నారు.

# విద్యుత్ సరఫరా సంఘంలో పేరుకుపోయిన బకాయిలు

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని సిరిసిల్ల సహకార విద్యుత్ సరఫరా సంఘంలో మొండి బకాయిలు పేరుకుపోతున్నాయి. ఈ సహకార సంఘానికి ప్రధానంగా ప్రభుత్వ విభాగాలు కోట్లాది రూపాయల మేర బకాయిలు పడ్డాయి. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన సబ్సిడీ కూడా పెండింగ్‌లోనే ఉండిపోయింది. సహకార విద్యుత్ సరఫరా సంఘానికి విద్యుత్ బిల్లుల కింద సుమారు 45 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. విద్యుత్ బిల్లులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ యూనిట్లకు గాను ప్రభుత్వం 3.22 కోట్ల రూపాయలు, పవర్‌లూం సబ్సిడీ కింద 42 కోట్ల రూపాయల మేర బాకాయిలు పడ్డాయి. అక్టోబరు, ఈ నెలకు సంబంధించి మరో 3 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంది. ఇక గ్రామ పంచాయితీల వాటర్ వర్క్స్, వీధి లైట్లకు వినియోగించిన కరెంటు నిమిత్తం 164.94 కోట్ల రూపాయలు, సిరిసిల్లలోని మున్సిపాలిటీ 88 లక్షల రూపాయలు, వేములవాడ మున్సిపాలిటీ 91 లక్షల రూపాయలు, ప్రభుత్వ కార్యాలయాలు 3.07 కోట్ల రూపాయలు,

# 'పఠాన్' ట్రైలర్ కంటే ముందుగానే ఆడియో

బాలీవుడ్ బాద్షా షారూక్‌ఖాన్ టైటిల్ పాత్రలో నటిస్తున్న పవర్ ప్యాక్డ్ ఎంటర్ టైనర్ 'పఠాన్'.. బాలీవుడ్‌స్టార్ ప్రొడ్యూసర్ ఆదిత్య చోప్రా, ఏస్ డైరెక్టర్ సిద్ధార్థ్ ఆనంద్ కలిసి ఈచిత్రాన్ని ఇండియా బిగ్గెస్ట్ యాక్షన్ చిత్రంగా , విజువల్ వండర్‌గా మార్చటానికి అడుగులువేస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ యష్ రాజ్ ఫిలింస్ ఈచిత్రాన్ని అద్భుతమైన విజువల్స్‌తో ఆశ్చర్యపరిచే యాక్షన్‌తో రూపొందిస్తోంది.. ఆదిత్య చోప్రా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ స్పై యూనివర్సల్ మూవీలో ఇండియా బిగ్గెస్ట్ సూపర్‌స్టార్స్ షారూక్‌ఖాన్, దీపికా పడుకొనే, జాన్ అబ్రహం తదితరులు నటిస్తున్నారు..వచ్చే ఏడాది జనవరి 25న హిందీ, తెలుగు, తమిళ భాషల్లో రిలీజ్ కానుంది.. రిసెంట్‌గా విడుదలైన టీజర్ సోషల్‌మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేసింది.. నాలుగేళ్ల తర్వాత షారూక్ ఖాన్



నటిస్తున్న ఈచిత్రంలో పిచ్చెక్కించే యాక్షన్ సన్నివేశాలను చూసి ఆడియెన్స్ ఊగిపోయారు.. దీపికా పడుకొనే ఇంతకు ముందెన్నడూ చూడని పాత్రలో కన్పించనున్నారు. దేశాన్ని కాపాడటానికి షారూక్, జాన్ అబ్రహం మధ్యం నడిచే ఫైట్స్ ఇంతకు ముందు సిల్వర్‌స్క్రీన్‌పై చూడని విధంగా ఉంటాయని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు.. పఠాన్ మూవీ కథంశం దాని చుట్టూ రూపొందించిన ఇతర ఎలి మెంట్స్ ఆడియెన్స్‌ను అబ్బురపరిచేలా ఉంటాయి. ఇప్పటికే సినిమా కోసంప్రేక్షకులు ఎలా ఎదురచూ స్తున్నారనే విషయాన్ని రీసెంట్‌గా వచ్చిన టీజర్, పోస్టర్స్‌కు వచ్చిన స్పందన చూస్తేనే అర్థమవు తుంది.. ఇప్పటికే పఠాన్ ప్రమోషన్స్ జోరుగాసాగుతున్నాయి.. సినిమాపై ఉన్న ఎక్స్ పెక్టేషన్స్‌ను మరింతగా పెంచేలా ట్రైలర్‌ను విడుదల చేయటానికి కంటే ముందే జనవరిలో రెండు అద్భుతమైన పాటలను విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించుకున్నారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ మాట్లా డుతూ, ఈచిత్రంలో రెండు అద్భుతమైన పాటలున్నాయని అన్నారు. ప్రేక్షకులు ఊహించలేనంత గొప్పగా ఉండటమేకాదు.. ఆ ఏడాదిలో చార్ట్‌బస్టర్‌లో అవే టాప్‌సాంగ్స్‌గా నిలుస్తాయన్నారు. కావున ఆ పాటలనుప్రేక్షకులు ఆస్వాదించటాఇనకి కావాల్సినంత సమయం కూడ ఉండాలని మేం భావించా మని, అందుకునే ట్రైలర్ కంటే ముందే పాటలను విడుదలచేస్తున్నామని తెలిపారు. డిసెంబర్‌లో ప్రపంచమంతా పార్టీ, హాలిడే మూడ్‌లోఉంటుందని,కాబట్టి పాటలను విడుదల చేయటానికి అది కూడ ఓ కారణం అన్నారు. సినిమాపై ఉన్నఅంచనాలను పెంచుతూ, సినిమా రిలీజ్ వరకు ఆ ఎక్స్ పెక్టేషన్స్‌ను క్యారీ చేయటం మా ప్రమోషనల్ స్ట్రాటజీలో ఓభాగం కాబట్టి పఠాన్ మ్యూజిక్‌కు డాన్సులు చేయటానికి సిద్ధంగా ఉండండి..అని అన్నారు.

# ఒకరిని బాధపెట్టే ఉద్ధేశ్యం మాకు లేదు:

సమంత టైటిల్ పాత్రలో హరి, హరీష్ దర్శకత్వంలో శ్రీదేవిమూవీస్ పతాకంపై ప్రముఖ నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన చిత్రం 'యశోద'.. నవంబర్ 11న ప్రపంచ వ్యాప్తంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో అద్భుతమైన విజయాన్ని సాధిం చిన సంగతి తెలిసిందే.. ఈసినిమాలో ఈవా పేరు ఉపయోగించటంతో హైదరా బాద్‌లో ఈవా ఐవీఎఫ్ అసుపత్రి వర్గాలు కోర్టుకు వెళ్లాయి. వాళ్లతో నిర్మాత కృష్ణ ప్రసాద్ మాట్లాడి సమస్యనుసామ రస్య పూర్వకంగా పరిష్కరించినట్టు ఆయనతెలిపారు. సినిమాలోఈవా పేరును తొలగించినట్టు పేర్కొనారు.. సమస్య పరిష్కారం కావటంతోఈవా ఐవీఎఫ్ ఎండి మోహన్‌రావుతోకలిసి మంగళవారం

**'ఈవా ఐవీఎఫ్' ఆసుపత్రితో సమస్య సమసిపోయింది: 'యశోద' చిత్ర నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్**





కృష్ణప్రసాద్ మీడియాతో మాట్లాడారు. కృష్ణప్రసాద్ మాట్లాడుతూ, యశోద సినిమాలో మేం సరోగసీ ఫెసిలిటీ అని చూపించామని, దానికి ఈవా అని పేరుపెట్టామన్నారు. దానికి మేం ఇచ్చిన నిర్వచనం వేరని, అయితే హైదరాబాద్ వరంగల్‌కు చెందిన ఈవా ఐవీఎఫ్ ఫెర్టిలిటీ ఆసుపత్రివారు సినిమా అనేది పవర్‌ఫుల్‌మీడియా కావటంతో యశోదలో ఈవా అని చూపించటంతో తమకు ఇబ్బంది కలుగు తుందని కోర్టు ద్వారాన్యాయం కోసం ప్రయత్నించారన్నారు. థియేటర్లలో కాకుండా ఓటిటి వరకు ఆ పేరు వాడకూడదని కోర్టు ఆర్డర్స్ ఇచ్చిందన్నారు.ఆమకుఈ విషయం తెలియదు అని, ఒకరిని బాధ పెట్టే ఉద్దేశ్యం గానీ, ఇతరు మనోభావాలను కించపరిచే ఆలోచన గానీ మాకు అస్సలు లేదని అన్నారు. అందుకని వెంటనే ఈవా ఐవీఎఫ్ ఆసుపత్రి వర్గాలను సంప్రదించానని, సినిమా ఇండస్ట్రీ పట్ల మాకు గౌరవం ఉంది. మమ్మల్ని హర్ట్‌చేసే విధంగా ఉందని అందుకని ఇలా చేశాం అని చెప్పారన్నారు. ఈవా పేరు తీసేస్తామని నేనుచెబితే.. అపుడు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని వారు తెలిపారని అన్నారు. పాజిటివ్ స్పందన వచ్చిందన్నారు. అందుకు గానూ ఈవా ఐవీఎఫ్ యాజమాన్యానికి, ఆసుపత్రి వర్గాలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సినిమాలోఈవా అనే దాన్ని తొల గించామని భవిష్యత్తులో యశోద సినిమాలో ఎక్కడా ఈవా పేరు కన్పించదని అన్నారు. అయితేథియేటర్లలో సినిమా నడుస్తోందని, థియేటర్లలో పేరు మార్చాలంటే సెన్సార్ జరగాలని, ఆ తర్వాత కేడీఎంలు ఛేంజ్ చేయాలని, దానికి కొంత సమయం పడుతుందని ఈ విషయాన్ని ఆసుపత్రి వర్గాలకుచెప్పగా, వారుఅంగీకరించినట్టు తెలిపారు. ఇపుడు సమస్యకు పరిష్కారం లభించిందని, మేం ఇద్దరం హ్యాపీ అని అన్నారు. కార్యక్రమంలో ఈవా ఐవీఎఫ్ ఎండి మోహనరావు మాట్లాడుతూ, యశోద చిత్రంలో నిర్మాత చేసిన మార్పులతో సంతృప్తిగా ఉన్నామని అన్నారు. అలాగే కేసును ఉపసంహరించుకుంటున్నట్టు తెలిపారు. ఇరువర్గాల అంగీకారంతో కేసు విత్‌డ్రా అయ్యిందన్నారు.



## చీరకట్టులో గోవా బ్యూటీ

అందాల భామ ఇలియానా.. ఈ గోవా బ్యూటీ తన హవా ఏమిద్ర తగ్గించటం లేదు. సినిమా ఆఫర్లు ఎలా ఉన్నా తన హాట్ ఫొటో షూట్స్‌తో అమ్మడు అదరగొట్టేస్తుంది. .ఇటీవల బీచ్‌సైడ్ బికినీ స్టిల్స్‌తో హంగామాచేసిన సంగతి తెలిసిందే. నిత్యం ఆమె ఇన్‌స్టాలో బికినీ ఫొటోషూట్‌లే కన్పిస్తూ బెంబేలెత్తిసు ంటాయనే విషయంతెలిసిందే. దీంతో దేశవ్యాప్తంగా ఆడియెన్స్‌కు మరీముఖ్యంగా కుర్రకారుకు కంటి మీదకునుకు లేకుండా చేసిందీ బ్యూటీ... తాజాగా శారీ లుక్‌తో అమ్మడు అభిమానులకు ఒకింత షాకిచ్చింది. ఇలియానా శారీ లుక్‌నుచూసిన వారు ఎన్నాళ్లకు అమ్మడు శారీలోకన్పించింది..అంటూ కామెంట్లు పెడుతున్నారు.

## తెలుగు నుంచి వస్తున్న మరో క్వాలిటీ మూవీ 'హిట్-2'

# తప్పకుండా హిట్ అవుతుంది: రాజమౌళి

అడివి శేష్ హీరోగానటించిన లేటెస్ట్ ఇన్వెస్టిగేషన్ క్రైమ్‌థ్రిల్లర్ హిట్2... ది సెకండ్ హౌస్.. నాని సమర్పణలో వాల్ పోస్టర్ సినిమాపై శైలేష్ కొలను దర్శకత్వంలోప్రశాంతి త్రిపురనేని నిర్మాతగా రూపొందించిన చిత్రమిది.. మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించింది. డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా తాజాగా ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. దర్శకధీరుడు ఎస్‌ఎస్ రాజమౌళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. రాజమౌళి మాట్లాడుతూ, ఇన్ని రోజులు ఇంగ్లీష్‌లో మాట్లాడి మాట్లాడి చిరాకేసిందన్నారు. ఇపుడు తెలుగులో మాట్లాడుతుంటేచాలా హాయిగా ఉందన్నారు. హిట్ అనేది సినిమాలా కాకుండా ప్రాంఛైజీగా తయారు చేసిన నాని, ప్రశాంతి, శైలేష్‌లకు కంగ్రాట్స్ అన్నారు. అదంత ఈజీ కాదని, హిట్ సినిమా చేయొచ్చు కానీ, ప్రాంఛైజీ చాలా కష్టం అన్నారు. సాధారణంగా హీరోకో, దర్శకుడికో అభిమానులు ఉంటారని, కానీ ఓ ప్రాంఛైజీకి ఫ్యాన్స్ ఉండటం అనేది ఇండియాలోనే ఫస్ట్‌ఐటమ్ అని అనుకుంటున్నానని అన్నారు.. అలాంటి గొప్ప ప్రాంఛైజీ చేసినందుకు టీమ్‌కుఅ భినందనలు అన్నారు.. హిట్ 1లో విశ్వక్‌సేన్, హిట్ 2లో చేసిన అడివి శేష్ ఓ ఎనర్జీని తీసుకొచ్చారన్నారు. హిట్ 2 ట్రైలర్ చూశానని, చాలా చాలా బాగా నచ్చిందన్నారు. ట్రైలర్ చూస్తుంటేనే సినిమాలోని హత్యలను చేసే హంతకుడెవరు , వెంటనే సినిమాచూడాలనిపించిందన్నారు. అలాంటి ఎగ్జయిట్ మెంట్ కల్గించటమే థ్రిల్లర్ జోనర్ మూవీ స్టైల్ శైలేష్ అందులో కంప్లీట్‌గా సక్సెస్ అయ్యాడని అన్నారు. హిట్2 చాలా పెద్ద హిట్ అవుతుందన్నారు.. అందులో డౌట్ అక్కర్లేదని అన్నారు. హిట్3, హిట్4 హిట్5 వరుసగా వస్తాయని అన్నారు. అయితే ప్రతి సినిమా ఒకే సినిమాలో లో రావాలి అని, ఇది హిట్ సీజన్ కావాలన్నారు. అది జనాలకు అర్థం కావాలి అన్నారు. సేమ్ డేట్, సేమ్ వీక్ రావాలి అన్నారు. అందరూ చాలా బాగా చేశారన్నారు.



టెక్నికల్ వాల్యూస్ బాగున్నాయని అభినందించారు. తెలుగుసినిమా నుంచి వస్తున్న మరోక్వాలిటీ సినిమా అనానరు.. డిసెంబర్ 2న ఈచిత్రంతో థియటర్లలో కలుద్దాం అన్నారు. నాని మాట్లాడుతూ, హిట్ 2 సినిమా గురించిఇపుడు ఏమీ మాట్లాడనని, అందరూ అన్నీ విషయాలను చెప్తారని అన్నారు. డిసెంబర్ 2న రిలీజ్ అవుతుందన్నారు.ఈసినిమాపై అందరి ప్రేమ, గౌరవం ఎలా ఉందో చూసే ఉంటారన్నారు. అదే ప్రేమ, రెస్పెక్ట్‌తోహిట్ సినిమాను చేశామన్నారు.. ప్రపంచమంతా తిరిగిన రాజమౌళి గారు రాలేనని చెప్పొచ్చు.కానీ ఈవెంట్‌కు రావాలని అనగానే వచ్చారన్నారు. ఆయన సొంత బ్యానర్‌లా ఫీల్ అవుతారని అన్నారు..ఆయన ఈ వేడుకకు రావటం గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. శేష్ టెర్రిఫిక్ యాక్టర్ అని అన్నారు. అలంటియాక్టర్‌కు శైలేష్ లాంటి ఓ డైరెక్టర్ కలిసినపుడు ఎలా ఉంటుందోఅర్థంచేసుకోవచ్చు అన్నారు.. దీని తర్వాత హిట్ 3 నుంచి హిట్ 7 వరకు ఉంటుందన్నారు. హిట్7లో అందరినీ కలుపుతానని శైలేష్ ఇప్పటికే చెప్పేశాడని అన్నారు.. నేను నిర్మాతగా కంటే ఆడియెన్‌గా చాలా ఎగ్జయిట్ మెంట్‌తో వెయిట్ చేస్తున్నానని అన్నారు. శైలేష్ కొలను మాట్లాడుతూ, ఎక్కడో కూర్చొని ఓయూనివర్స్‌ను క్రియేట్ చేయాలని ఆలోచించానని, ఇపుడది నిజమైనందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో అడివి శేష్, హీరోయిన్ మీనాక్ష చౌదరి, చిత్ర నిర్మాత ప్రశాంతి త్రిపురనేని, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ, హిట్1లో హీరోగా నటించిన విశ్వక్‌సేన్, దర్శకుడు ప్రశాంత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**హీరో విష్ణువిశాల్ హీరోగా చెల్లా అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కిన ఫ్యామిలీ, స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటించింది.. ఆర్‌టీ టీమ్ వర్క్స్, విష్ణు విశాల్ స్టూడియోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మించిన చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల అవుతోంది.. ఈనేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యలక్ష్మితో ఇంటర్వ్యూ విశేషాలు.**



# కెరీర్‌లోనే ఛాలెంజింగ్ పాత్ర

**మట్టికుస్తీ కథను ఎపుడు విన్నారు?**

మూడేళ్ల క్రితం కోవిడ్‌కు ముందే మట్టి కుస్తీ కథ విన్నాను.. నాకు చాలా నచ్చింది.. అయితే ఇందులో హీరోయిన పాత్ర చాలా సవాల్‌తో కూడుకున్నది. ఆపాత్రకు న్యాయం చేయలేనని అన్పించింది. ఇదే విషయం దర్శకుడికి చెప్పా.. తర్వాత కోవిడ్ వచ్చింది.. మూడేళ్ల తర్వాత స్క్రిప్ట్ మళ్లీ నా దగ్గరకే వచ్చింది.. ఈ గ్యాప్‌లో కొన్ని సినిమాలు చేయటం వలన కాన్ఫిడెన్స్ వచ్చింది.. దీంతో మట్టికుస్తీని చేయాలని నిర్ణయించుకున్నా..

**మీ పాత్ర అంత సవాల్‌గా అన్పించిన అంశాలేంటి?**

పాత్ర చాలా ఫిజికల్ వర్క్‌ను డిమాండ్ చేస్తుంది.. దానికి ఫిజికల్ ప్రిపరేషన్ కావాలి... ట్రైలర్‌లో స్టంట్స్ చూసి ఉంటారు.. ఎమోషనల్ సీన్స్ చేయటం నాకు ఇష్టమే.. కామెడీ అనేది నా వరకు చాలా కష్టం.. మొదటిసారి ఇందులో కామెడీని ప్రయత్నించా.. ఇదివరకు నేను చేసిన పాత్రల్లో కామెడీ లేదు.. మట్టి కుస్తీ.. నాకు ఓ సవాల్ .. ప్రేక్షకులు ఎలా తీసుకుంటారో తెలీదు.. దర్శకుడు నా పెర్ఫామెన్స్ పట్ల చాలా ఆనందంఆ ఉన్నారు.ప్రేక్షకులకు కూడ నచ్చుతుందనే నమ్మకం ఉంది..

**తెలుగుప్రేక్షకుల గురించి మీ అభిప్రాయం?**

తెలుగు ప్రేక్షకులు సినిమాను గొప్పగా ప్రేమిస్తారు.అందుకే తెలుగు చిత్ర పరిశ్రమ ఇండియాలోనే బిగ్గెస్ట్ ఇండస్ట్రీగాఎదిగింది.. టాలీవుడ్, ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీని రూల్ చేస్తోంది.. తెలుగు నుంచి వస్తున్న ప్రతి ప్రాజెక్టుకు గొప్ప ఆదరణ వస్తోంది.. చాలా పరిశ్రమలు తెలుగు ఇండస్ట్రీని ఫాలో అవ్వటం గమనించాను.. తెలుగుప్రేక్షకులకు సినిమా పట్ల ఉన్న అభిమానం , ప్రేమే దీనికి కారణం..

**రవితేజగారు ఈసినిమాకు ఒక నిర్మాత. ఆయన్ని కలిశారా?**

రవితేజగారు షూటింగ్‌కు రాలేదు.. విష్ణువిశాల్‌ని పూర్తిగా నమ్మి కావాల్సింది సమకూర్చి ఫైనల్ ప్రోడక్టును మాత్రమే చూపించమన్నారు..ఫైనల్ అవుట్‌పుట్‌ని చూసి చాలా హ్యాపీగా ఫీలయ్యారు.. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో రవితేజగారిని కలిశాను.

**ఎలాంటి సినిమాలు ఎంపిక చేసుకోవటానికి ఇష్టపడతారు?**

తమిళ్, తెలుగు, మలయాళీ ప్రేక్షకుల అభిమానం లభించింది.. సినిమాల ఎంపికలో నాకుఎలాంటి తొందరలేదు.. మంచి కథ, గుర్తుపెట్టుకునే పాత్రలు చేయాలనేది నా ప్రయత్నం.

# నాని గారితో కచ్చితంగా సినిమా తీయాలి..హిట్ ఇవ్వాలి: శైలేష్ కొలను

**హిట్ ది ఫస్ట్ కేస్.. అనే క్రైమ్ థ్రిల్లర్‌తో దర్శకుడిగా తెరంగేట్రం చేసి టైటిల్‌కు తగ్గట్టే హిట్ సాధించారు శైలేష్‌కొలను.. ఇపుడు ఆయన హిట్ యూనివర్స్‌ను రూపొందించారు.. అందులోభాగంగా హిట్ సినిమాకు ప్రాంఛైజీగా రూపొందించిన మరోచిత్రం హిట్ 2.మూవీ డిసెంబర్ 2 గ్రాండ్ లెవల్లో విడుదలవుతుంది.. ఈసందర్భంగా దర్శకుడు శైలేష్ కొలను ఇంటర్వ్యూ విశేషాలు ఆయన మాటల్లోనే...**

హిట్ ఫస్ట్ పార్ట్‌లోని విశ్వక్‌సేన్ రుద్రరాజుకథ కూడ ఉంది.. కానీకొత్తగా ఉండాలనే ఉద్దేశ్యంతోనే ఇలా ప్రాంఛైజీ ప్లాన్‌చేశామన్నారు.. కథను బట్టే క్యారెక్టర్లను ఎంచుకుంటాను.. సెకండ కేస్ కథ క్లైమాక్స్ టైం శేష్ అయితే బాగుంటుందని అనుకున్నాను.. శేష్‌కు కథ చెప్పిన తర్వాత నచ్చింది.. ఆయన ఒకే చెపాపడు. ఓ ఆఫీసర్‌గా పరెక్ట్ సెట్ అవుతాడు..ఇందులో కాస్త వెటకారం కూడజోడించాను.. శేష్‌ను కొత్తగా చూపించొద్దు అని అనుకున్నాను.. ముందుగా ఈ ప్రాంఛైజీని కొత్తలా ప్లాన్‌చేశాం.. ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేయటం, ఆయన స్టోరీని చెప్పాలని అనుకున్నాను.. కానీ ఇపుడు ఒక్కో ఆఫీసర్‌ను పరిచయం చేస్తూ... చివరకు అందరూ ఆఫీసర్లను కలిపేద్దామని ఫిక్స్ అయ్యాను.. అవెంజర్స్‌లా రాసుకుంటే బాగుంటుందని అనుకున్నాను.. ఇదే విశ్వక్‌సేన్‌కు చెప్పాను.. ఒకే అన్నారడు. ముమ్ముందు విశ్వక్ కూడ కన్పిస్తాడు. హిట్ 2 లో చాలా ట్విస్టులుంటాయి..



ట్రైలర్ ఎంత బాగా కట్ చేస్తే సినిమా మీద అంత బజ్ ఏర్పడుతుంది. ట్రైలర్‌లో ఆ ట్విస్టులు చెప్పటం వల్ల సినిమాకు ఏమీ ఇబ్బంది ఉండదని పించింది.. హిట్‌ఫస్ట్ కేస్ సమయంలో దిశ జరిగింది.. సెకండ్‌కేస్ సమయం లో మళ్లీ ఇలాంటి (శ్రద్ధావాకర్) ఓ ఘటన జరిగింది.. అలాంటి క్రిమినల్స్ సమాజంలో ఉన్నారు. వారి పట్ల మనం అప్రమత్తంగా ఉండాలనే ఆలోచన జనాలకు వచ్చినా నాకు సంతోషమే.. హిట్ సీజన్ క్రియేట్‌చేయమని రాజమౌళిగారు ఇచ్చిన సలహా మాకు కూడ నచ్చింది.. కానీ ప్రతీ ఏడాది ఇక హిట్ సినిమానే తీయాల్సి వస్తుంది.. క్రైమ్ స్టోరీలుచేసినా కూడ ఆసినిమాకోసం నేను చేసే రీసెర్చ్ కొత్తగా ఉంటుంది.. పోలీసు వాళ్లు ఒక్క బుల్లెట్ కాల్చినా కూడ లెక్క చెప్పాల్సి ఉంటుది. అందుకే నా సినిమాలో హీరోల చేతిలో గన్స్ ఉన్నా కూడ ఎక్కువగా కాల్చరు.నాని గారిని కన్విన్స్ చేయటం నాకు పెద్ద కష్టంగా అన్పించలేదు. సినిమా గురించి మా ఆలోచనలు ఒకేలా ఉంటాయి.. ఇద్దరం సింక్‌లోఉంటా.. కానీ శేష్‌ను మాత్రం చాలా కన్విన్స్‌చేయాల్సి వచ్చింది.. కథ చెప్పినపుడు ఎన్నో ప్రశ్నలు అడిగారు. ఐదారు సిట్టింగ్స్ వేశాం.. ఆ తర్వాతే శేష్ ఒకే చెప్పాడు.. క్రిమినల్స్ ఎందకు ఇలా మారతారు? అనే చర్చ ఈసినిమాలోఉంటుంది. ఇది కరెక్ట్ ..ఇది తప్పు అని మాత్రం నేనుచెప్ప లేదు.. ఆడియెన్సే ఆ సీన్‌లోని తప్పేంటి? రైట్ ఏంటి? అన్నది తెలుసుకుంటారు. క్లైమాక్స్‌లో కొత్త శేష్‌నుచూస్తారు. ఎంతోకసిగా చేశారు.కథపరంగా శేష్ నాకు ఎలాంటి సలహాలు అయితే ఇవ్వలేదు.. కానీ ఎందుకు? అనే ప్రశ్న వేసేశాడు.. దాంతో సమాధానాల కోసం నేను వెతుక్కునేవాడిని.. కోడి బుర్ర అనేది నా ఊత పదం.. అదే డైలాగ్‌ను ఇందులోపెట్టాం.. అది హీరో కావాలని అన్నాడా? ఎందుకు అన్నాడు ? అనే విషయంసినిమాచూస్తేతెలుస్తుంది. లవ్‌స్టోరీ కూడ కావాలని పెట్టింది కాదు.. ఒకేసును పోలీసు ఆఫీసర్ టేకప్ చేస్తే ఆయన పర్సనల్ లైఫ్‌లో ఎలాంటి పరిస్థితులు ఏర్పడతాయి? అనేది కూడ చూపించాం. థ్రిల్లర్ జానర్ అయినా కూడ ఫ్యామిలీ అంతా కనెక్ట్ అయ్యేలా కథను రెడీ చేశాను. ముందుగా నేను నానిగారికే కథ చెప్పాను.. ఆయనతోనే సినిమా తీయాలని అనుకున్నాను.. కానీ ఆయన మాత్రం నిర్మిస్తాను అన్నారు.. కానీ ఆయనతో ఒక సినిమా చేయాలి.. కచ్చితంగా ఆయనకు హిట్ ఇవ్వాలి. మూడో పార్ట్ కోసం పెద్దగా ప్లాన్ చేస్తున్నాం.. త్వరలోనేచెబుతా. వేరే కథలుకూడ రెడీగా ఉన్నాయి. డిఫరెంట్ జానర్స్ కథలున్నాయి.. బౌండ్ స్క్రిప్టులు కూడ ఉన్నాయి.. డిసెంబర్ 2 తర్వాత నెక్ట్స్ ప్రాజెక్టు ఏంటోచెబుతాను.

**టాలెంటెడ్ వెర్సటైల్ యాక్టర్ యంగ్‌హీరో సత్యదేవ్, మిల్కీ బ్యూటీ తమన్నా, కావ్యశెట్టి , మేఘా ఆకాష్, ప్రియదర్శి, సుహాసిని తదితరులు నటించిన సినిమా 'గుర్తుందా శీతాకాలం'.. కన్నడ దర్శకుడు, నటుడు నాగశేఖర్ తెలుగుకు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఈచిత్రాన్ని వేదాక్షర ఫిల్మ్స్, నాగశేఖర్ మూవీస్, మణికంఠ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై నిర్మాతలు చింతపల్లి రామారావు, భావనరవి, నాగశేఖర్‌లు సంయుక్తంగా నిర్మించారు.. ఈసినిమాను చినబాబు, ఎం.సుబ్బారెడ్డి సమర్పించగా, కాలభైరవ సంగీతం అందిస్తున్నారు. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని డిసెంబర్ 9న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదలచేస్తున్న సందర్భంగా ఈచిత్రంలో సెకండ్ లీడ్‌రోల్‌లో హీరోయిన్‌గా నటించిన కావ్య శెట్టి మీడియాతో మాట్లాడారు.**

మాది కన్నడ,. ఇప్పటి వరకు నేను ఎక్కువగా కన్నడ సినిమాలు చేశాను. రీసెంట్‌గా కన్నడలో నేను నటించినలవ్ మార్కెట్ సినిమా నాకు మంచి పేరు తీసుకొచ్చింది. తెలుగు ఆడియెన్స్‌కుకూడ ఈసినిమా నచ్చింది. అలాగే మలయాళంలో ఒకటి, తమిళంలో3 సినిమాలు చేశాను. అయితే తెలుగులో మాత్రం నాకిది మొదటి చిత్రం.. మనకు స్కూల్ నుండి వింటర్ సీజన్ ఉన్నట్టే చాలా నాచురల్‌గా మూడు లవ్‌స్టోరీస్ (త్రీ ఏజ్ గ్రూప్స్) కలిపిన ఒక మంచి లవ్‌స్టోరీనే ఈచిత్రం.. ఇందులోముగ్గురు హీరోయిన్లు ఉన్నా కూడ ఇందులో ఉండే లవ్‌స్టోరీస్ ఏదోనార్మల్‌గా ఉండవు.. మీ హార్ట్‌ని టచ్‌చేసేలా ఉంటాయి.. ఇందులో నేను కాలేజ్ గర్ల్‌గా అమ్ములు పాత్రలో నవ్విస్తాను.. కాలేజ్ నేపథ్యంలో సాగే నా పాత్ర మాత్రం ప్రేక్షకులకు చాలా ఎంజాయ్‌మెంట్ ఇస్తుంది.. ఆ తర్వాత తమన్నాతోఎమోషనల్ , ఆ తర్వాత ఏజ్ గ్రూప్‌మోర్ ఫన్ ఇందులో ఉంటుంది.. నేను డీ గ్లామర్ పాత్రలో ఒక సినిమా చేశాను కానీ నాకు గ్లామర్‌రోల్స్ అంటేనే ఎక్కువ ఇష్టం.. అయితే గుర్తుందా శీతాకాలం మాత్రం నా కెరీర్‌కి చాలా ఇంపార్టెంట్ చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్నాను.. ఈసినిమా విడుదలకోసంచాలా ఎక్సయిటింగ్‌గా ఉన్నాను. అలాగే ఇపుడు తెలుగులో విడుదల

## 'మనందరి లవ్‌స్టోరీస్ గుర్తొస్తాయి:

అవుతున్న ఈసినిమా నాకు పర్ఫెక్ట్ లాంచ్ అనుకుంటున్నాను.. నా కోస్టార్ సత్యదేవ్‌గారు చాలా హార్డ్‌వర్కర్.. ఈసినిమాలో నాకున్న డైలాగ్స్‌కుఎక్కువగా తనే హెల్ప్ చేశారు.. తనతోనటించటం చాలా హ్యాపీగాఉంది.. అయితే తమన్నాతోనాకు ఎటువంటి సీన్స్‌లేవు.. కానీ ప్రియదర్శితో సీన్స్ ఉన్నాయి.. కాలభైవర సంగీతం అద్భుతంగా ఉంటుంది..ఇందులోనాకురెండు సాంగ్స్ ఉంటాయి. కోవిడ్‌కారణంగా ఈసినిమా డిలే అయినా నిర్మాతలు రామారావు చింతపల్లి, భావన రవి, నాగశేఖర్, వాటలన్నింటినీ తట్టుకుని నిలబడ్డారు. నాకుకూడ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. ఈసినిమా ఎక్కువగా హైదరాబాద్, బెంగళూరుల్లో మంచి మంచి లొకేషన్స్‌లో షూట్ చేశారు. యూత్‌కు కావాల్సిన అన్ని ఎలిమెంట్స్ ఉన్న సినిమాలో నటించేఅవకాశం కల్పించిన దర్శక,నిర్మాతలకు ధన్యవాదాలు.. కమర్షియల్‌గా ఈచిత్రం పెద్దవిజయం సాధిస్తుందని నమ్ముతున్నా.. ఈసినిమా తర్వాత నెక్ట్స్ మూడు కన్నడ సినిమాలు, అమెజాన్‌లో ఒక వెబ్‌సిరీస్ ఉంది. ఇంకా కొన్ని లైనప్‌లో ఉన్నాయి. ఈ డిసెంబర్9న శీతాకాలంలో వస్తున్న మా 'గుర్తుందా శీతాకాలం' సినిమాను థియేటర్లలోచూడండి ..మీ గుండెల్లో నిలిచిపోతుంది.



# మిసెస్ ఆసియా యూఎస్ఏగా విశాఖ మహిళ




అమెరికాలోని కాలిఫోర్నియాలో ఈ నెల 19న జరిగిన మిసెస్ ఆసియా యూఎస్ఏ 2023 పోటీల్లో విశాఖపట్టణానికి చెందిన అల్లూరి సరోజ విజేతగా నిలిచి కిరీటాన్ని కైవసం చేసుకున్నారు. ఫలితంగా ఈ టైటిల్ గెలుచుకున్న దక్షిణాదికి చెందిన తొలి భారత మహిళగా రికార్డులకెక్కింది. అలాగే, 'మిసెస్ ఆసియా' టైటిల్‌తోపాటు 'మిసెస్ పాప్యులారిటీ', 'పీపుల్స్ ఛాయిస్' అవార్డులు కూడా అందుకున్నారు. అమెరికాలో ఐటి ఉద్యోగం చేస్తున్న సరోజ.. భర్త, ఏడేళ్ల కుమారుడు, రెండేళ్ల కుమార్తెతో కలిసి లాస్‌ఏంజెలెస్‌లో నివసిస్తున్నారు. ఫ్యాషన్ డిజైనర్ అయిన సరోజ మంచి డ్యాన్సర్ కూడా, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జిల్లా సఖినేటిపల్లికి చెందిన సరోజ తల్లిదండ్రులు రాంబాబు, పార్వతి ఉద్యోగరీత్యా విశాఖలో స్థిరపడ్డారు. ❑

# మరుగుజ్జు బిడ్డ అమ్మకు ఇచ్చిన కానుక..



**వైకల్యం ఆమెని కుదురుగా కూర్చోనిచ్చేది కాదు. మరుగుజ్జు రూపం. ఏ పనైనా పడుకొనే చేయాల్సిన దయనీయత. అలాంటి అమ్మాయిని పసిబిడ్డగానే భావించి కాలేజీ వరకూ మోసుకెళ్లిన ఆ అమ్మకు ఆ బిడ్డ ఇచ్చిన కానుకేంటో తెలుసా! యూజిసినెట్‌లో 99.31 శాతం మార్కులు ఇంతకంటే ఆ అమ్మకు ఏం కావాలి?**

**నేను కడుపులో పడగానే..** భూమ్మీదకు ఎప్పుడెప్పుడు వస్తానా? బుజ్జి బుజ్జి అడుగులు వేస్తూ ఎప్పుడు సందడి చేస్తానా అని అమ్మ ఎంతగానో ఎదురు చూసిందట. అయితే పుట్టాక చూసి అమ్మ ఎంత కుమిలిపోయిందో నాకే తెలుసు. ఆ బాధను కొంతైనా తగ్గించాలంటే నేను ఉన్నతంగా స్థిరపడాలనుకున్నా' అంటోంది పియాషా. అందుకే ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకుని బోధనా వృత్తిలో స్థిరపడటానికి బాటలు వేసుకుంటోంది. ఆ ప్రయత్నంలోనే 'యూజిసి నెట్' రాసింది. 99.31 శాతం స్కోరుతో శభాష్ అనిపించింది.

**వదిలించుకోమన్నారు...** పియాషా వాళ్ల నాన్న ఉత్తమ్ మహల్దార్ కోల్‌కతాలో పోలీసు. తల్లి సుప్రియా. తను గర్భంలో ఉన్నప్పుడే 'ఫోకో మెలియా' అనే వ్యాధి బారిన పడింది. దాంతో చేతులూ, కాళ్లూ, మరుగుజ్జు ఆకృతిలో ఉండిపోయాయి. నడవడం కాదు కదా, ఏ సాయమూ లేకుండా పట్టుమని ఒక్క నిమిషమూ కూర్చోలేదు. దాంతో అమ్మే అన్నీ తానయ్యింది. చాలామంది ఆ పసిబిడ్డని వదిలించుకోమంటూ సలహాలు ఇచ్చారు. అయినా సరే. అమ్మ మనసు మారలేదు. ఆ తండ్రీ బరువనుకుని వదిలేయాలనుకోలేదు.

**వీపున మోస్తూ...** పియాషాకి చిన్నప్పటి నుంచీ జ్ఞాపకశక్తి ఎక్కువ. తమ్ముడు చదువుతుంటే.. విని ఇట్టే గుర్తు పెట్టుకునేది. అది గమనించారు అమ్మా నాన్న. అయితే బళ్లో చేర్పించడానికి భయపడ్డారు. ఆమె తపనని చూసి ఎంత తిరిగినా, ఏ బడిలోనూ చేర్చుకలేదు. చివరికి ఓ ప్రభుత్వ పాఠశాల హెడ్‌మాస్టారు పెద్ద మనసు చేసుకున్నారు. అదే పియాషా జీవితాన్ని మలుపు తిప్పింది. రోజూ అమ్మ సుప్రియ తనని వీపున మోస్తూ బడికి తీసెకెళ్లి, తీసుకొచ్చేది. అక్కడ తను బెంచీ మీద పడుకునే పాఠాలు వినేది. పరీక్షలు రాసేటప్పుడూ ఇలానే. సైన్స్ చదవాలన్నది పియాషా కల. కానీ



ప్రాక్టికల్స్, ల్యాబొరేటరీల్లో ఇబ్బందని ఆర్ట్స్‌లో చేరింది. ఎంత కష్టమైనా ఏ రోజూ కాలేజీ మానలేదు. ఇంటర్ రెండో ఏడాదిలో తరగతి గది మొదటి అంతస్థులోకి మారింది. తనని మోసుకెళ్లడానికి అమ్మ పడే ఇబ్బంది గమనించి.. ఇంట్లోనే చదువు కుంది. 75 శాతం మార్కుల తో పాసయింది. సహాయ కుడి సాయం తీసుకునే అవకాశం ఉన్నా పరీక్షలన్నీ సొంతగానే రాసింది అలాగే డిగ్రీ,కల్యాణీ యూనివర్సిటీ లో ఎమ్మే చదివింది. ఇప్పుడు పిహెచ్‌డి చేయనుంది. ఇన్ని అడ్డంకుల్నీ చిరునవ్వుతో అధిగమించిన ఆమె కన్నా స్ఫూర్తి ప్రదాత ఎవరుంటారు? ❑

# చలిలో బుజ్జాయి చర్మం జాగ్రత్త..

**చలి గాలులు పెరుగుతున్నాయి. వీటితో పాపాయి చర్మం పొడారే ప్రమాదం ఉంది. దీంతో దురద, పగుళ్ల వంటి పలు చర్మ సమస్యలు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాయి. ఈ చలి కాలంలో పాపాయి సున్నితమైన చర్మాన్ని సంరక్షించాలంటే ఏం చేయాలో చెబుతున్నారు నిపుణులు..**




ఏడాదిలోపు పాపాయి చర్మం మృదువుగా, సున్నితంగా ఉంటుంది. అందుకే చాలా జాగ్రత్తగా చూసుకోవాలి. గోరు వెచ్చని నీటితోనే స్నానం చేయించాలి. అరగంట ముందు గోరువెచ్చని కొబ్బరినూనెను ఒళ్లంతా రాసి మృదువుగా మర్దనా చేయాలి. దీంతో రక్తప్రసరణ మెరుగ్గా జరిగి, చర్మాన్ని తేమగా మారుస్తుంది. లేదంటే చలిగాలులకు పాపాయి చర్మం త్వరగా పొడిబారి దురద మొదలవుతుంది.

**తేమగా...** చలికాలంలో సబ్బుతో బుజ్జాయిని స్నానం చేయించకూడదు. సహజపదార్థాలైన పెసరపిండిలో కొన్ని చుక్కల నీటిని కలిపి పేస్టులా చేసి ఒంటికి రాయాలి. చేతులను తడిచేసుకొని మృదువుగా ఒంటినంతా మర్దనా చేసి స్నానం చేయిస్తే చాలు. చర్మ కణాల్లోని మురికి దూరమై, శుభ్రపడి తేమగానూ ఉంటుంది. మెత్తని కాటన్ వస్త్రంతో తుడిచి, అరచేతిలోకి నాలుగుచుక్కల బాదంనూనె తీసుకొని పాపాయి ఒంటికంతా మృదువుగా రాయాలి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేసి పొడారడాన్ని తగ్గిస్తుంది.

**ఓట్‌మీల్‌తో...** కప్పు ఓట్స్‌ను మిక్సీలో వేసి మెత్తని పొడిగా చేసి జల్లించి నీటిని కలిపి పేస్టులా చేయాలి. చిన్న టబ్‌లో గోరువెచ్చని నీటిని నింపి అందులో ముందుగా చేసి ఉంచిన ఓట్స్ ముద్దను నీటిలో కలపాలి. ఆ తర్వాత ఈ నీటిలో బుజ్జాయిని కూర్చోబెట్టి మృదువుగా రుద్దాలి. మరోసారి గోరువెచ్చని నీటితో స్నానం చేయిస్తే, చర్మం తేమగా, మృదువుగా మారుతుంది.

**మాయిశ్చరైజర్‌తో..** స్నానం తర్వాత రాసే మాయిశ్చరైజర్‌ని ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు. దీనివల్ల రసాయనాల బాధ తప్పుతుంది. కప్పు చొప్పున ద్రాక్ష గింజల నూనె, బాదం, ఆలివ్ ఆయిల్‌ను గిన్నెలోకి తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమానికి రెండు లేదా మూడు విటమిన్ ఈ గుళికలు కట్ చేసి వేసి మరోసారి కలిపి పొడి గాజుసీసాలో నింపాలి. ఇది రెండు వారాల పాటు నిల్వ ఉంటుంది. యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉండే ఈ మాయిశ్చరైజర్‌తో పాపాయి చర్మానికి అవసరమైన పోషకాలు అందుతాయి. స్నానం తర్వాత మృదువుగా ఈ నూనెతో మర్దనా చేస్తే చాలు. చర్మం పొడిబారదు. ❑

## చెలి చిట్కా



గట్టిపడిన బూట్‌పాలిష్‌కు కొద్దిగా టర్పంటైన్ చేరిస్తే చాలు.. మళ్లీ సులువుగా వాడుకోవచ్చు.

# అందాన్ని పెంచే నూనెలు ..



పెంపొందించుకోవడానికి మనం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటాం. ఇంట్లో పాటించే చిట్కాలతో పాటు పార్లర్‌లో ఫేషియల్స్, క్లెన్సింగ్, బ్లీచింగ్.. వంటివి చేయించుకుంటాం. కానీ మీరెప్పుడైనా సహజసిద్ధమైన నూనెల్ని ఉపయోగించారా? ఎందుకంటే ఇవి చర్మానికి పోషణ నందించి లోలోపలి నుంచి చర్మానికి మెరుపును అందిస్తాయి. తద్వారా చర్మం మరింత ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఇంతకీ అందాన్ని సంరక్షించే న్యాచురల్ ఆయిల్స్ ఏంటి? వాటివల్ల కలిగే ప్రయోజనాలేంటి తెలుసుకుందాం.

**రోజ్ అయిల్...** పొడి చర్మం, సున్నితమైన చర్మం కలిగిన వారికి రోజ్ ఆయిల్ బాగా నప్పుతుంది. కొంతమందికి చిన్న వయసులోనే చర్మం ముడతలు పడిపోతూ ఉంటుంది. ఇలా జరగడానికి చర్మ కణాలు దెబ్బతినడం కూడా కారణం కావచ్చు. రోజ్ ఆయిల్‌లోని యాస్ట్రింజెంట్ గుణాలు దెబ్బతిన్న చర్మ కణాలను రిపేర్ చేస్తాయి. అలాగే ఈ నూనెలో ఉన్న యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఫ్రీరాడికల్స్‌ని తొలగించి చర్మం ముడతలు పడకుండా కాపాడతాయి. ఫలితంగా చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది.



**చందనం నూనె...** చందనం నూనెతో ముఖంపై ఏర్పడిన ముడతలు, గీతలను తొలగించుకోవచ్చు. అలాగే చందనంలో ఉన్న పోషకాలు చర్మాన్ని మృదువుగా మారుస్తాయి. దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకి కూడా రాసుకోవచ్చు. ఫలితంగా వెంట్రుకలు మృదువుగా మారడంతో పాటు నల్లగా నిగనిగలాడతాయి.



**యూకలిప్టస్ నూనె....** అందం విషయంలో దాదాపు మహిళలందరూ ఎదుర్కొనే సమస్య మొటిమలు. వీటిని తగ్గిచడంలో యూకలిప్టస్ నూనె ప్రభావవంతంగా పనిచేస్తుంది. దీనిలో ఉన్న యాంటీ బ్యాక్టీరియల్ గుణాల కారణంగా చర్మానికి బ్యాక్టీరియా వల్ల ఎలాంటి ఇన్ఫెక్షన్లు సోకకుండా కాపాడుతుంది.

**క్యారట్ సీడ్ నూనె...** క్యారట్ సీడ్ నూనెలో ఉన్న కెరోటినాయిడ్స్ ఎండ ప్రభావానికి గురైన చర్మాన్ని తిరిగి మామూలు స్థితికి తీసుకొస్తాయి. అలాగే దీనిలో ఉండే డీటాక్సిఫికేషన్ గుణాల వల్ల మొటిమలు తగ్గుముఖం పట్టడంతో పాటు ఎగ్జిమా, సొరయాసిస్ లాంటి చర్మ వ్యాధుల నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది.

**అవకాడో నూనె....** అవకాడో నూనెలో విటమిన్లు 'ఎ, ఇ' ఉంటాయి. ఇవి చర్మానికి పోషణనిచ్చి ఛాయ పెరిగేలా చేస్తాయి. అలాగే ఈ నూనెలోని పోషకాలు శరీరంలో కొలాజెన్ ఉత్పత్తిని ప్రేరేపిస్తాయి. ఫలితంగా చర్మం ఎప్పుడూ యవ్వనంగా కనిపిస్తుంది. అలాగే ఈ నూనెతో మర్దన చేసు కోవడం వల్ల వయసు ప్రభావం చర్మంపై పడకుండా జాగ్రత్తపడచ్చు. ❑



# కెరీర్‌లో బ్రేక్ తీసుకున్నారా?

ఈ రోజుల్లో చాలామంది మహిళలు మూసధోరణులు, గ్లాస్ సీలింగ్స్ బద్దలుకొడుతూ తమదైన ప్రతిభతో ముందుకు వెళుతున్నారు. అయితే వివిధ కారణాల వల్ల మధ్యలోనే ఉద్యోగాన్ని వీడుతున్నవారు కూడా ఉంటున్నారు. ఓ సర్వేలో ప్రతి 10 మందిలో ఏడుగురు మహిళలు ఉద్యోగం వీడుతున్నారని వెల్లడైంది. దీనికి పని వేళలు అనుకూలంగా లేకపోవడంతో పాటు ప్రసవానంతరం విరామం తీసుకోవడం వంటి కారణాలూ ఉంటున్నాయి. ఇలాంటి వారు ఫ్రీ లాన్సింగ్, వర్క్ ఫ్రం హోమ్ ద్వారా ఇంటి దగ్గరే పనిచేసుకోవచ్చని అంటున్నారు నిపుణులు. అలాంటి అనువైన కొన్ని ఉద్యోగాల గురించి తెలుసుకుందాం..

**వర్చువల్ అసిస్టెంట్..** తల్లైన తర్వాత పిల్లల బాధ్యతలను చూసుకునే క్రమంలో ఆఫీస్‌కు వెళ్లే అవకాశం తక్కువగా ఉంటుంది. ఇలాంటివారు తిరిగి కెరీర్ ప్రారంభించడానికి ఇంటి దగ్గరే ఉండి చేసే ఉద్యోగాలు ఎంతో ఉపయోగపడతాయి. ఇందులో వర్చువల్ అసిస్టెంట్ ఒకటి. దీనిని పూర్తిగా ఇంటి దగ్గరే ఉండి చేసుకోవచ్చు. వర్చువల్ అసిస్టెంట్ వ్యక్తిగతంగా లేదా బృందాలకు అడ్మినిస్ట్రేటివ్ సహాయాన్ని అందిస్తుంటారు. ఈ-మెయిల్స్ పంపడం, సోషల్ మీడియా ఖాతాలు నిర్వహించడం, వివిధ కార్యక్రమాలు, పర్యటనలకు సంబంధించిన వివరాలను షెడ్యూల్ చేయడం వంటివి ఇందులో భాగంగా ఉంటాయి. కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఉన్నవారికి ఈ ఉద్యోగం సరైన ఎంపిక. దీనిని పార్ట్‌టైమ్ లేదా ఫుల్‌టైమ్‌గానూ చేయచ్చు.



**గ్రాఫిక్ డిజైనర్...** గ్రాఫిక్ డిజైనింగ్‌లో మంచి ఉపాధి అవకాశాలు న్నాయి. గ్రాఫిక్ డిజైనింగ్ సాఫ్ట్‌వేర్‌లపై అవగాహన ఉండి, సృజనాత్మకంగా ఆలోచించే వారికి ఇది మంచి అవకాశంగా మారుతుంది. గ్రాఫిక్ డిజైనర్లు వినియోగదారులను ఆకర్షించే లోగోలు, బ్రోచర్లు, బ్యానర్లను డిజైన్ చేస్తుంటారు. అలాగే వివిధ వెబ్‌సైట్లకు డిజైనింగ్ సపోర్ట్ కూడా ఇస్తుంటారు. ఈ నైపుణ్యాలు ఉన్నవారు ఇంటి దగ్గరే ఉండి ఫ్రీ లాన్సింగ్ చేసుకునే అవకాశం ఉంటుంది. అనువైన పనివేళలు కావాలనుకునేవారు దీనిని ఎంచుకోవచ్చు. ❑

# పొట్ట తగ్గించేస్తాయ్!

**బరువున్న వాళ్లకే కాదు.. సన్నగా ఉన్న అమ్మాయిలకూ పొట్ట దగ్గర కొవ్వు పెద్ద**



**సమస్యే! చీర, జీన్స్ ఏది వేసుకున్నా ఎబ్బెట్టుగా కనిపిస్తుంది. పని, మారుతున్న జీవన శైలీ ఇందుకు కారణమే. తగ్గించుకోవాలా.. ఇవి సాయపడతాయి.**

**మెంతులు ..** జీర్ణప్రక్రియను మెరుగు పరచడంతోపాటు బరువును తగ్గించడంలోనూ సాయపడతాయి. వీటిలో ఉండే గ్యాలక్టోమనన్ ఎక్కువసేపు కడుపు నిండిన భావనను కలిగించి, త్వరగా ఆకలవ్వకుండా చేస్తుంది. మెటబాలిజమ్‌ను మెరుగుపరచి పొట్టతోపాటు ఇతర అవయవాల్లోని అదనపు కొవ్వు తగ్గేలా చేస్తాయి. వీటిని రోజూ ఆహారంలో చేర్చుకుంటే సరి.

**జాజికాయ..** వంటకాల రుచిని పెంచడంలో సాయపడే ఈ సుగంధ ద్రవ్యంలో ఔషధ గుణాలెక్కువ. శరీరంలో పేరుకొన్న కొవ్వును తగ్గించడంతోపాటు సుఖ నిద్రనీ అందిస్తుంది. దీనిపొడిని ఆహారంగా లేదా నీటిలో కలిపి తాగినా ప్రయోజనకమే.

**దాల్చినచెక్క...** ఉదయాన్నే టీ, నీటితో కలిపి.. ఎలా తీసుకున్నా ఆరోగ్యదాయకమే. దీనిలోని యాంటీ



వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు చాలా జబ్బుల్ని దరి చేరనీయవు. యాంటీ ఆక్సిడెంట్లు మెటబాలిజమ్‌ను మెరుగుపరచి కొవ్వును తగ్గించడంలో సాయపడతాయి.

**సోంపు..** భోజనమయ్యాక కాస్త సోంపు తింటే గానీ చాలామందికి తృప్తిగా అనిపించదు. దీనిలో ఫైబర్, విటమిన్‌సి, ఐరన్, పొటిషియం ఉంటాయి. భోజనానికి అరగంట ముందు దీనితో చేసిన టీ లేదా సోంపును నేరుగా తీసుకున్నా ఆకలిని తగ్గిస్తుందట. తద్వారా కొవ్వు కరిగేలా చేస్తుంది. వృద్ధాప్య ఛాయల్ని, గుండె జబ్బుల్ని దూరంగా ఉంచుతాయి. ❑

# క్యాలీఫ్లవర్ సూప్‌తో ప్రయోజనాలెన్నో!

తేలికగా జీర్ణమయ్యే సూప్‌లను ఏ కాలంలోనైనా ఇష్టంగా లాగించేస్తుంటారు చాలామంది. చికెన్, మటన్.. వంటి వాటితో పాటు రకరకాల కూరాయలతో తయారుచేసే సూప్‌లు ఆరోగ్యానికి చాలా మంచివి. అలాంటి వాటిల్లో క్యాలీఫ్లవర్ సూప్ కూడా ఒకటి. ఫైబర్ పుష్కలంగా ఉండే దీనిని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. పైగా దీని తయారీకి పెద్దగా శ్రమించాల్సిన అవసరం కూడా లేదు. మరి ఈ రుచికరమైన సూప్ తయారీ గురించి మనమూ తెలుసుకుందాం రండి..



**క్యాలీఫ్లవర్ సూప్...**

కావాల్సిన పదార్థాలు : క్యాలీఫ్లవర్ - 300 గ్రాములు, ఉల్లిపాయ- ఒకటి, వెల్లుల్లి - 10 నుంచి 12 రెబ్బలు

3. రెడ్ చిల్లీఫ్లేక్స్-అర టీస్పూన్, ఆలివ్ నూనె - 2 నుంచి 3 టేబుల్ స్పూన్లు, వెన్న-ఒక టేబుల్ స్పూన్, వెజిటబుల్ స్టాక్ 'కూరగాయలు ఉడికించిన నీరు) - 4 కప్పులు, ఛీజ్-పావు కప్పు, ఫ్రెష్ క్రీమ్-2 టేబుల్ స్పూన్లు, ఒరెగానో ఆకు, నల్ల మిరియాలు పొడి, ఉప్పు- రుచికి సరిపిడినంత.

**తయారీ విధానం :...** క్యాలీఫ్లవర్ ముక్కలు, ఉల్లిపాయ, వెల్లుల్లి, నల్ల మిరియాల పొడి, చిల్లీఫ్లేక్స్‌ను తీసుకోవాలి. వీటికి ఆలివ్ నూనెను కలిపి సుమారు 200 డిగ్రీల వద్ద 10-15 నిమిషాల పాటు వేయించాలి. వీటిని ఓ బౌల్‌లోకి మార్చుకోవాలి. అప్పుడు వెన్న, ఒరెగానో ఆకు, వెజిటబుల్ స్టాక్ కలిపి అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. క్యాలీఫ్లవర్ ముక్కలు బాగా ఉడికిన తర్వాత ఎలక్ట్రిక్ బ్లెండర్ సహాయంతో మెల్లగా బ్లెండ్ చేయాలి. ఆ తర్వాత ఛీజ్, క్రీమ్ వేసి బాగా కలిసిపోయేవరక ఉడికించాలి. చివరగా సర్వింగ్ బౌల్‌లోకి సూప్ తీసుకుని ఆలివ్ నూనె, మిగిలిపోయిన క్రీమ్, వేయించిన క్యాలీఫ్లవర్ ముక్కలు, వెల్లుల్లి, చిల్లీఫ్లేక్స్‌తో గార్నిష్ చేస్తే, రుచికరమైన క్యాలీఫ్లవర్ సూప్ సిద్ధం.

**ఆరోగ్య ప్రయోజనాలు...** క్యాలీఫ్లవర్ సూప్‌ను ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోనాలున్నాయి.

- శరీరంలో చెడు కొవ్వును కరిగించే లక్షణాలు క్యాలీఫ్లవర్‌లో సహజంగా ఉంటాయి.
- ఇందులోని ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు మలబద్ధకం లాంటి జీర్ణ సంబంధ సమస్యలను దూరం చేస్తాయి.
- విటమిన్-బి, సి, కెలతో పాటు క్యాల్షియం, ఐరన్, పొటాషియం, మెగ్నీషియం తదితర పోషకాలు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియా, యాంటీ వైరల్ గుణాలు అధికంగా ఉంటాయి. ఇవి వివిధ రకాల ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని కాపాడతాయి.
- ఇందులోని సల్ఫోరఫేన్ అనే యాంటీఆక్సిడెంట్ వివిధ రకాల క్యాన్సర్లు, గుండె జబ్బులను నివారిస్తుందని వివిధ అధ్యయనాల్లో తేలింది.
- దీనిలోని కొలీన్ మెదడు పనితీరుని మెరుగుపరచడంతో పాటు అల్జీమర్స్ లాంటి సమస్యలు రాకుండా రక్షణ కలిగిస్తుంది. ❑



## ఆధ్యాత్మికం



# మహామహిమాన్వితుడు

దేవతారాధనలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి ఆరాధన అత్యంత విశిష్టమైనది, శ్రేష్ఠమైనది. నిత్య జీవితంలో ఎదురయ్యే ఎన్నో విషమ సమస్యలు, అనారోగ్యాలు ఈ స్వామివారి ఆరాధనతో తీరిపోతాయని చెబుతారు. సుబ్రహ్మణ్యుడు షణ్ముఖుడు. అంటే ఆరు ముఖాలు కలిగినవారు. మార్గశిర షష్ఠి తిథినాడు ఆయన జన్మించాడు. కార్తికేయుడన్నా, కుమారస్వామి అన్నా, సుబ్రహ్మణేశ్వరుడు అనే పేర్లతో పిలవబడే శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మహామహిమాన్వితుడు. ఒక చేత్తో మహాశక్తి, మరో చేతిలో ప్రకాశ వంతమైన వజ్రాయుధం, ఇంకొక చేతిని కటికపైన వుంచి, మరొక చేతిని అభయ హస్తంగా దర్శనమిస్తాడు సుబ్రహ్మణ్యేశ్వరుడు. స్వామి వారిని నియమాలతో కూడిన దీక్షతో, అచంచల ఆత్మ విశ్వాసంతో, ప్రగాఢమైన భక్తి ప్రవత్తులతో శరణు వేడిన ప్రతి భక్తుని హృదయంలో అనిర్వచనీయమైన ఆనందానుభూతిని కలిగిస్తాడు. సుబ్రహ్మణ్య షష్ఠినాడు ఆయన్ని పూజిస్తే, మనం తలపెట్టిన కార్యాలన్నీ నెరవేతాయని భక్తుల నమ్మకం, ముఖ్యంగా సర్వదోషాలన్నీ తొలగిపోతాయంటారు. సంతానం లేనివారికి సంతానం కలుగుతుందని, నేత్ర, కర్ణ, కంఠ వ్యాధులన్నీ తొలగిపోతాయని చెబుతారు. నవగ్రహాలతో అంగారకుడు అని పిలువబడి కుజుడికి అధిదేవత సుబ్రహ్మణ్యేశ్వరుడు, ఈ స్వామిని పూజిస్తే, కుజదోషాలు పోతాయని, అలాగే ఋణ బాధలు తీరిపోతాయని భక్తుల విశ్వాసం.

**- కాయల నాగేంద్ర.**

# బాంబు పేలుడుతో ఇంగ్లండ్ జట్టుకు భద్రత పెంపు






**కరాచి:** సుదీర్ఘవిరామంతర్వాత పాకిస్థాన్లో ఇంగ్లండ్జట్టు టెస్టు క్రికెట్కు వచ్చింది. 2005లో పాక్గడ్డమీద టెస్టుసిరీస్ ఆడిన ఇంగ్లీష్ జట్టు మూడు టెస్టుల సిరీస్లో పాకిస్థాన్తో తలపడింది. రెండునెలలక్రితమే ఇంగ్లండ్జట్టు పాకిస్థాన్లో ఏడు టి20ల సిరీస్ ఆడింది. గత ఏడాదే ఇంగ్లండ్ జట్టు పాక్లో పర్యటించాలి. కానీ న్యూజిలాండ్ జట్టుభద్రతా కారణాలతో తొలి వన్డేకుముందే చివరినిమిషంలో తమ పర్యటనను రద్దుచేసుకోవడంతో ఇంగ్లండ్ కూడా రద్దుచేసుకుంది. ఇప్పటికే పాకిస్థాన్లో భద్రత అంతంతమాత్రంగానే ఉంది. పంజాబ్ప్రావిన్స్లోని వజీరాబాద్లో మాజీ ప్రధాని ఇమ్రాన్పై కాల్పులు జరపడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగిన సంగతి తెలిసిందే. 2008లో లాహోర్లోని గడాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక ఆటగాళ్ల వెళుతున్న బస్సుపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన తర్వాత పాకిస్థాన్లోక్రికెట్ ఆడేందుకు ఏదేశం కూడా సిద్ధపడలేదు. ఇపు డిపుడే పాక్లోక్రికెట్ ఆడేందుకు ప్రపంచదేశాలు ముందుకొస్తున్నాయి. ఇంగ్లండ్ పాక్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థబాంబు పేల్చింది. గతజూన్లోప్రభుత్వం కుదుర్చుకున్న కాల్పులవిరమణ ఒప్పందం రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దేశమంతటా దాడులుచేయాలని టిటిపి తన సభ్యులకు ఆదేశాలుజారీచేసింది. ఇంగ్లండ్జట్టు చేరుకున్న మరుసటి రోజే పాక్ తాలిబన్లు ఈ ప్రకటన చేయడం పిసిబిని కలవరపరుస్తోంది. పాకిస్థాన్ వ్యాప్తంగా ఇస్లాంను కరినంగా అమలుచేయడమే లక్ష్యమని టిపిపి 2007లో ఆవిర్భవించింది. వచ్చేనెల 1వ తేదీ రావల్పిండి వేదికగా టెస్టు ప్రారంభం అవుతుంది. తాలిబన్లు కాల్పులవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాలని చేసిన ప్రకటనతో ఇంగ్లండ్క్రికెటర్ల భద్రతను పాక్ప్రభుత్వం మరింత పటిష్టంచేసింది. ఇక జట్టుపరంగా పాక్లో బాబర్ఆజమ్, వమ్మద్రిజ్వాన్, సర్ఫరాజ్ అహ్మద్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అజహర్అలీ, ఫహీమ్ అష్రాఫ్, హారీస్ రవూఫ్, ఇమామ్ ఉల్హక్, మహ్మద్ అలీ, మహ్మద్నవాజ్; మహ్మద్ వసీం జూనియర్, నసీమ్షా, నౌమన్ ఆలీ, సల్మాన్ ఆలీ ఆఘా, సౌద్ షకీల్ షాన్మసూద్, జహీద్ ముమ్మూద్లుంటారు. ఇక ఇంగ్లండ్ జట్టులో బెన్స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, హ్యారీబ్రూక్, జాక్క్రాలీ, బెన్డకెట్, బెన్ఫోక్స్, విల్జాక్స్, కీటన్ జెన్నింగ్స్, జాక్లీచ్, లియామ్ లివింగ్స్టోన్, జెమీ ఓవర్టన్, ఒలిపోప్, ఒలిరాబిన్సన్, జోరూట్ మార్క్వుడ్లుంటారు.



## క్రికెట్ నాకెంతో ఇచ్చింది.. కొంతైనా తిరిగివ్వాలికదా!

### పాక్ వరద బాధితులకు బెన్స్టోక్స్ మ్యాచ్ఫీజు విరాళం

**లండన్:** ఇంగ్లండ్క్రికెట్జట్టు కెప్టెన్ బెన్స్టోక్స్ తన మంచి మనసును చాటుకున్నాడు. పాక్లో టెస్టుసిరీస్కు వచ్చిన ఈ బ్యాట్స్మాన్ తన మ్యాచ్ఫీజు మొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్లోభాగంగా తాను తీసుకోబోయే మ్యాచ్ఫీ మొత్తం వరదబాధితులకు ఇస్తున్నట్లు ట్వీట్చేసాడు. ఆట నాకు చాలా ఇచ్చింది. తిరిగి ఇవ్వాలికదా అంటూ తన మంచి తనం హుందా తనాన్ని చాటుకున్నాడు. 17 ఏళ్లతర్వాత పాక్లో ఓటెస్టుసిరీస్ ఆడేందుకు స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లండ్జట్టు ఆగడ్డమీద అడుగుపెట్టింది. ఈసిరీస్కోసం మొదటిసారి పాకిస్థాన్కు రావడం గొప్పగా ఉంది. ఆటపై బాధ్యతతోపాటు అదనపు బాధ్యతకూడా ఉంది. తోటి ఆటగాళ్లు, మాకు ఆతిథ్యం ఇస్తున్న ఆటగాళ్ల బాధ్యతలను పంచుకోవడం మనల్ని మరింతప్రత్యేకంగా మారుస్తుందని బెన్స్టోక్స్ తనపోస్టులో వెల్లడించాడు. ఈ టెస్టుసిరీస్నుంచి నామ్యాచ్ఫీజుమొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ఇస్తానని స్టోక్స్ ట్వీట్చేసాడు. మొదటి టెస్టు రావల్పిండిలో ఒకటవ తేదీ, రెండోటెస్టు ముల్తాన్లో డిసెంబరు తొమ్మిదినుంచి 13వరకూ మూడో టెస్ట్ కరాచిలో డిసెంబరు 17నుంచి 21వ తేదీవరకూ జరగనున్న సంగతి తెలిసిందే.

# ఒకేరోజు ముగ్గురు శ్రీలంక క్రికెటర్ల పెళ్లిళ్లు

**కొలంబో:** ముగ్గురు శ్రీలంక క్రికెటర్లు ఒకేరోజుపెళ్లిళ్లు చేసుకున్నారు.అదికూడా ఆఫ్ఘనిస్థాన్తో సిరీస్మధ్యలో కావడం విశేషం. ప్రస్తుతం శ్రీలంక జట్టు ఆఫ్ఘన్తో మూడు వన్డేల సిరీస్ ఆడుతుండగా రెండో వన్డే ముగిసాక మూడురోజుల రెస్ట్ లభించింది. ఈ బ్రేక్లో శ్రీలంక క్రికెటర్లు కసున్ రజిత, పతుమ్నిస్సక, చరిత్ అసలంకలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఈ ముగ్గురికి శ్రీలంక క్రికెట్బోర్డు ట్విట్టర్ద్వారా అభినందనలు తెలిపింది. పెళ్లి తంతు ముగిసిన తర్వాత శ్రీలంక జట్టు గ్రాండ్గా వేడుకలునిర్వహించింది. ఆటగాళ్లు హిందీ పాటలకు డ్యాన్స్చేస్తూ సరదాగా గడిపారు.పార్టీకి సంబంధించిన ఫోటోలు విడియోలను శ్రీలంకక్రికెటర్ లాహిరు మధుశంక షేర్చేసాడు. బాలీవుడ్ చార్ట్బస్టర్ దేశీ గర్ల్ పెళ్లికొడుకు రజితతోపాటు రమేష్ మెండిస్, ప్రవీణ్జయవిక్రమ, దిల్షాన్ ముదషంక,లసిత్ ఎంబల్దేనియా స్టెప్పులేస్తుండటాన్ని విడియోతీసారు. ఈస్టెప్పులు నెట్టింట్ వైరల్ అయ్యాయి. శ్రీలంక అఫ్ఘనిస్థాన్మధ్య చివరివన్డే బుధవారం క్యాండీలో జరగనుంది. తొలిమ్యాచ్లో ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించగా రెండోమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆఫ్ఘన్ జట్టు 1:0 ఆధిక్యంలో ఉంది. చివరిమ్యాచ్లో శ్రీలంక గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. తొలి వన్డేలో శ్రీలంక ఓడినప్పటికీ నిస్సంక 85 పరుగులతో ఒంటరిపోరాటంచేసాడు. అయిన4ఆ ఆతిత్యజట్టు 60 పరుగులతేడాతో ఓటమి పాలయింది.



## బిసిసిఐ సెలక్టర్లకోసం 50 దరఖాస్తులు




**న్యూఢిల్లీ:** చేతన్శర్మ నేతృత్వంలోని సెలక్షన్కమిటీని బిసిసిఐ రద్దుచేసిన సంగతి తెలిసిందే. కొత్త సెలక్టర్లకోసం దరఖాస్తులను ఆహ్వానించగా 50 మందికిపైగా దరఖాస్తుచేసారు. వీరిని సిఎసి ఇంటర్వ్యూచేసి ఎంపికచేయనున్నది. దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ఆరు గంటలతోముగిసింది. ఐదుపోస్టులకోసం 50మందికిపైగా దరఖాస్తు చేసారు. మాజీ లెఫ్ట్ ఆర్మ్స్పిన్నర్ మనిందర్సింగ్; మాజీ ఓపెనర్ శివ్సుందర్దాస్, వినోద్ కాంబ్లిలున్నారు. ఇక మాజీపేసర్ అజిత్ అగార్కర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే అగార్కర్ దరఖాస్తుచేసిందీ లేనిదీ తెలియలేదు. ముంబయి జోన్నుంచి కాంబ్లితోపాటు సీనియర్ముంబయి జట్టు ప్రస్తుత ఛైర్మన్ సలీల్ అంకోలా, మాజీ వికెట్కీపర్ సమీర్లు దరఖాస్తుచేసారు. 50 మందిలో మనిందర్సింగ్ 35 టెస్టులు, 59 వన్డేలు,ఎస్ఎస్దాస్ 21 టెస్టులు, నాలుగు వన్డేలు ఆడినట్లు అందరికీ తెలిసిందే. వినోద్కాంబ్లి 17 టెస్టులు, 104 వన్డేలు ఆడాడు. మనిందర్సింగ్ 2021లోనూ దరఖాస్తుచేయగా ముఖాముఖిపోటీలో అర్హత సాధించలేదు. మదన్లాల్ నాయకత్వంలోని క్రికెట్ సలహా కమిటీ చేతన్శర్మకు మొగ్గుచూపించింది. చేతన్, మనిందర్ ఒకేకాలంలో క్రికెట్ ఆడారు. ఈసారి సెలక్టర్పదవికోసం దరఖాస్తుచేసానని మనిందర్జెప్పాడు. దక్షిణజోన్నుంచి హైదరాబాద్ మాజీ స్పిన్నర్ కున్వాల్జీత్సింగ్ దరఖాస్తుచేసారు.

# టి20 జట్టు ప్రక్షాళనపై బిసిసిఐ కసరత్తు




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్లో టీమిండియా సెమీస్లోనే ఇంటిదారిపట్టడంపై సీరియస్గా ఉన్న బిసిసిఐ టి20 జట్టులో పూర్తి ప్రక్షాళనకు నిర్ణయించింది. సీనియర్లను పూర్తిగ ఆపక్కన పెట్టి వచ్చే టి20 ప్రపంచకప్నాటికి కుర్రాళ్లతో పోరుకు సిద్ధంకావాలనినిర్ణయించింది. సీనియర్ల భవిష్యత్తుపై హెడ్కోచ్ రాహుల్ద్రవిడ్ మౌనంగా ఉన్నప్పటికీ టి20లనుంచి సీనియర్లను తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. టి20ల్లో జట్టు పగ్గాలను హార్ధిక్ పాండ్యకు అప్పగిస్తారని అంచనా వేస్తున్నారు. జట్టులోని సీనియర్లు టెస్టులు, వన్డేలపై ఫోకస్పెడతున్నారు. క్రికెటర్లు ఎవరినీ రిటైర్కావాలని కోరకపోయినా నెమ్మదిగా దశలవారీగా సీనియర్ ఆటగాళ్లను టి20లనుంచి పక్కనపెట్టిఫ్రెష్ టీమ్ను 2024 టీ20 ప్రపంచకప్కి రెడీచేయాలని బిసిసిఐ నిర్ణయించింది. రిటైర్మెంట్ అనేది క్రికెటర్ల వ్యక్తిగతమని 2023లో పెద్దగా టి20 సిరీస్లేవీ లేవని, సీనియర్లు చాలామంది వన్డేలు టెస్టుమ్యాచ్ల్లోఫోకస్పెడతారని బిసిసిఐ అధికారి చెప్పారు. రిటైర్కావొద్దనుకుంటే రిటైర్మెంట్ప్రకటించాల్సిన పనిలేదని, వచ్చే ఏడాది చాలామంది సీనియర్లు టి20లు ఆడబోరని ఆయన అన్నారు. 2023లో వన్డేవరల్డ్కప్తో ఫోకస్మొత్తం 50వ ఓవర్ల ఫార్మాట్పై ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న భారత్ఫేవరేట్గా బరిలోకి దిగుతుంది. టి20ల్లోలాగే ఇప్పటికీ వన్డేల్లోనూ టీమిండియాకు కచ్చితమైన ప్లేయింగ్ ఎలెవన్ లేకపోవడం సమస్యగా మారనున్నది. 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లను టి20లనుంచి తప్పిస్తారని గతంలోకూడా ప్రచారంజరిగింది. అదేజరిగితే రోహిత్శర్మ, విరాట్కోహ్లితోపాటు సూర్యకుమార్యాదవ్సైతం టి20లకు దూరం కావాలి. బంగ్లాదేశ్తో సిరీస్ముగిసిన తర్వాత టి20 కెప్టెన్సీనుంచి రోహిత్ వైదొలిగే ఛాన్స్లేకపోలేదు.

# ఫిఫా స్టేడియంలోకి దూసుకొచ్చిన నిరసనకారుడు



**దోహా:** ఇరాన్లో హిజబ్ వ్యతిరేకంగా మహిళల హక్కులకోసం జరుగుతున్న పోరాటం ఇప్పుడు ప్రపంచకప్టోర్నీకి తాకింది. సోమవారం పోర్చుగల్, ఉరుగ్వేమధ్య జరుగుతున్న మ్యాచ్లో ఒక వ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చి ఇరాన్ ఆందోళనలు సహా పలు అంశాలపై నిరసన తెలిపాడు. మ్యాచ్రెండో అర్థభాగంలో ఓవ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చాడు. ఇరాన్ మహిళలను గౌరవించండి అని రాసి ఉన్న టీషర్ట్ధరించి రెయిన్బో రంగులజెండాపట్టుకుని దాదాపు 30 సెకన్లపాటు మైదానంలో పరుగెత్తాడు. ఆతడి టీషర్ట్ ముందుభాగంపై సేవ్ ఉక్రెయిన్ అని కూడా రాసి ఉంది. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది వెంబడించి మైదానం వెలుపలికి తీసుకొచ్చారు. ప్రపంచకప్పుచుట్టూ ఏంజరుగుతుందో మాకు తెలుసు. ఇలాంటి ఘటనలు మామూలే. ఆ నిరసనకారుడి ఉద్దేశ్యాన్ని మేం అర్థంచేసుకున్నాం. మనందరం ఇరాన్, ఇరాన్మహిళలకు మద్దతుగా ఉన్నాం. ఇలాంటివి మరోసారి జరగవని ఆశిస్తున్నాం అని పోర్చుగల్ ఆటగాడు రూబెన్ అన్నాడు. మైదానంలో నిరసన చేపట్టిన వ్యక్తిని ఇటలీకి చెందిన మారియో ఫెర్రీగా గుర్తించారు. గతప్రపంచకప్టోర్నీల్లోకూడా ఆతడు అలాగే నిరసనలు చేసాడన్నారు. స్వలింగ సంపర్కం ఖతార్లో చట్టవిరుద్ధం. వారి హక్కులకోసం ఇలా రెయిన్బో జెండాతో ఈప్రపంచకప్లో నిరసనలు చేపట్టడం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది.

# బిలియనీర్స్లో కొత్తగా 9 మంది!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అసాధారణంగా ఉన్నప్పటికీ కుబేరుల సంపద మాత్రం పెరుగుతూనే ఉంది. ఫోర్బ్స్ 100 మంది సంపన్నుల ఉమ్మడి విలువ 25 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 800 బిలియన్ డాలర్లకు చేరకుంది. రూపాయి బలహీనపడుతున్న తరుణంలో కొంత ప్రతికూల వాతావరణం ఉంది. తొలిపది మంది సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ రూ.1,211,460.11 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. 2022లో తొలిసారిగా భారతదేశంలో ధనవంతుల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ విలువ రూ.7,10,732.26 కోట్లుగా ఉంది. 2013 తర్వాత తొలిసారిగా ఆయన రెండవ స్థానానికి దిగజారారు. ఇక మూడవ స్థానంలో డీమార్ట్ రిటైల్ చైన్ అధిపతి రాధాకిషన్ ధమానీ రూ.2,22,908.66 కోట్ల సంపదతో నిలిచారు. ప్రస్తుతం డీమార్ట్ కంపెనీ దేశవ్యాప్తంగా 271 రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ తయారీదారు సిరమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా చైర్మన్ సైరప్ పూనావాలా ఆస్తుల విలువ రూ.1,73,642.62 కోట్లుగా ఉంది. హెచ్సిఎల్ టెక్నాలజీస్ చైర్మన్ శివ్ నాడార్ నాలుగో స్థానంలో రూ.1,72,834.97 కోట్ల సంపదను కలిగి ఉన్నారు. ఒపి జిందాల్ గ్రూప్ చైర్మపర్సన్ మాత్రమే మహిళా బిలియనీర్ సావిత్రి జిందాల్ మొత్తం ఆస్తుల విలువ రూ.1,32,452.97 కోట్లుగా ఉంది. టాప్ పది మందిలో ఉన్న సన్ఫార్మాస్యూటికల్స వ్యవస్థాపకుడు దిలీప్ షాంఘ్వీ నికర విలువ 1,25,184.21 కోట్లుగా ఉంది. ఇక ఎనిమిదో స్థానంలో ఉన్న హిందూజాబ్రదర్స్ ఆస్తుల విలువ రూ.1,22,761.29 కోట్లుగా ఉంది. తొమ్మిదో స్థానంలో టెక్స్టైల్స్ నుంచి సిమెంట్ వరకు అనేక వ్యాపారాలను కలిగి ఉన్న కుమార మంగళం బిర్లా ఆస్తుల నికర విలువ ఫోర్బ్స్ ప్రకారం రూ.1,21,146.01కోట్లుగా ఉంది. చివరగా బజాజ్ కుటుంబం రూ.1,17,915.45కోట్ల ఆస్తులతో పదవస్థానంలో నిలిచింది. 2022 ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా తొమ్మిదిమంది చోటు సంపాదించుకున్నారు. ఫల్గుణి నాయర్ జాబితాలో 44వ స్థానంలో ఉండగా, ఎథ్నిక్ గార్మెంట్ మేకర్ రవి మోడీ 50వ స్థానంలో నిలవగా, మెట్రోబ్రాండ్లను లిస్ట్ చేసిన షూ మేకర్ రఫీక్ మాలిక్ 89వ స్థానంలో ఉన్నారు.




# పెట్రోడీజిల్ ధరలు ఇలా..

**ముంబై, నవంబరు 29:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్లో బ్యారెల్ ఒక్కింటికి 84.05 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియల్లో ఈ ధర 77.24 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్ల రెండు నుంచి మూడు డాలర్ల మేర పెరుగుదల కనిపించింది. ఇదివరకటితో పోలిస్తే ఈ ధర చాలా తక్కువే. ఈ పరిస్థితుల మధ్య ఆయిల్ కంపెనీలు పెట్రోల్ డీజిల్ ధరలు జారీచేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.27 నుంచి 94.28కి తగ్గింది. కోల్కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో లీటరు పెట్రోల్ ధర రూ.101.24, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38లుగా రికార్డయింది. అహ్మదాబాద్లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38లుగా రికార్డయింది. హైదరాబాద్లో పెట్రోల్ రూ.109.66 డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ 107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్లోనూ లాభపడ్డాయి. మంగళవారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేశాయి. సెన్సెక్స్ 62,887.40 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 177.84 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ కూడా 55.30 పాయింట్లు పెరిగి 18,618.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.67 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, సన్ఫార్మా, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, హెచ్సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్సర్వ్, మారుతి సుజుకి, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్టి, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్టెల్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ స్థిరంగా నమోదవడం వంటివి మార్కెట్లకు దోహదం చేశాయి. మరోవైపు మంగళవారం ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి దిగ్గజషేర్లు రాణించడం కూడా మార్కెట్లకు అండగా నిలిచింది. గత రెండు రోజుల్లో జెకె టైర్ స్టాక్ ధర 18శాతానికిపైగా లాభపడింది. గత ఐదు నెలల్లో ఈ స్టాక్ విలువ రెండింతలు కావడం విశేషం. ఇంట్రాడేలో ఈ షేరు 3.5శాతం పెరిగి రూ.204 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరకు 0.90 శాతం పెరిగి రూ.195.30 వద్ద నిలిచింది. భవిష్యత్తు వృద్ధి ఆందోళనల నేపథ్యంలో లారస్ ల్యాబ్ షేర్లకు మంగళవారం అమ్మకాల సెగ తగిలింది. దీంతో షేరు ధర 9.29 శాతం క్షీణించి రూ.408.50 వద్ద నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు ప్రైవేట్ రంగ బ్యాంకుగానే కొనసాగుతుందని ఆర్థికశాఖ పునరుద్ఘాటించిన నేపథ్యంలో సంస్థ షేరు గత నాలుగు రోజుల్లో 15శాతం పెరిగింది. ఇంట్రాడేలో 55.60 రూపాయల వద్దకు చేరి యేడాది గరిష్టాన్ని అధిగమించింది.




# హెచ్సిఎల్ టెక్కు స్విస్ సంస్థ భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** స్విట్జరాండ్ కంపెనీ ఎస్ఆర్ టెక్నిక్స్ నుంచి కొన్నేళ్లపాటు అమల్లో ఉండే కాంట్రాక్ట్ను కుదుర్చుకున్నట్లు దేశీయ ఐటి దిగ్గజం హెచ్సిఎల్ టెక్నాలజీ తాజాగా పేర్కొంది. ఆర్డర్లో భాగంగా టెక్నిక్స్ కార్యకలాపాలను డిజిటల్ రూపేణా మార్పు చేసేందుకు అనుగుణమైన సర్వీసులు అందించనున్నట్లు తెలియచేసింది. వైమానిక నిర్వహణ, రిపేర్, ఓవర్హాల్ సర్వీసు లందించే టెక్నిక్స్ కొన్ని భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తోంది. యూరప్, అమెరికా, ఆసియా, మధ్యప్రాచ్యంలో బిజినెస్ డెవలప్మెంట్ కార్యాలయాలను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 500 కస్టమర్లకు విమానాల ఇంజిన్లు, ఎయిర్ఫ్రేమ్, విడిభాగాలు, సాంకేతిక మద్దతుతో పాటు అవసరమైన సేవలు సమకూరుస్తోంది. కాగా హెచ్సిఎల్ టెక్నాలజీ డీల్ విలువను వెల్లడించలేదు.




## వాణిజ్యం

# యుకెలో వారానికి నాలుగు రోజులే పని

**లండన్, నవంబరు 20:** మల్టీ నేషనల్ కంపెనీలలో వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు కావడం తెలిసిందే. కానీ యునైటెడ్ కింగ్డమ్లోని వంద కంపెనీలు దీనిని మరింత కుదించాయి. వారానికి నాలుగు రోజులు పని చేస్తే చాలని తమ ఉద్యోగులకు ఆఫర్ ఇచ్చాయి. అది కూడా జీతంలో ఎలాంటి కోత పెట్టకుండా, పని గంటలను సర్దుబాటు చేయకుండా, నాలుగంటే నాలుగు రోజులు మాత్రమే పనిచేయాలని సూచించాయి. ఈ కొత్త విధానాన్ని కంపెనీలో శాశ్వత ప్రాతిపదికన అమలు చేయాలని నిర్ణయించాయి. దీని వల్ల ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, కంపెనీ ఉత్పాదకతలో మార్పులేదని వెల్లడించాయి. నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్న వంద కంపెనీల్లో రెండు ప్రముఖ కంపెనీలు కూడా ఉన్నాయని 'ది గార్డియన్' ఓ కథనాన్ని ప్రచురించింది. అవి ఆటమ్ బ్యాంకు, గ్లోబల్ మార్కెటింగ్ కంపెనీ అవిన్. ఒక్కో కంపెనీలో సుమారు 450 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ పనితీరు ఎలా ఉందనేది అవిన్ సిఇఒ ఆడమ్ రాస్ వెల్లడించారు. ఉద్యోగుల పనివేళలను నిజాయితీగానే తగ్గించినట్లు రాస్ చెప్పారు. ఐదు రోజుల పని గంటలను కుదించి నాలుగు రోజులను సర్దుబాటు చేయలేదని వివరించారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ ఉత్పాదకత కొంచెం కూడా తగ్గలేదని తెలిపారు. తమ ఉద్యోగులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నారని, నిపుణులైన ఉద్యోగులు సంస్థలోనే కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల వలసలను ఇది అడ్డుకుంటుందని వివరించారు. కాగా యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి, ఆక్స్ ఫర్డ్, బోస్టన్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు సుమారు 3,300 మంది ఉద్యోగులు ఉన్న 70 కంపెనీలలో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ, ఫలితాలను పరిశీలిస్తున్నారు.



# దేశవ్యాప్తంగా జియో సేవలకు బ్రేక్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశవ్యాప్తంగా రిలయన్స్ జియో నెట్వర్క్లో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. కొంత మంది యూజర్లు సోమవారం నుంచే ఈ అనుభవాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తమ ఇబ్బందులను సోషల్ మీడియా వేదికలపై ఇతరులతో పంచుకుంటున్నారు. కాల్స్, ఎస్ఎంఎస్లు చేసుకునేందుకు నెట్వర్క్ పనిచేయడం లేదు. అలాగే ఇంటర్నెట్ బ్రౌజింగ్లోనూ సమస్యలు ఉన్నట్లు యూజర్లు మొత్తుకుంటున్నారు. వోల్టే సింబల్ మంగళవారం ఉదయి నుంచి కనిపించడం లేదు. దీంతో కాల్స్ చేసుకోలేని పరిస్థితి ఉంది. సాధారణంగా కాల్స్ కే సమస్యలు ఎదురవుతున్నప్పుడు 5జి సేవలను అందించేందుకు మీరు ఎలా ప్లాన్ చేస్తున్నారు? అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. కొందరు యూజర్లకు ఇంటర్నెట్ బ్రౌజింగ్లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జియో నెట్వర్క్లో సమస్యలు ఎదురైనట్లు తెలుస్తోంది. మొబైల్ నెట్వర్క్లో సమస్యలను ట్రాక్ చేసే డౌన్ డిటెక్టర్ పోర్టల్ చెబుతున్న దాని ప్రకారం, 37 శాతం మంది యూజర్లు తమకు సిగ్నల్ రావడం లేదంటున్నారు. 37శాతం మంది కాల్స్, ఎస్ఎంఎస్లు చేసుకోలేక పోతున్నట్లు, 26శాతం మంది యూజర్లు మొబైల్ ఇంటర్నెట్లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్కతా పట్టణాల నుంచి యూజర్లు ఈ సమస్యలను ఎత్తి చూపుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.